ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 323 పేజీలు: 12 వెల: 6.50

దేశంలో పెరుగుతున్న మందిర్, మసీదు వివాదాలు

రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

9లో

# రైతు క్షేమమే అజెండా

## ధాన్యం సేకరణలో ఎక్కడా పొరబాట్లు జరుగరాదు..

## తేమశాతంలో కచ్చితత్వం ఉండాలి

## ధాన్యం మిల్లుకు చేరగానే రైతుకు డబ్బు జమ

## గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు పరిశీలించిన సీఎం చంద్రబాబు



శుక్రవారం గంగూరు రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన మంత్రి నాదెండ్ల

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే స్వయంగా అభిప్రాయాలు సేకరిస్తానని తెలిపారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని, రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ మెంట్ కనిపించాలని సూచించారు. తేమ శాతం నమోదు, ఇతరత్రా అంశాల్లో ఎగుమతి, దిగుమతి దగ్గర ఒకేలా కచ్చితత్వం ఉండాలన్న సీఎం ఇందులో ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడ సమీపంలో గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ మొదలు మిల్లులకు ఎగుమతి చేసే ప్రక్రియ మొత్తాన్ని సీఎం చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలించారు. తూకంలో హెచ్చు తగ్గులు, తేమశాతంలో లోసుగులువంటి అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులనుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతంలో ఎందుకు మార్పులు వస్తున్నాయంటూ అధికారులు, రైతుల నుంచి వివరణ తీసుకున్నారు. తేమశాతం నిర్ధారణ చేసే మిషన్ పనితనాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు తనకు ఫీడ్ బ్యాక్ పంపాలని సీఎం చంద్రబాబు సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సిఎంకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరిం చారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతుతెలిపారు. గతంలో మనుషులు >>2



# పార్లమెంటు నిరవధికంగా వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. అత్యంత కీలకమైన వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించిన బిల్లులు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించేందుకు ఆమోదం తెలపడంతో ఉభయసభలు వాయిదా పడ్డాయి. శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా విపక్షాల నిరసనలతో అధికారపక్షం ప్రతిదాడులతోనే కాలంగడిచిపోయింది. మూడో సెషన్‌లో 65 గంటలు మొత్తం మూడుసెషన్లలో 70 గంటలకుపైగా సమయం వృధా అయినట్లు తేలింది. నవంబరు 25న ప్రారంభం అయిన శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబరు 20వతేదీతో ముగిసాయి.19వతేదీ లోక్‌సభలో వాగ్వాదాలు ప్రతిపక్ష ఎంపిల నిరసనల >>2



## హర్యానా మాజీ సిఎం చౌతాలా కన్నుమూత

**చండీఘర్, డిసెంబరు 20:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ చీఫ్ ఓంప్రకాశ్ చౌతాలా(89) కన్నుమూసారు. గురుగ్రామ్‌లోని ఆయననివాసంలో శుక్రవారం గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. 1989 నుంచి 2005 వరకూ హర్యానా సిఎంగా ఆయన బాధ్యతలు నిర్వ హించారు. ఓంప్రకాష్‌చౌతాలా 1935లో జన్మించారు. ఆయన భారత దేశానికి ఆరో ఉపప్రధానిగా పని చేసిన చౌదరి దేవిలాల్ కుమారుడు. ఉపా >>2


## 7500 మంది వ్యాపారులకు వాణిజ్య పన్నుల నోటీసులు

**విజయవాడ డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 7500 మంది వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు జారీచేసింది. జీఎస్టీ రిటర్నుల్లో పేర్కొన్న వివరాలు, వేబిల్లుల మధ్యన , కోరుకున్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలు వార్షిక రిజర్నులకు నెల వారీగా రిటర్నులకు మధ్యన ఉన్న వ్యత్యాసాల ఆధారంగా ఆటోమేటిక్ సిస్టమ్ జనరేటెడ్ విధానంలో నోటీసులను పంపించింది. వ్యాపారస్తులు ఇచ్చే వివరణ ఆధారంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో ఉన్న 13 డివిజన్లకు సుమారు 400 చొప్పున నోటీసులు వ్యాపారస్తులకు వెళ్లాయి. కొందరు వ్యాపారస్తులకు ఒకటికంటే >>2

## నందిగం సురేష్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

### ముందస్తుబెయిల్‌కు తిరస్కృతి

### విచారణ జనవరి7కు వాయిదా



**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ మాజీ సభ్యుడు నందిగం సురేష్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో నందిగం సురేష్ అరెస్టయ్యారు. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సురేష్ పిటిషన్‌ను >>2



పెను కెరటాలకు విశాఖ గోకుల్ పార్కువద్ద కూలిన బీచ్ రక్షణ గోడ

## 48 గంటలు భారీ వర్షాలు

### విశాఖ, కళింగపట్నం పోర్టులలో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** అల్పపీడనం ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్ లోని అనేక జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురియడంతో జనజీవనం అస్తవ్యస్తమైనది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. మధ్య బంగాళాఖాతంలో 5.8 కిలోమీటర్లు ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారం తెలియజేశారు. దీని ప్రభావం వలన మరో రెండు రోజులుపాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. కళింగపట్నం >>2

## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయల సీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబ దులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమా వేశంలో పెట్టుబడిదారులతో చర్చించినట్లు ఆయన పేర్కొ న్నారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇం డస్ట్రియల్ పార్క్‌లో రూ. 14వేల కోట్లు పెట్టుబడులు పెట్టేం దుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయూ చేసుకోను >>2



శుక్రవారం విజయవాడలో అవార్డును అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

## తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** అన్నింటిలో ముందుండి ఆదర్శ మున్సిపాలిటీగా పేరు పొందిన తాడిపత్రి మున్సిపాలిటీకి గోల్డ్ మెడల్ అవార్డు దక్కింది.రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ అవార్డుల్లో తాడిపత్రి మున్సిపాలిటీ గోల్డ్‌మెడల్ అవార్డును దక్కించుకుంది. శుక్రవారం విజయవాడలోని తాజ్ వివంతహోటల్‌లో జరిగిన సమావేశంలో ఎనర్జీ చీఫ్‌సెక్రటరీ విజయ్‌ఆనంద్, ఏపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు,ఏపి >>2

# డోలీ మోతలకు ఇక స్వస్తి!

## మన్యం జిల్లాలోని 19 గ్రామాల్లో తారురోడ్డు పనులను ప్రారంభించిన డి.సిఎం పవన్, మహిళా సంఘాలకు రూ.4.14కోట్ల చెక్కు పంపిణి



శుక్రవారం మన్యం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా ) డిసెంబరు 20 ప్రభాతవార్త :** గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలకు స్వస్తి పలికేందుకు అన్ని గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు పంచాయతీలోని బాగుజోల గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 20.11 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలో చేపట్టనున్న 19 గ్రామాల్లో రూ.9.50 కోట్ల అంచనా వ్యయంతో బాగుజోల నుంచి సిరివర గ్రామం వరకు ఏర్పాటు చేయనున్న తారురోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి అందాలకు, సహజ సిద్ధ జల పాతాలకు మన్యం జిల్లా నెలవని ఆయన అభివర్ణించారు. పర్యాటకంగా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లబిస్తాయన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అవసరమని, కాని గత ఐదేళ్ళలో అది జరగలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు లేనప్పటికీ రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇదే క్రమంలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. కుల మత జాతి సంబంధం లేకుండా యువత అభివృద్ధి చెందాలనేదే తన తపన అని పేర్కొన్నారు. అనంతరం పనసభద్ర పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 14 లక్షల 72 వేల చెక్కును ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, లోకం మాధవి, ఇతర జిల్లా అధికారులు గిరిజన గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**'మీ జీవనం చూస్తే అసూయ కలుగుతోంది'**

**మక్కువ :** ప్రతి రెండు నెలకు ఒకసారి గిరిజన ప్రాంతాల్లో పది నుంచి 15 రోజులు వారి సమస్యలు తెలుసుకోవటానికి పర్యటిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామం నుంచి సిరివర గ్రామానికి వెళ్ళే 9.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న >>2



అమరావతి (ఇన్‌సెట్‌లో వరల్డ్ బ్యాంక్ లోగో)

## అమరావతికి ప్రపంచ బ్యాంక్ రుణం రూ.6,800 కోట్లు

### ఎడిబి నుంచి ఇప్పటికే రూ.6,700 కోట్లు మంజూరు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ,జనసేన,భారతీయ జనతా పార్టీల కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి అభివృద్ధికి నిధులు వస్తున్నాయి. రూ.6 వేల 700 కోట్ల రుణాన్ని ఏడీబీ అమరావతికి ఇప్పటికే మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో తాజాగా ప్రపంచ బ్యాంకు కూడా రాజధాని నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతికి 6 వేల 800 కోట్ల రూపాయల రుణం ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అమరావతిలో వచ్చే ఐదేళ్లలో 50 వేల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొంది. 17 వేల మంది వ్యక్తులకు నేరుగా శిక్షణ ఇస్తుందని, అందులో 10 వేల మంది మహిళలు, మెరుగైన, అధిక జీతాలతో ఉద్యోగాలకు వారి జీవన విధానం మెరుగవుతుందని ప్రపంచబ్యాంకు అభిప్రాయపడింది. రోడ్డు గ్రిడ్, ప్రజా రవాణా, వరదల నుంచి ఉపశమనం, నీరు, వ్యర్థజలాల వ్యవస్థలతో నగరానికి అవసరమైన కీలక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని ప్రపంచబ్యాంకే అందిస్తుందని ప్రకటించింది.తక్కువ కార్బన్‌తో ప్రకృతి ఆధారిత పరిష్కారాలను ఉపయోగించడంతో సహా వాతావరణ ప్రభావాలకు నగరాన్ని మరింత స్థితి స్థాపకంగా మార్చడానికి స్మార్ట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్ విధానాలను ప్రభుత్వం తీసుకువస్తుందని పేర్కొంది. విపత్తు నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని ప్రపంచ బ్యాంకు ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుత 800 మిలియన్ల డాలర్ల రుణం 6 సంవత్సరాల గ్రేస్ పీరియడ్‌తో సహా 29 సంవత్సరాల మెచ్యూరిటీని కలిగి ఉంటుందని తెలిపింది. జపాన్ కరెన్సీ.. ఖియెన్‌ఖిలో రుణాన్ని పొందాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రపంచబ్యాంకు వెల్లడించింది. కూటని ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే రాజధాని అమరావతిలో చేపట్టే పనులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. 33 వేల 137.98 కోట్ల రూపాయలతో 45 ఇంజినీరింగ్ పనుల్ని చేపట్టేందుకు సీఆర్డీఏకి అనుమతిచ్చింది. ఐఏఎస్, గెజిటెడ్ అధికారులు, 4వ తరగతి ఉద్యోగుల క్వార్టర్లు, వరద నివారణ కార్యక్రమాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర వేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి కీలక >>2



## విజయసాయికి ఇడి నోటీసులు

### కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, సెజ్ వాటాల వ్యవహారం

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ పూర్తి దృష్టిపెట్టింది. కేసులో నిందితులైన వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు వై.విక్రాంత్‌రెడ్డి.ఈపార్టీకే చెందిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు అరబిందో సంస్థ యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా పేరొందిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్‌ఎల్‌పీ ప్రతినిధులకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున తాను విచారణకు రాలేనంటూ విజయసాయిరెడ్డి అనారోగ్య కారణాలవల్ల హాజరు కాలేనంటూ విక్రాంత్‌రెడ్డి ప్రస్తుతం విచారణకు రావటం కుదరదంటూ శరత్‌చంద్రారెడ్డి ఇలా ఒక్కొక్కరు ఒక్కో సాకు చెప్పి ఈడీ విచారణకు గైర్హాజరైనట్లు సమాచారం .ఈ నేపథ్యంలో ఈడీ మరోసారి వారికి నోటీసులివ్వనుంది. బలవంతంగా వాటాలు లాగేసుకున్న వ్యవహారంలో రికార్డుల ప్రకారం అంతిమ లబ్దిదారులైన అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ దాని డైరెక్టర్లకూ నోటీసులిచ్చేందుకు ఈడీ సిద్ధమవుతోంది. వీరి విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనుంది కేఎస్‌పీఎల్ యజమాని కర్నాటి వెంటకేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ ,ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపింది. భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు గుర్తించింది. దాని ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు మోపి ఎన్‌ఫోర్స్ మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసింది. మరోవైపు, ఈ కేసులో >>2



మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేసిన ఫిజిక్స్ వాలా, టీబీఐ, ప్రభుత్వ ప్రతినిధులు

## ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సంతకాలు

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్‌టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి.ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యూ) ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఎ1-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (ఎల్ఓఇ)... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ (యుఓఎల్)ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ (టిబిఐ)తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్‌అండ్ స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అను గుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణల >>2

21-12pg2exHMNWJQE.qxd:21-12pg2exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1





మంత్రి నారా లోకేష్,మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఒప్పందం చేసుకున్న జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ ప్రతినిధులు

# ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

>>న్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

>>ను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమలడిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టి సారిస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్‌గ్లోబల్ చేంజ్(I)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (లీవీగీ)పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పంద లక్ష్యమన్నారు.

# నందిగం సురేష్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

>> జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. నందిగం సురేష్‌కు బెయిలిచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. నందిగం సురేష్ పిటిషన్‌పై తదుపరి విచారణ జనవరి 7కు వాయిదా వేసింది. 2020లో తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన ఎస్సీ మహిళ మరియమ్మ గత ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తనకు వస్తున్న పెన్షన్‌ను నిలిపివేశారని, ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదని అప్పటి సీఎం జగన్‌ను దూషించారు. ఈ క్రమంలో అప్పటి ఎంపీ నందిగం సురేష్ అనుచరులు మరియమ్మ ఇంటిపై దాడి చేశారు. ఈ ఘర్షణలో మరియమ్మ మరణించింది. అయితే దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోని పరిస్థితి. ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరియమ్మ కుమారుడు మంత్రి నారా లోకేష్‌ను కలిసి మరియమ్మ మృతి గురించిన వివరాలను, తాము ఇచ్చిన ఫిర్యాదును తెలియజేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా తుళ్లూరు పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు.

# పార్లమెంటు నిరవధికంగా వాయిదా

>> నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు శుక్రవారం ముగిసినట్లు ప్రకటించారు. అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభలో మొదటి సెషన్‌లో 5.37 గంటలు వృథా అయింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, మూడో ముగింపు సెషన్‌లో ఆశ్చర్యంగా 65.15 గంటలు విలువైన సమయాన్ని కోల్పోయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. లోక్‌సభ తొలిసెషన్‌లో ఏడు, రెండో సెషన్‌లో 15, మూడో సెషన్‌లో 20 సమావేశాలు జరిగాయి. తొలిసెషన్‌లో ఏడు గంటలు, రెండోసెషన్‌లో 33 గంటలు, మూడో సెషన్‌లో 21.7గంటలపాటు చర్చల్లో ఎంపిలు పాల్గొన్నారు. మరో వైపు రాజ్యసభ తొలిసెషన్‌లో 34.16 గంటల పాటు చర్చనడిచింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే మూడో సెషన్‌లో చర్చాసమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్‌రిజిజు మాట్లాడుతూ లోక్‌సభలో కేవలం 54.5 శాతం మాత్రమే ఉత్పాదకత వచ్చిందని, రాజ్యసభలో అయితే కనిష్టంగా 40శాతం మాత్రమే ఉత్పాదకత ఉన్నదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు పదేపదే విజ్ఞప్తులు చేసామని, సభా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరినా సహకారం లేదన్నారు. నూరుశాతం ఉత్పాదకత సాధిస్తేనే లక్ష్యాలు సాధించినవారం అవుతామన్నారు. కాగా శుక్రవారం కూడా పార్లమెంటు వద్ద ఇండియా కూటమి నేతలు నిరసనప్రకటించారు. విపక్షనేతల నిరసనకు పోటీగా ఎన్డీయే కూటమి నాయకులు సైతం ప్లకార్డులతో నిరసనలకుదిగడంతో స్పీకర్‌ఓంబిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# డోలీ మోతలకు ఇక స్వస్తి!

>> రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిరివర గ్రామానికి వెళ్ళే రహదారి మీదుగా చిలకమండంగి సమీపం వరకు నడిచి అక్కడ గిరిజనులతో మాట్లాడారు. అనంతరం బాగుజాలలో ఏర్పాటు చేసిన గిరిజనులతో ముఖాముఖి గా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. గత ప్రభుత్వం గిరిజనులకు రహదారులను ఏర్పాటు చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో గిరిజన సమస్యలపై మాట్లాడానని తెలిపారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. అలాగే గిరిజన యువతలో నైపుణ్యతను గుర్తించి వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు ఏడాదిలోగా కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతోనే మమేకమవుతున్నానని పేర్కొన్నారు. ఈ ప్రకృతి అందాల మధ్య సహజ వాయువులను పీలుస్తూ మీరు జీవిస్తున్న విధానంపై తనకు ఈర్ష్య కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రకృతి చూశాక ఇక్కడే ఇల్లు కట్టుకుని నివసించాలని అనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన స్త్రీ, శిశు శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణం రూ.6,800 కోట్లు

>> నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే రాజధాని అమరావతికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ నుంచి 5 వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకోవడానికి సీఆర్‌డీఏకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రాజధాని అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొద్ది రోజుల క్రితమే తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే జనవరికి 62 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలుస్తామని తెలిపారు. అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల ద్వారా నిధులు సమకూరుస్తామని చెప్పింది. ఈ 2 సంస్థల ద్వారా 13 వేల 500 కోట్ల రూపాయల నిధులు సమకూర్చుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. అమరావతి సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి మద్దతిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. దేశంలో 2050 నాటికి పట్టణ జనాభా 95 కోట్లకు చేరుతుందని, పట్టణ పరివర్తనకు అమరావతి అద్భుతమైన మోడల్ అని కొనియాడింది.

# 48 గంటలు భారీ వర్షాలు

>>విశాఖపట్నం పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాలలో భారీ వర్షాలకు ఇళ్లు, చెట్లు నేలకూలుతున్నాయి. 24 గంటల్లో విశాఖ జిల్లాలో 387. 6 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదయింది. విశాఖ జిల్లాలోని అనంతపురంలో 47. 8 మిల్లీమీటర్లు, పెదగంట్యాడలో 42. 6, ములగాడలో 39. 4, భీమిలిలో 39. 2, గాజువాకలో 36. 4, పద్మనాభంలో 35. 6, మహారాణి పేటలో 35. 2, విశాఖ గ్రామీణ ప్రాంతంలో 32. 6, పెందుర్తి 27. 8, గోపాలపట్నంలో 26. 8, సీతమ్మదారుల 24.2 మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా అల్పపీడన ప్రభావం వలన విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా ఉంది. పెద్ద ఎత్తున కెరటాలు ఒడ్డుకు చేరడంతో శుక్రవారం గోకుల్ పార్కు వద్ద ఉన్న బీచ్ రక్షణ గోడ చాలా వరకు దెబ్బతింది.

# విజయసాయికి ఇడి నోటీసులు

>> ఏపీ సీఐడీ కూడా చర్యలు వేగవంతం చేసింది. తమ ఎదుట విచారణకు హాజరుకావాలని శరత్‌చంద్రారెడ్డికి నోటీసులిచ్చింది. తర్వాతి దశలో మిగతా నిందితులకు నోటీసులిచ్చి విచారణకు పిలిచేందుకు సిద్ధమవుతోంది. వైకాపా ప్రభుత్వం హయాంలో నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర మేరకు అక్రమ కేసులు పెడతామని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని బెదిరించి భయపెట్టి ఒత్తిడి చేసి కాకినడా సీ పోర్ట్స్ లిమిటెడ్‌లోని రూ.2500 కోట్ల విలువైన వాటాలనుసాయి రూ.494 కోట్లకు కాకినాడ సెజ్‌లోని రూ.1109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే ఫిర్యాదుపై సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసింది. మొత్తంగా రూ.3 వేల కోట్ల మేర దోచుకున్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

# వాణిజ్య పన్నుల నోటీసులు

>> కంటే ఎక్కువగా నోటీసులు జారీ అయ్యాయి. రిటర్నుల కొర్రీలపై 5వేలు, ఆడిటింగ్‌లో గుర్తించిన లోపాలకు సంబంధించి 1500 వ్యాపారస్తులకు నోటీసులు పంపారు. సుమారు 1000 సంస్థల ప్రదేశాలను నేరుగా తనిఖీ చేయనున్నారు. ఎక్కువ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చూపించి రిజిస్ట్రేషన్‌లను రద్దుచేసుకున్న సంస్థలు అనుమానిత వివరాల నమోదు, వివిధ మార్గాల్లో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ తనిఖీలు జరగనున్నాయి. అధికారులకు ఆడిటింగ్ నిర్వహణకు 75 రోజులు, స్క్రూటినీకి 75 రోజులు, తనిఖీలకు 45 రోజుల చొప్పున వాణిజ్య పన్నులశాఖ కాల వ్యవధిని నిర్ణయించింది. డివిజన్ల పరిధిలో పనిచేసేవారే ఏకకాలంలో నోటీసుల జారీకి అనుగుణంగా తక్కువ వ్యవధిలో విధులు నిర్వహించాల్సి రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు నోటీసుల జారీవ్యాపారస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. కొన్ని నోటీసులు రెండు మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించినవి కూడా ఉన్నాయి. నోటీసుల జారీతో రెండురోజుల నుంచి వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో హడావుడి నెలకొంది.

# చౌతాలా కన్నుమూత

>> ధ్యాయ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసులో 2013లో దోషిగా తేలారు. దీనితో ఆయనకు పదేళ్లు శిక్ష పడింది. 2021లో ఆయన తీహార్ జైలునుంచి విడుదలయ్యారు. చౌతాలా మృతికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, హరియానా మాజీ సీఎం కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు భూపీందర్‌సింగ్‌హుడా సంతాపం ప్రకటించారు. చౌతాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హర్యానా ప్రభుత్వం మూడురోజులు సంతాపదినాలు ప్రకటించింది. శనివారం ప్రభుత్వ సెలవుగా ప్రకటించింది. దివంగతనేతకు గౌరవసూచకంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఓంప్రకాష్‌కు తేజ్‌ఖర్త్రా రైతు క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఆయన సొంత జిల్లా సిర్సాలో ఆయనకు వ్యవసాయ క్షేత్రంఉంది. ఐదుసార్లు హర్యానా సిఎంగా పనిచేసిన చౌతాలా 89వ యేట కన్నుమూసారు.

## 'జమిలి' జెపిసిలో విజయసాయి

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసి )లో రాజ్యసభ సభ్యులు విజయసారెడ్డికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీసీలో తాను ఒక సభ్యునిగా బాధ్యతమైన సేవలు అందిస్తానన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని మరింత బలపరిచే విధంగా, పరిపాలన నైపుణ్యతను పటిష్టపరిచే కార్యాచరణలో తాను భాగస్వామిని కావటం గర్వంగా ఉందన్నారు. జేపీసీ ముందున్న కార్యాచరణకు ఒకప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని విజయసాయి వెల్లడించారు.



శుక్రవారం ధాన్యం తేమశాతం అంచనా వేసే పరికరాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

# రైతు క్షేమమే అజెండా

>> కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రొడక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు, తేమశాతంలో కచ్చితత్వం ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగితే రైతులకు శ్రమ తగ్గడంతో పాటు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పెట్టుబడి తగ్గించి రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి ఉపశమనం కలిగించడంతో పాటు ఆదాయం పెంచాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ తనిఖీల్లో రైతుల నుంచి ధాన్య సేకరణ ఎలా చేస్తున్నారో సీఎంకు రైతు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. అనంతరం తాము ధాన్యం ఎలా అమ్ముతున్నది సీఎంకు రైతులు వివరించారు. గతేడాది కంటే ఈ ఏడాది పంట ఎక్కువగా వచ్చిందని, మిషన్ కోత వల్ల ఎకరానికి అయిదారు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు. కోసిన గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5 వేల వరకూ వస్తుందని రైతులకు సీఎం తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయా అని సీఎం అడగ్గా...డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని రైతులు సమాధానమిచ్చారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సిఎంకు సేవా కేంద్రం సిబ్బంది వివరించారు. సాగు చేస్తున్న పొలాన్ని బట్టి రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లులో కూడా అంతే రావాలని, మార్పు వస్తే చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ఒకరోజు ముందుగానే రైతులకు ధాన్యం డబ్బులు ఇస్తే మరింత సంతోషిస్తారు. క్షేత్రస్థాయిలోకి నేను వచ్చింది రైతులతో మాట్లాడటానికే. మీ సూచనలు, సలహాలు కూడా తీసుకునేందుకు వచ్చాను. ఏ పంట పండిస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో రైతులు ఆలోచించుకోవాలి. భూమి, వాతావరణ పరిస్థితులు అంచనా వేసుకుని పంట సాగు చేయాలి. నీళ్లు సరైన సమయంలో ఇవ్వకపోవడంతోనే రైతులు నష్టపోతున్నారు. అకాల వర్షాలతో అప్పులపాలవుతున్నారు. గత 5 సంవత్సరాలు కాలువల్లో పూడిక తీయలేదు. పట్టిసీమ ద్వారా సకాలంలోనే వరినాట్లకు నీరందిస్తాం. వ్యవసాయం మన సంస్కృతి, వ్యసనం. రైతుకు ఒక్కరోజు పొలం చూడక పోయినా నిద్రరాదు. సొంత భూమిలో చేసినా, కౌలుకు చేసినా రైతులకు ఆదాయం రావాలి. ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు కోరిన విధంగా డ్రయర్ మిషన్లు పొలం వద్దకే పంపే ఏర్పాటు చేస్తాం అని సీఎం సీఎం అన్నారు. కాలువలపై ఎంక్రోచ్ మెంట్ ఉండటం వల్ల నీరు సరిగా రావడం లేదని అధికారులు సీఎంకు తెలపగా... వాటిని తీసేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. అనంతరం రైతులకు సీఎం చంద్రబాబు టార్పాలిన్ పరదాలు పంపిణీ చేశారు. రైతుల ధాన్యం కళ్లం దగ్గర నుంచి మిల్లుకు చేరే విధానాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మిల్లులో దాన్యంలోని తేమశాతం లెక్కింపును పరికరం ద్వారా స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్లు, వైద్య బీమా సేవలు శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పెనమలూరు, పామర్రు, గుడివాడ, పెడన నియోజకవర్గాల శాసనసభ్యులు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్, కమిషనర్ జిలాని, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిణి వి పార్వతి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ డి షర్మిల, జిల్లా మేనేజర్ పద్మ దేవి, తదితర శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య పిన్నమనేని, రైస్ మిల్ యజమాని వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.12.22
పుబ్బ తె.6.13
వర్జ్యం : మ.12.35-2.21
దు.ఉ.6.41-8.13
శుభసమయం : ఉ.8.10-8.40,
2) సా.3.35-4.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ పరిధులు మరింతగా విస్తరిస్తారు. అదే స్థాయిలో ఫలితాలు సాధిస్తారు.

**వృషభం :** వివిధ రకముల వృత్తుల వారికి, వ్యాపారస్థులకు వ్యక్తిగత నైపుణ్యమును నిరూపించుకొంటారు.

**మిథునం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు ఏర్పడతాయి. ఋణబాధలు తప్పవు.

**కర్కాటకం :** ఇరువర్గములతో సఖ్యత మంచిది కాదని తెలిసినా పరిస్థితుల ప్రాబల్యానికి లోబడరు.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ప్రత్యర్థులు మీపై వేసే ఎత్తులను చిత్తు చేయగలుగుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల :** ఆభరణాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉన్నత ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** మిత్రుల కష్టాలను కూడా మీవిగా భావించి కష్టపడతారు. పోటీ పరీక్షలలో విజయం.

**ధనుస్సు:** వ్యాపారపరమైన చర్చలు ఊపందుకుంటాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** అంతంత మాత్రముగానే ఉన్న పరిచయములను గట్టిపరుచుకునే యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** మిత్రుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** రానిబాకీ వసూలు తలకు మించిన భారం అవుతుంది. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

>> ఎస్‌పిడిసిఎల్ సిఎండి పాతశెట్టి, రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ మిషన్ సిఇఓ బివివిపి కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అవార్డును తాడిపత్రి మున్సిపల కమిషనర్ శివరామకృష్ణ అందుకున్నారు. వీధి దీపాలు, నీటి సరఫరా, మోటర్ల ఉపయోగంలో విద్యుత్ ఆదా చేసినందుకు ఈ గోల్డ్‌మెడల్ అవార్డు దక్కింది. ఈ అవార్డు పొందినందుకు మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలియచేశారు. అవార్డు రావడానికి సహకరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు ఈ అవార్డు మరింత ఉత్తేజాన్ని నింపిందన్నారు. మరింత కష్టపడి తాడిపత్రి మున్సిపాలిటీని దేశవ్యాప్తంగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జె.సి పిలుపునిచ్చారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 894818
2nd Prize Rs.7000/- 60986
3rd Prize Rs.3500/-
01063 03846 07556 21447 28315
36796 56114 75227 80076 80788
4th Prize Rs.200/-
0500 2065 3888 5077 6116
6261 7620 8067 9259 9355
5th Prize Rs.100/-
1376 1974 1992 2946 6050
7471 7662 7703 8047 9182
6th Prize Rs.50/-
0018 2148 3855 5832 6980 8643
0043 2160 4094 5858 7119 8659
0132 2181 4213 5911 7161 8794
0331 2182 4235 5931 7203 8795
0393 2606 4398 6080 7241 8842
0548 2671 4448 6290 7327 8895
0662 2798 4559 6352 7448 8982
0679 2815 4645 6363 7586 9012
0717 2835 4725 6374 7651 9014
0970 2919 4756 6435 7797 9323
0971 3018 4779 6535 7881 9558
1404 3026 4794 6612 8062 9707
1493 3215 4795 6822 8144 9725
1591 3312 5113 6889 8187 9823
1647 3436 5495 6927 8214 9902
1879 3763 5538 6939 8512
2032 3852 5659 6956 8609

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 366507
2nd Prize Rs.7000/- 42104
3rd Prize Rs.3500/-
01272 09735 09983 11877 29278
34880 58076 58206 76652 85955
4th Prize Rs.200/-
1435 2907 2986 3840 4527
7064 7938 8207 9185 9441
5th Prize Rs.100/-
0770 1385 3595 4784 5290
6405 7461 8771 9128 9554
6th Prize Rs.50/-
0023 1495 2935 4179 5766 8371
0026 1497 3012 4250 5947 8584
0121 1554 3064 4586 6107 8656
0132 1558 3104 4609 6363 8824
0221 1561 3150 4739 6941 9079
0245 1771 3208 4742 7051 9081
0830 2109 3297 4887 7117 9168
0853 2112 3384 4902 7214 9208
0920 2143 3462 4905 7296 9439
0962 2234 3628 5074 7411 9465
1043 2364 3635 5171 7748 9499
1146 2407 3700 5341 7777 9515
1190 2449 3776 5436 7836 9649
1277 2526 3822 5563 7842 9874
1460 2894 3964 5620 8072 9891
1488 2908 4033 5674 8104
1489 2927 4082 5753 8222

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 410489
2nd Prize Rs.7000/- 35969
3rd Prize Rs.3500/-
02273 02949 14693 19009 25431
31884 57331 58077 58647 65138
4th Prize Rs.200/-
1169 2462 4076 4941 5755
6134 6907 7194 7477 7864
5th Prize Rs.100/-
0797 2673 4050 4903 5042
5861 5863 7253 7833 8999
6th Prize Rs.50/-
0018 1292 2778 4542 7006 8574
0049 1419 2902 4765 7144 8696
0100 1598 2994 5047 7196 9017
0152 1615 3398 5173 7241 9095
0184 1832 3457 5197 7392 9103
0203 1842 3591 5299 7412 9139
0205 1909 3606 5370 7471 9140
0264 1946 3641 5476 7482 9179
0332 1976 3749 5565 7694 9216
0397 2077 3807 5704 7755 9260
0595 2244 3918 6160 7834 9277
0618 2251 3997 6185 7904 9395
0853 2266 4063 6299 8103 9591
0872 2272 4178 6332 8133 9766
0886 2382 4285 6384 8169 9790
0942 2433 4325 6454 8239
1168 2675 4409 6684 8347

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 224482
2nd Prize Rs.7000/- 94127
3rd Prize Rs.3500/-
06629 19514 38251 54376 68629
69652 76098 93351 94115 99133
4th Prize Rs.200/-
2704 2933 3413 3706 4359
4436 5339 7342 7546 9126
5th Prize Rs.100/-
2177 2267 4294 5208 5914
6244 8383 9458 9899 9984
6th Prize Rs.50/-
0080 1438 3081 4634 7056 8886
0149 1532 3136 4756 7181 8937
0213 1558 3223 4821 7188 8998
0373 1589 3400 5007 7208 9106
0395 1699 3401 5101 7293 9312
0442 1707 3735 5167 7584 9361
0464 1799 3783 5302 7843 9364
0515 1908 3863 5634 7926 9479
0657 1953 3974 5655 8322 9521
0738 2320 4213 5750 8395 9654
0763 2400 4366 5921 8538 9717
0922 2452 4457 5926 8561 9747
0988 2546 4485 5975 8604 9831
1153 2627 4492 6339 8661 9834
1174 2786 4498 6589 8773 9849
1210 2979 4628 6708 8803
1415 3004 4630 6959 8818

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 765396
2nd Prize Rs.7000/- 75298
3rd Prize Rs.3500/-
02039 13352 21149 22902 35909
48917 54349 56522 62214 85480
4th Prize Rs.200/-
3343 3500 4036 4453 4863
6754 7970 8695 9763 9994
5th Prize Rs.100/-
0345 1455 1915 3011 4591
4976 8108 8274 8962 9416
6th Prize Rs.50/-
0210 2770 4001 5521 6806 8537
0249 2778 4006 5528 7231 8577
0269 2927 4513 5548 7291 8586
0311 2934 4523 5611 7336 8750
0376 3032 4538 5640 7389 8818
0401 3195 4840 6050 7627 8871
0461 3225 4859 6085 7668 9394
0629 3345 4989 6149 7690 9500
1295 3351 5079 6199 7764 9539
1465 3377 5086 6351 7877 9540
1903 3478 5111 6356 7890 9553
1947 3561 5183 6445 7977 9649
2026 3577 5214 6490 8019 9835
2313 3647 5254 6604 8336 9836
2342 3665 5368 6608 8340 9876
2381 3920 5390 6674 8388
2519 3948 5465 6700 8421

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 132112
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
01514 17643 39599 39731 54215
56085 56304 63420 79870 87686
4th Prize Rs.200/-
0103 1337 2678 2971 4365
5393 5409 6711 6933 7357
5th Prize Rs.100/-
0022 1652 3728 3942 5394
5766 6095 6418 7093 9351
6th Prize Rs.50/-
0041 1562 3366 5584 7759 8998
0134 1602 3379 5624 7950 9037
0166 1605 3447 5672 7978 9246
0181 1733 3491 5794 8265 9308
0224 1745 3899 5842 8312 9326
0248 1765 4011 6231 8320 9371
0278 1907 4247 6408 8357 9384
0282 1961 4299 6667 8362 9394
0399 2239 4328 6749 8450 9395
0491 2343 4446 6768 8494 9584
0630 2367 4453 6821 8525 9842
0739 2408 4526 7124 8671 9896
0742 2432 4616 7153 8713 9905
0827 2726 4656 7231 8756 9938
0852 3113 4660 7373 8796 9941
1283 3317 4708 7374 8897
1472 3328 4957 7721 8990

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 682351
2nd Prize Rs.7000/- 42802
3rd Prize Rs.3500/-
03783 25971 41424 42933 49442
57888 63941 68929 96477 99367
4th Prize Rs.200/-
0295 0542 2321 3672 4606
4856 5706 5964 9313 9475
5th Prize Rs.100/-
0861 1811 5504 6963 7119
7537 8506 8600 9246 9574
6th Prize Rs.50/-
0026 1189 2640 4207 6372 8011
0047 1283 2707 4356 6706 8078
0091 1295 2893 4457 6738 8084
0175 1391 2897 4643 6753 8162
0233 1414 3036 4695 6892 8493
0321 1846 3050 4781 7002 8521
0451 1871 3087 4853 7102 8529
0499 1978 3209 5264 7168 8876
0531 2029 3212 5401 7222 9022
0625 2051 3254 5404 7240 9119
0643 2137 3338 5439 7295 9169
0768 2179 3682 5500 7451 9360
0802 2227 3708 5505 7675 9412
0863 2303 3879 5531 7692 9624
0954 2327 4138 5559 7837 9976
1014 2562 4149 5624 7986
1144 2613 4190 5897 7988

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 398780
2nd Prize Rs.7000/- 88356
3rd Prize Rs.3500/-
16482 24038 27002 32128 49064
66522 67884 85906 95535 98546
4th Prize Rs.200/-
0721 1908 2643 4645 5071
5205 5324 5471 5984 8548
5th Prize Rs.100/-
0037 0844 0970 1354 2164
2674 3132 5660 7835 8472
6th Prize Rs.50/-
0083 2005 3487 6009 7796 9060
0224 2199 3559 6052 7857 9092
0274 2239 4023 6236 8068 9288
0637 2280 4544 6320 8156 9296
0720 2335 4703 6616 8261 9317
0754 2428 4812 6862 8345 9429
0943 2442 4824 6901 8503 9444
1012 2545 4905 6916 8522 9484
1093 2713 5095 7001 8527 9500
1132 2813 5129 7184 8543 9547
1261 2822 5149 7236 8618 9594
1412 2934 5171 7306 8622 9599
1708 3135 5353 7356 8683 9722
1795 3206 5464 7440 8761 9774
1821 3245 5795 7563 8846 9965
1826 3277 5876 7588 8938
1930 3341 5949 7613 9002

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 225203
2nd Prize Rs.7000/- 57482
3rd Prize Rs.3500/-
09174 39586 54813 57871 58810
64233 70338 85465 87277 89192
4th Prize Rs.200/-
0287 0840 0903 1174 2487
3456 7046 7251 7727 8842
5th Prize Rs.100/-
0758 1741 2266 3565 3898
4992 6845 7063 7202 9508
6th Prize Rs.50/-
0073 1513 3398 4973 6711 8900
0085 1642 3468 5032 6881 8970
0117 1677 3594 5192 7055 9050
0159 2044 3812 5213 7081 9070
0168 2137 3965 5225 7220 9206
0315 2160 4259 5237 7456 9236
0335 2471 4295 5503 7765 9312
0683 2576 4357 5542 7848 9373
0693 2658 4431 5799 7938 9396
1014 2677 4547 6027 7946 9478
1156 2726 4700 6041 8012 9584
1163 2830 4710 6055 8263 9745
1280 2835 4754 6152 8300 9789
1312 2919 4777 6241 8406 9886
1352 2925 4805 6256 8429 9972
1459 3034 4877 6326 8490
1484 3115 4936 6332 8675

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 936362
2nd Prize Rs.7000/- 67286
3rd Prize Rs.3500/-
14403 17040 21001 34305 48583
71795 74754 76054 91863 95671
4th Prize Rs.200/-
1059 2030 2216 3311 3622
6667 6720 8365 9083 9510
5th Prize Rs.100/-
0288 1481 1824 1857 1898
3375 4795 4895 5857 7528
6th Prize Rs.50/-
0029 1396 3367 5001 7273 8767
0151 1459 3376 5017 7491 8808
0181 1472 3413 5103 7514 8832
0322 1754 3570 5346 7574 8838
0478 2086 3754 5416 7874 8917
0495 2109 4088 5507 7932 9005
0625 2146 4112 5587 8251 9117
0837 2243 4124 5696 8331 9147
0887 2458 4129 5989 8340 9275
0927 2782 4138 6239 8370 9452
1020 2818 4170 6514 8380 9515
1029 2964 4177 6580 8402 9556
1178 3085 4492 6607 8417 9680
1190 3137 4516 6670 8448 9711
1220 3194 4576 6892 8495 9800
1317 3334 4609 7026 8663
1359 3355 4899 7234 8700

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 468399
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13268 24204 35824 46486 57414
68754 79527 81409 81871 92939
4th Prize Rs.200/-
0577 2728 2744 4517 4674
5358 6066 6491 7483 9044
5th Prize Rs.100/-
0603 1152 1755 1972 3521
4154 5585 6773 7507 9204
6th Prize Rs.50/-
0072 1649 3373 4822 7591 8759
0276 1738 3476 4909 7682 8968
0328 1807 3489 5198 7719 9002
0392 2105 3677 6506 7720 9021
0616 2124 3795 6610 7782 9124
0668 2132 3826 6617 7815 9165
0795 2237 3944 6659 7927 9178
0996 2262 4014 6689 7998 9221
1069 2280 4035 6830 8034 9254
1159 2480 4064 6887 8217 9463
1221 2500 4217 6984 8226 9545
1326 2565 4249 7360 8290 9599
1332 2775 4456 7394 8328 9672
1382 3108 4678 7426 8332 9941
1420 3113 4713 7453 8379 9967
1542 3199 4762 7490 8401
1597 3208 4813 7538 8480

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 612663
2nd Prize Rs.7000/- 34337
3rd Prize Rs.3500/-
12200 12841 23298 23930 45419
45766 56505 67576 78631 89899
4th Prize Rs.200/-
2289 3480 4369 5263 5416
5610 5821 7780 8311 9235
5th Prize Rs.100/-
0031 0750 2224 4262 5796
6351 6589 6898 7836 8023
6th Prize Rs.50/-
0060 1158 2598 4967 7000 8609
0079 1398 3072 5173 7115 8918
0189 1416 3394 5223 7173 8974
0306 1429 3402 5308 7203 8995
0348 1573 3475 5357 7258 9051
0355 1729 3601 5581 7458 9075
0356 1776 3682 5593 7646 9270
0375 1819 3737 6179 7655 9416
0822 1884 3799 6284 7741 9483
0889 1979 3849 6375 7767 9535
0921 2187 3918 6420 7875 9581
0927 2462 4014 6429 7982 9629
0970 2500 4391 6435 8201 9668
0986 2505 4468 6538 8258 9886
0994 2531 4752 6617 8313 9976
1064 2555 4773 6791 8317
1074 2580 4810 6848 8343

21-12Pg3exHMNWJQERLK.qxd:21-12Pg3exHMNWJQERLK.qxd 01/01/01 9:39 AM Page 1



## రాష్ట్రానికి మరో వందేభారత్ రైలు

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు మరో శుభవార్త రైల్వే శాఖ తెలిపింది. మరో వందేభారత్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. అమరావతి రాజధాని ప్రాంతం నుంచి రాయలసీమ కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు. ఈ మేరకు విజయవాడ బెంగుళూరు మధ్య వయా అనంతపురం కొత్త వందేభారత్ రైలును నడపాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ సర్వీసును త్వరలోనే ప్రారంభించేదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుంది అంటున్నారు. రాయలసీమ లో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజల ప్రయాణాలకు ప్రయాణం సౌకర్యంగా ఉంటుందంటున్నారు.

# చేనేత చిరుగులను పట్టించుకోరా?

## వైఎస్సార్సీ నేత మిద్దెల హరి



సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మికుల నాయకులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో చేనేతి పరిస్థితి దయనీయంగా మారిందని వైకాపా నేత మిద్దెల హరి ఆవేదన వ్యక్తం చేసారు. చేనేత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. శుక్రవారం నగరి వీధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్కో మాజీ డైరెక్టర్ ఎపియస్ఆర్‌టిసి మాజీ వైస్ చైర్మెన్ మిద్దెల హరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 2025 యూనియన్ క్యాలండర్‌ను ముద్రించటానికి అలాగే చేనేత రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. చేనేత రంగంలో కార్మికులు పెట్టుబడులకు తిప్పలు పడుతున్నారని హరి వివరించారు. నానాతిప్పలు పడి ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక ముడిసరకుల ధరల నియంత్రణ లేదన్నారు. తయారైన చేనేత వస్త్రాలకు తగిన గిట్టుబాటు ధరలేకపోవటంతో కార్మికులు పని లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రతినియోజకవర్గంలో మంగళగిరి తరహాలో వీవర్ శాలను ఏర్పాటు చేసి చేనేతలకు పని కల్పించటానికి పట్టు సబ్సీడీ ఆదరణ పథకం కింద పని ముట్లు పంపిణి, 50శాతం సబ్సీడీలతో బిసి ఎస్ సి కార్పొరేషన్ తరహాలో రుణాలు చేనేతలకు ఇప్పించేందుకు యువ నాయకుడు నారాలోకేష్ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకుడు అధ్యక్షుడు ఆకుల వాసు, ఉపాధ్యక్షుడు వెంకటముని, కార్యనిర్వాహాక కార్యదర్శి గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల విశ్వాసాన్ని నిలుపుకుంటాం

## విజయోత్సవాల్లో అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 20,ప్రభాతవార్త** రైల్వే కార్మిక లోకం అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య, అనుబంధ సంస్థలపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలుపుకుంటామని అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా, కోశాధికారి/దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ప్రకటించారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో రైల్వే కార్మికులు తమపై నమ్మకం, విశ్వాసంతో మరోసారి విజయం చేకూర్చి పట్టం కట్టారని తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ సభను మజ్దూర్ యూనియన్ నిర్వహించింది. ఏర్పాటు చేసిన సమావేశంకు మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రా మాట్లాడుతూ నేడు రైల్వే కార్మికులు 8వ వేతన సంఘం కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొంటు ఎన్నికల విజయంతో పాటు కేంద్ర 8వ వేతన సంఘాన్ని సాధించి అమలు చేసే వరకు పోరా టాన్ని సాగిస్తామన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసాం కాబట్టి దేశం లోనే అత్యధిక జోన్ లలో కార్మికులు తమ ను గెలిపించారన్నారు. దేశంలో రైల్వే కార్మికుల హక్కులకై పోరాటాలు, ఉద్యమాలు చేసే ఏకైక కార్మిక సంఘంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్‌కు పట్టం కట్టారని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. క్యాడర్ రిస్ట్రక్షరింగ్‌లో కార్మికులకు మెరుగైన పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. యునైటెడ్ పెన్షన్ స్కీంలో మార్పులు వచ్చేలా చేస్తామని పాత పెన్షన్ స్కీం తరహాలో ఇంకా మెరుగైన ప్రయోజనాలు కలిగేలా కృషి చేస్తామని అన్నారు. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ రైల్వే యాజమాన్య, కార్మిక సంఘాల సమన్వయంతో కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారులకు ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్‌లు ఘనంగా సత్కరించారు.



రైల్వే ఎన్నికల అధికారిని సత్కరిస్తున్న మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయ్‌కుమార్‌లు

## రాష్ట్రంలో పురుషులకు డ్వాక్రా సంఘాల మాదిరిగా సిఐజీలు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సాయం చేయడానికి ఏపీలోని తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘాల మాదిరిగానే పురుషుల గ్రూపులను ఏర్పాటు చేయిస్తోంది. తద్వారా వారితో పొదుపు కట్టించి బ్యాంకుల నుంచి రుణాలు పొందేలా సర్కార్ చర్యలు చేపడుతోంది. ఇక తొలివిడతగా అనకాపల్లిలో 28 గ్రూపులు ఏర్పాటు చేయాలనేది టార్గెట్ కాగా ఇప్పటికే 20 గ్రూపులు ఏర్పాటు అయినట్లు తెలుస్తోంది. టీడీపీ హయాంలో పది మంది మహిళా సభ్యులతో ఒక్కో డ్వాక్రా సంఘాన్ని ఏర్పాటు చేసి, వారితో పొదుపు చేయించారు. దీని ఆధారంగా బ్యాంకుల నుంచి రుణం తీసుకుని సక్రమంగా చెల్లించిన వారికి రుణం పెంచుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఇదే తరహాలో ఐదుగురు సభ్యులతో కామన్ ఇంట్రస్ట్ గ్రూపు (సీఐజీ) ఏర్పాటు చేస్తున్నారు. వాచ్‌మెన్లు, ప్రైవేట్‌గా పనిచేస్తున్నవారు, రిక్షాకార్మికులు, జొమాటో, స్విగ్గీ డెలివరీ బాయ్స్, భవన నిర్మాణ కార్మికులు ఇలా ఎవరైనా 18 నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న పురుషులు సీఐజీలో చేరొచ్చు. అనకాపల్లి జీవీఎంసీ జోనల్ ఆఫీస్‌లోని యూసీడీ కార్యాలయంలో ఆధార్, తెల్ల రేషన్ కార్డులు జతచేసిన దరఖాస్తులు అందిస్తే వారు గ్రూపును ఏర్పాటు చేస్తారు. సీఐజీ గ్రూపులకు తొలివిడతలో రూ. 75వేల నుంచి రూ. లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకుంటోంది. ఐదుగురు సభ్యులు వస్తే ఎన్ని గ్రూపులైనా పెట్టడానికి రెడీగా ఉన్నామని అధికారులు పేర్కొన్నారు. గ్రూపులుగా ఏర్పడితే తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని అన్నారు. వాటిని సక్రమంగా చెల్లిస్తే డ్వాక్రా సంఘాల మాదిరిగానే బ్యాంకులు రుణ పరిమితిని పెంచుతాయని తెలిపారు.

# అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతోంది: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకువచ్చిందని విమర్శించారు. ఇవాళ విజయవాడలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియా మాట్లాడుతూ.. రాజ్యాంగంలో 24వ సవరణ తీసుకువచ్చి ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాజ్యాంగం రచించేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారని ఫైర్ అయ్యారు. అంబేద్కర్‌ని నెహ్రూ చాలా విధాలుగా అగౌరవపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రూ అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకు భారతరత్న ఇవ్వకుండా నెహ్రూకు మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించింది. అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాల్లో పంచ తీర్థ్ కార్యక్రమంతో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయ్ అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యవర్గాల ఏర్పాటు

### ప్రధాన కార్యదర్శి, శంకర్‌రావు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 20,ప్రభాతవార్త** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల అనంతరం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ రానున్న మూడేళ్ల కాలవ్యవధికి కొత్తగా జోనల్, డివిజనల్ కార్యవర్గాలను ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు ప్రకటించారు. సికింద్రాబాద్‌లో శుక్రవారం జరిగిన రైల్వే మజ్దూర్ యూనియన్ 7వ.త్రైవార్షక(54వ. వార్షిక సమావేశాల్లో)సమావేశంలో ఈ మేరకు జరిగిన మార్పులు, చేర్పులను ఆయన వివరించారు. రాబోయే మూడు సంవత్సరాలకు జోనల్ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ శంకర్‌రావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జోనల్ అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక కాగా, సరోజినీ రెడ్డి, జోనల్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శిగా రవీంద్ర, విజయవాడ డివిజనల్ కార్యదర్శిగా లీల, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శిగా ఎస్. విజయకుమార్, గుంటూరు డివిజనల్ కార్యదర్శి ప్రసాద్, హైదరాబాద్ డివిజనల్ కార్యదర్శిగా కృష్ణ, వర్క్‌షాప్ డివిజనల్ కార్యదర్శిగా బుచ్చిరెడ్డి, నాందేడ్ డివిజనల్ కార్యదర్శిగా మణికుమార్‌లు తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మాణం చేశారు. జోనల్ వర్కింగ్ కమిటీలో గుంతకల్లు డివిజన్ నుంచి కొత్తగా జి సురేష్ కుమార్‌ను నియమించగా గుంతకల్లు రైల్వే డివిజనల్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదర్శనరాజు నవంబరు 30న పదవి విరమణగావించడంతో ఆయన స్థానంలో సహాయ కార్యదర్శిగా ఉన్న బిఎం భాషాను అతని స్థానంలో శ్రీనివాసులును ఎన్నుకున్నట్లు యూనియన్ వర్గాలు తెలిపాయి.

# గంజాయి అమ్మకం స్థావరాలపై పోలీసుల దాడులు

## రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం.. 7 గురు అరెస్ట్ : కావలి డిఎస్పీ శ్రీధర్

**కావలి (నెల్లూరు), డిసెంబర్ 20, ప్రభాతవార్త :** గంజాయి అమ్మకాలను తుదముట్టించి యువతను కాపాడాలన్న సంకల్పంతో కావలి టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.గిరిబాబు పోలీసుసిబ్బందితో గంజాయి స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. 55వేల రూపాయాలపైబిలుకు విలువ కలిగిన రెండు కిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 7 మందిని అరెస్ట్ చేశారు. రెండు మోటార్ సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్స్ స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు సిబ్బందితో కలిసి గంజాయి అమ్మకాల స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. ఇటీవల కాలంలో యువత, విద్యార్థులు గంజాయి తదితరవాటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని పూర్తిస్థాయిలో తుదముట్టించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు పోలీసు నిఘావేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలి పెద్దపవనిరోడ్డు పి.జి కళాశాల ఎదురుగా, వైకుంఠపురం రైల్వేబ్రిడ్జికింద గంజాయి అమ్మకందారులను నిఘావేసి వలపన్ని పట్టుకున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా దొరకొండ ప్రాంతంనుండి గంజాయి కొనుగోలు చేసినట్లు ముద్దాయిలు తెలిపారన్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ 7 మంది గత కొంతకాలంగా గంజాయిని అక్రమంగా కొనుగోలుచేయడం, అమ్మడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అక్రమలాభాలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రజలు, యువత ఆరోగ్యానికి హానికల్గించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయిని పూర్తిస్థాయిలో అరికడతామని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని అక్రమంగా అమ్ముతూ యువతను బానిసలుగా చేస్తున్న 8 మందిని గుర్తించగా, వారిలో 7 మందిని అరెస్ట్‌చేయడం జరిగిందని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి పి.జి కళాశాల ఎదురుగా పెద్దపవని రోడ్డులో నివసిస్తున్న షేక్.మస్తానమ్మ, అదే ప్రాంతంలో నివసిస్తున్న షేక్.గౌస్‌బాషా, వైకుంఠపురంలో నివసిస్తున్న షేక్.మీరాబీ, లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామానికి చెందిన దగ్గు చిన్నఅబ్బయ్య, ప్రకాశంజిల్లా నేకునాంపురం గ్రామానికి చెందిన కారంశెట్టి సుధాకర్, పొన్నలూరు మండలం మాలేపాడు గ్రామానికి చెందిన షేక్.గౌస్‌బాషా, అదే గ్రామానికి చెందిన షేక్.రసూల్‌బీలను అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. తూర్పు గోదావరిజిల్లా కొటానందూరు మండలం, దొరకొండ గ్రామానికి చెందిన గంజాయి సరఫరా చేసిన వ్యక్తిని గుర్తించడం జరిగిందన్నారు. వీరితోపాటు రెండుకిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నామన్నారు.



# శబ్ద బ్రహ్మ చిన్నయ సూరి గ్రంథావిష్కరణ

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషా వికాసానికి జీవితకాలమంతా పరిశ్రమించి మహనీయుడు చిన్నయ సూరి అని అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

పరవస్తు చిన్నయ సూరి 218వ జయంతిని పరవస్తు సాహితీ పీఠం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు టి శోభనాద్రి సభాధ్యక్షతన ఆచార్య వెలమల సిమ్మన్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు రచించిన శబ్ద బ్రహ్మ చిన్నయ సూరి అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు. విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలి బుద్ధప్రసాద్ హజరయ్యారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానంద పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషకు విశేషమైన కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన బాల వ్యాకరణం నీతి చంద్రికలాంటి రచనలు చేసి భాషాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పి. తేజస్వీని, ప్రముఖ కవులచే కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ఎస్వీ శేషగిరిరావు స్వాగతం పలికి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి వి పూర్ణచంద్, విద్యావేత్త రాకేష్ విద్య సంస్థల డైరెక్టర్ ఎన్విరావ్, సాహితీ పీఠం కార్యవర్గం తత్తరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా రాజకీయ వ్యాఖ్యలు సహించం !

### - బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై చట్టరీతా చర్యలు - టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించినా, ప్రశాంతతను దెబ్బతీసేలా ఎవరైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించేదిలేదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు మరోసారి స్పష్టం చేశారు. గురువారం ఉదయం తిరుమలలో ఆలయం ముందు హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీనేత శ్రీనివాస్‌గౌడ్ రాజకీయ వ్యాఖ్యలు చేయడంతో సంచలనం కలిగించింది. దీనిపై సామాజికమాధ్యమాల వేదికగా టిటిడి ఛైర్మన్ నాయుడు స్పందించారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రం, ఇది రాజకీయ వేదిక కాదని, రాజకీయంగా తిరుమలను వేదికగా చేసుకుంటే చర్యలు తప్పవని గతంలోనే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలపై చర్యలకు వెనుకడుగువేయబోమని, కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించబోమని , గౌడ్‌పై చర్యలకు ఆదేశించారు. మరీ ఈ ఘటనపై ఎలాంటి మలుపులు తిరుగుతాయో చూడాల్సిందే.

**- తొలిసమావేశంలోనే కీలక నిర్ణయం:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని, కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్ధకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపాం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పవిత్రతను కాపాడూతామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)నేతృత్వంలోని బోర్డు గతనెల 18న తొలిసమావేశంలోనే నిర్ణయం తీసుకుంది.

## విఐపి బ్రేక్ బ్లాక్‌లో - పట్టుబడిన పోలీసు కానిస్టేబుల్

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** నిజాయితీగా సేవలందించాల్సిన ఓ కానిస్టేబుల్ ఏకంగా తనకున్న పలుకుబడి ఉపయోగించుకుని విఐపి బ్రేక్ దర్శనాలను అధిక ధరకు విక్రయించి టిటిడి విజిలెన్స్‌కు చిక్కాడు. కొందరు భక్తులకు తనకు తెలిసిన వారికి 10మందికి బ్రేక్ దర్శనాలు ఇప్పించాడు. అధికంగా డబ్బులు తీసుకోవడంతో చంద్రశేఖర్‌పై భక్తులు ఫిర్యాదు చేయడంతో టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. దీనిపై తిరుమల 2టౌన్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నాం - శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు అంతా మంచి జరగాలని, చిత్ర పరిశ్రమ లోని అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు యువ నటుడు అక్కినేని అఖిల్ తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో నటుడు అఖిల్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెలుపలకు వచ్చిన అఖిల్‌ను చూడటానికి, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్



**తిరుమల,డిసెంబర్ 20ప్రభా తవార్త ప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్‌ప్రసాద్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని వేంక టేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలిసి ఆయన శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. ఆలయం మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. అభిషేకసేవలో పాల్గొన్న సిఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్ కుటుంబసభ్యులకు ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించారు. టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, డిప్యూటీ ఇఓ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సిఎస్ వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఉన్నారు.

## మార్చినెల శ్రీవాణి, ఎస్ఇడి దర్శనాల విడుదల తేదీలో మార్పు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత సులభంగా దర్శించుకునేందుకు 90 రోజుల ముందు ఆన్‌లైన్‌లో విడుదల చేసే రానున్న మార్చి నెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల విడుదల తేదీల్లో టిటిడి మార్పు చేసింది. రానున్న జనవరి నెల 10నుండి 19వ తేదీ వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో మార్చి నెల కోటా టిక్కెట్లు విడుదల లో మార్పు చేసినట్లు టిటిడి తెలిపింది.

**FORM NO.14**
{See Regulation 33(2)}
**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
**R.P. No.232 of 2024 in OA No.1072 of 2017**
**Indian Overseas Bank, Main Branch, Guntur**
**Versus**
**Sri Kolluru Bala Gangadhara Tilak (died) & others**
To
**(CD-1) Sri Kolluru Bala Gangadhara Tilak** (died)
**(CD-2) Ms. Kolluru Suseela Tilak, W/o Bala Gangadhara Tilak,** R/at D.No.6-7-65, Near Sai Baba Temple, 7/3, Arundelpet, Guntur.
**(CD-3) Sri Kolluru Venkateswara Tilak, S/o Bala Gangadhara Tilak,** R/at D.No.6-7-65, Near Sai Baba Temple, 7/3, Arundelpet, Guntur.
**(CD-4) Ms. Kolluru Jyothi Tilak, W/o Venkateswara Tilak,** R/at D.No.6-7-65, Near Sai Baba Temple, 7/3, Arundelpet, Guntur.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/1072/2017** an amount of **Rs.98,00,115/- (Rupees Ninety Eight Lakhs One Hundred Fifteen Only)** together with future interest @12.45% p.a. with monthly rests from 12/11/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **05/02/2025** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 04/12/2024**
**(B.N.S.V.S.K. Bangarraju)**
**Recovery Officer**

వార్త

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచన శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.

-వి.జాన్సన్

# ప్రశ్నపత్రాల వ్యాపారం?

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో టెన్షన్ ప్రారంభమైంది. పరీక్షా విధానంలో మార్పులు, తప్పులు లేని ప్రశ్నపత్రాలు, ఇవ్వడంలో విఫలం, లీకులు సర్వసాధారణంగా జరుగుతుండడంతో న్యాయస్థానాలను ఆశ్రయించడం జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. ఈపరీక్ష, ఆ పరీక్ష అనికాదు చివరకు ఉద్యోగాల కోసంజరుపుతున్న పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలను తోసిపుచ్చలేం. ఈసారి కూడా పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందడం సహజం. తెలుగు రాష్ట్రాల్లో ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉంది. ప్రధానంగా పదోతరగతి, ఇంటర్మీడియేట్ కొన్ని యూనివర్సిటీలు నిర్వహిస్తున్న డిగ్రీ కోర్సుల కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించిన విషయంలో కూడా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలుతీసుకొని పకడ్బందీగా నిర్వహించలేకపోతున్నది. ఎలాంటి తప్పులు జరగకుండా ప్రశ్నపత్రాలు రూపొందించి పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని ప్రతి యేడాది లాగానే ఈసారి కూడా పాతపాటే పాడుతున్నారు. అధికారంలో ఈపార్టీ ఆపార్టీ అనికాదు ఎవరున్నా లీకులు,తప్పులు, నిర్వహణలోపాలు దర్శనమిస్తూనే ఉన్నాయి. దీంతో ఎంతోమంది విద్యార్థులభవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. ప్రశ్నపత్రాలు లీకు అయిన విషయం కొన్నిసందర్భాల్లోనే బయటపడుతుంది. ఇలా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదా వేస్తున్నది. ఇందుకు గతంలో జరిగిన ఎన్నో కీలక పరీక్షలను ఉదహరించవచ్చు. అటు మెడిసిన్, ఇటు ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షల్లో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీకావు. చివరకు కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షలకు కూడా ఈ జిడ్డు అంటుకున్నది. బయటకు వచ్చినప్పుడు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ లీకు గుట్టుచప్పుడుకాకుండా ఉంటే పరీక్షలు రద్దుచేసే ప్రసక్తేరాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారై రాయాల్సిన సమయానికి వాయిదా పడినా, రాసిన పరీక్షలను మళ్లీరాయమన్నా ఆ విద్యార్థులుఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ఈ ప్రశ్నపత్రాలు లీకై బయటపడకుండా ఉంటే ఈ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకి వెళ్లిపోతుంటే సంవత్సరం పొడవునా శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా క్షుణ్ణంగా ఆలోచించాలి. అసలు ఇవి ఏ దశలో లీక్ అవుతున్నాయి? దీనికి బాధ్యులెవరు? ప్రశ్నపత్రాలు తయారు చేసేవారా?లేక వాటిని సరిచూసి సక్రమంగా ఉన్నాయా, లేదా అని నిర్ధారించేవారా?పరీక్షా కేంద్రాలకు చేర్చేవారా? చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర అంశాలు పరిశీలించాల్సి ఉంది. గతంలో ఒకసారి మెడికల్ ప్రశ్నపత్రాలను రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యుడు కాగా మరొకసారి ఎంసెట్ ప్రశ్నపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ యజమాని బాధ్యుడైనట్లు దర్యాప్తులో తేలింది. ఆ ప్రింటింగ్ యజమానితనకు ప్రశ్నపత్రాల ముద్రణకు కాంట్రాక్టు విషయంలో సహాయపడినకొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా డబ్బు అందించారో కూడా అప్పట్లో అధికారులు కూపీ లాగగలిగారు. కానీ అవన్నీరికార్డులకే పరిమితమయ్యాయి. వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాయిగా ఉండగలుగుతున్నారు. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో ఈ పరీక్ష పత్రాల వ్యాపారాన్ని చూస్తే అర్థమవుతుంది. అంతెందుకు రెండేళ్ల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన ప్రశ్నపత్రాల వ్యాపారంపై దర్యాప్తుఇంకా ఒక కొలిక్కివచ్చినట్లు కన్పించడం లేదు. ఇప్పటికే వంద మందికిపైగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఏదిఏమైనా చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనలతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునేస్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందులో ప్రైవేట్ విద్యాసంస్థలను, కోచింగ్ సెంటర్లను నిందించేకంటే విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన పాలకులనే నిందించాలి. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ఆది నుంచి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సిలబస్‌లో లేని ప్రశ్నలు ప్రశ్నపత్రాల్లో పొందుపరిచి విద్యార్థుల విలువైన సమయానికి గండికొట్టకూడదు. ఇలాంటివి తరచుగా జరుగుతున్నాయి. కేవలం కొందరు అధికారులవల్ల ప్రభుత్వం అప్రతిష్టపాలవుతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. ఈసారి జరగబోయే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు బయటపడి విద్యార్థుల నుంచి నిరసన జ్వాలలు ఎదురైనప్పుడు సంబంధిత విద్యాశాఖమంత్రులు రాజీనామాలు చేసిన సదర్భాలున్నాయి. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహించే అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమేకాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారిఫొటోలతోసహా విస్తృతంగా ప్రచారంద్వారా ప్రజలకుతెలియపరచాలి. ప్రభుత్వం అంత కఠినంగా వ్యవహరించకపోతే ఈ వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టడం సాధ్యంకాదు.

ఆత్మ విశ్వాసంతో కృషి చేసే వ్యక్తి అందుకోలేని విజయాలు ఉండవు.



వినోబా భావే

నిజాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి.



విలియం రోజర్

## ప్రజావాక్కు



### నైతిక విద్య అవసరం

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయన్న పలు నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగామారటం ఆందోళనకలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో, అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్‌నేరాలు చేయడంలో వీరుముందుంటున్నారు. భారతదేశంలోని కొందరు మైనర్లు యువకులు హత్యలు, సామూహిక అత్యాచారం,దోపిడీలు, స్నాచింగ్‌లు మొదలైన క్రూరమైన నేరాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత రికార్డులు రుజువు చేస్తున్నాయి. చిన్నారులు చేస్తున్న ఇలాంటి నేరపూరిత చర్యలు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. పలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తల్లిదండ్రులు, పెరుగుతున్న విద్యా వ్యయం కారణంగా తమ పిల్లల అదనపు ఖర్చులను భరించలేకపోతున్నారు. ఇది చిన్నపిల్లలు తప్పుడు మార్గాన్ని ఎంచుకోవడానికి కొన్నిసార్లు నేరపూరిత కార్యకలాపాలకు దారి తీస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### కో ఎడ్యుకేషన్ సరైనది కాదు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా శ్రీ నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘ నేతలతో, శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుతోచర్చించి వారిఅభిప్రాయాలకుఅత్యంత విలువ ఇవ్వడంచాలాసంతోషదాయకం. అయితే క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులసమస్యలను వారుప్రస్తావించడంలేదని అనిపిస్తూ ఉన్నది. హైస్కూల్ ప్లస్‌కు బదులుగా జూనియర్ కాలేజీలను కో ఎడ్యుకేషన్‌గా ప్రవేశపెట్టాలనేది నిర్ణయం సరైనది కాదు. ఇది చాలా వ్యయప్రయాసలతో కూడుకున్నది. కచ్చితంగా సత్ఫలితాలు ఇవ్వదు. ఇంటర్మీడియట్ కో ఎడ్యుకేషన్ పనికిరాదు. గ్రామాలలో అసలు పనికిరాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### యుద్ధాలు ఆగేదెన్నడు?

ప్రతి సమస్యకి ఒక పరిష్కారం ఉన్నట్టే యుద్ధం వెంబడి శాంతి ఉండాలి. అయితే ప్రపంచ రాజకీయాలు ఆధిపత్య భావజాలాలుగా మారుతున్నవేళ ఆవేదన,కోపం కలగడం సహజమే. సముద్రాల మీద ఆధిపత్యంతో రాజకీయాలు నడవడంఅందులో అల్పాదాయా దేశాలుపావులుగా మారడమే అతిపెద్ద విషాదం. శాంతికి కోసమై కట్టుబడాలి.

-భారత అవినాష్, జనగామ

### పుస్తకాలు తెరవాలి

చెరవాణుల ప్రవాహంలో పుస్తకాలు కొట్టుకుపోయాయి. జ్ఞానం తగ్గి అజ్ఞానం నేడు సమాజంలో పెరిగిపోతుంది. విలువలు ఆత్మీయుల అనుబంధాల ప్రేమల గురించి నాడు ఎన్నో నవలలు వచ్చాయి. అవి చదివి ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారు. పుస్తకాలు జ్ఞాన బాండాగారాలు. నాటి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారు తన జీవితంలో పుస్తకాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం మనకు తెలిసిందే. కాలాన్ని హరించే అనేక మార్గాల్లో చెరవానులుఒకటి. వీటివల్ల కంటి చూపు మందగిస్తుంది. బుద్ధిమాంద్యం కలుగుతుంది. కానీ పుస్తకాల వల్ల ఎటువంటి దుష్ప్రయోజనాలు ఉండవు. పుస్తక పఠనం వల్ల విజ్ఞాన సముపార్జనతోపాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. ప్రభుత్వం ప్రతీ ఊరిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి. ప్రజలు చెరవాణులు మూసి పుస్తకాలు తెరవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రబాద్

### లిఫ్ట్ ఎస్కులేటర్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ మెట్రో రైలు నగర ప్రజలకు ఒక వర ప్రదాయిని. బ్లూ లైన్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో లిఫ్టులు ఎస్కలేటర్లు ఏర్పాటు చేయకపోవడం వలన వయోధికులు పిల్లలు స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రక్కనే అనుబంధంగా ఉన్న గ్రీన్ లైన్ జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో విస్తృతంగా ఉన్న లిఫ్టులు ఎస్కలేటర్లు ఉపయోగించుకొని ఈ స్టేషన్లో రైలు సౌకర్యం పొందవలసి ఉంటున్నది ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్ స్టేషన్లో కేవలం రెండు ప్రదేశాలలో గల మెట్ల మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నవి పరేడ్ గ్రౌండ్ పార్కింగ్ స్థలంలో వాహనాలు నిలుపుకొని రోడ్డు దాటి జేబీఎస్ పరేడ్ గ్రౌండ్ స్టేషన్ ద్వారా తిరిగి పరేడ్‌గ్రౌండ్ స్టేషన్లోనికి రావాల్సి ఉండటం వలన అధిక శ్రమ సమయం వృధా అవుతున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### ఒకే రకం సిలబస్ ఉండాలి

రాష్ట్రంలో రాష్ట్ర సిలబస్‌తో కొన్నిరకాల పాఠ్యపుస్తకాలు. కేంద్ర సిలబస్‌తో కొన్నిరకాల పాఠ్యపుస్తకాలు, రాష్ట్ర జాతీయ అంతర్జాతీయస్థాయిలో వివిధరకాల టెక్స్ట్‌బుక్స్ ఉండడం వల్ల ప్రభుత్వ బడుల్లోకొంతప్రవేశాలు తగ్గుతున్నాయి. వివిధ రకాలపోటీ పరీక్షలకు చిన్నతనం నుంచే వివిధరకాల సిలబస్ పేరుతో రకరకాల స్కూల్స్‌లో జాయిన్ చేస్తున్నారు. అన్నిరకాల సిలబస్‌లను ఒకే గొడుగుకిందకు తీసుకువచ్చి పాఠ్య పుస్తకాలను సరళీకరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రకృతి కాదు.. మానవ ద్రోహమే!

**భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళా ఖాతంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. తుఫాన్ల కారణంగా వ్యవసాయం రంగానికి అపార నష్టం కలుగుతున్నది.**

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్విట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్టుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడిమనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తున్నా, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ పరిరక్షణ ప్రశ్నార్థకంగామారుతున్నది. ముఖ్యంగా అడవులు తరిగి పోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. వాస్తవంగా భూమ్మీద ముప్పైశాతానికిపైగా అడవులు విస్తరించి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడోవంతు ప్రజలు వంట చెరుకు కోసం ఇప్పటికీ అడవుల మీదనే ఆధారపడుతున్నారు. అంతేకాదు అటవీ రంగంపై ప్రత్యక్షంగానో, పరోక్షం గానో ఉపాధి పొందుతున్నవారు భారీ ఎత్తునే ఉన్నారు. కోట్లాది వన్యప్రాణులకు అడవులు ఆవాసం కల్పిస్తున్నాయి. మానవాళికేకాదు సమస్త జీవకోటికి వివిధ రకాలుగా ఉప యుక్తమవుతున్న అటవీ సంపద అంతకంతకు తరిగిపోతున్నది. నాలుగేళ్ల నాటి ప్రపంచ అడవుల స్థితిగతుల నివేదిక ప్రకారం 1990-2020 మధ్య కాలంలో నూట నాలుగు కోట్ల ఎకరాలకుపైగా అడవులు కనుమరుగైనట్లు వెల్లడయింది. ఇక భారతదేశానికి సంబంధించి 2021 నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన అరణ్యాలు కొంతమేరకు పెరిగినప్పటికీ మధ్యస్థసాంద్రమైన అడవులు క్షీణిస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెట్టి కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు పంట పొలాలు జనావాసాలుగా మార్చడం ఇలా ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతున్నారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా నూట నలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో రోజుకు దాదాపు మూడు వందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్య సమితి నివేదికలో స్పష్టం చేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టులకోసం యథేచ్ఛగా అడవులు నరికివేస్తున్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అయినా ఆ రహదారులే అడవులను అక్రమంగా నరికివేసి రవాణా చేసేందుకు స్మగ్లర్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నాం. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతాకాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. పర్యావరణానికి ప్రమాదకరంగా కొన్ని ప్లాస్టిక్ వస్తువులు నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకురెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు, వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూ ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదాలున్నాయని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో ఎన్నో రకాలుగా మనిషి ఆటలా డుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతో పాటు భూకం పాలు లాంటి ఉపద్రవాలు తరచుగా మానవాళిపైదాడి చేస్తున్నాయి. యేటా దాదాపు ప్రపంచవ్యాప్తంగా మూడు వందల ఎనభైకిపైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుకుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో అనారోగ్యం పాలవుతున్నారు. ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటే ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంత మేరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్నామధ్య చైనాలో ప్రకృతిసృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులుకూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. వెయ్యిసంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావెన్సీలో ఒకేరోజు ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చి ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయేకాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేకనగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరదముంపు తప్పడంలేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల బారినుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళా ఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో ఆంధ్రప్రదేశ్,తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. తుఫాన్ల కారణంగా వ్యవసాయ రంగానికి అపారనష్టం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా 1977లో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల దిబ్బగామార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. హుదూద్ తుఫాన్ విశాఖపట్టణాన్ని కుదిపి వేసింది. 1993లో మహారాష్ట్ర లాతూర్‌లో సంభవించిన భూ కంపం ఎన్నోకుటుంబాలను చిదిమేసింది. 2004లోసునామీ, ఇటీవల తరచుగా వస్తున్న భూకంపాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరాఖండ్ పరిస్థితి అయితే అంచనాలకు అందదు. ఎప్పుడు ఏరూపంలో వరదలు, భూకంపాలు ముంచుకు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఇందుకు పాలకుల చర్యలే కొంతమేరకు కారణమనే విమర్శలను కొట్టివేయలేం. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించక తప్పదు. •

## ఒక్క మాట

# సాధన అంతరంగ శాంతి ప్రదాత!



పరిమి శ్యామలా దేవి

ధ్యాన శబ్దానికి శబ్ద రత్నాకరంలో చాంచల్యము లేకుండా భగవంతుణ్ణి మనసులో తలవడము అని అర్థం. ధ్యానం వాళ్ల భావోద్వేగాలు నియంత్రణలో ఉంచుతాయి. ఒత్తిడిని తట్టుకునే శక్తినిచ్చే ధ్యానం ఓ మానసిక వ్యాయామం అని అంటారువైద్య నిపుణులు. శ్రీ కృష్ణ గీతలో ఆజ్ఞా చక్రంపై ధ్యానమంటే, అనేక ధ్యాన పుంగవులు హృదయ చక్రంపై నిలుపుతూ సాధన చేయమంటారు. ఏ విద్య అయినా ఒక సద్గురు సమ్ముఖంలో రాణిస్తుంది అంటారు !మానవజన్మ ఉత్కృష్టము! భగవత్ప్రసాదము! మనిషి మనస్సు, ఆత్మవరం! మేధోశక్తి మనిషిని పశువునుండి వేరు చేస్తుంది! "యాదృశీ భావనా యాధ్యాన శబ్దానికి శబ్ద రత్నాకరంలో చాంచల్యము లేకుండా భగవంతుణ్ణి మనసులోతలవడము అని అర్థం. ఈ ధ్యానాత్మక మనసును మనం ఎలా సృష్టించుకోగలం? కేవలం కళ్లు మూసుకుని ఒక ఆచారంగా ధ్యానం చేయడం ద్వారా మాత్రం కాదు. ఆనందంతో ధ్యానం చేయడం ద్వారా! "నీలో నీకు విశ్వాసం కుదిరితే నీకు భగవంతునిలో విశ్వాసం కుదురుతుంది అన్నారు వివేకానంద. నేటి కలియుగ ప్రపంచంలో మానవతా విలువలు అధమాతి అధమంగా దిగజారిపోతున్న సమాజంలో వీణ తీగలను చక్కగా సవరించుకో, కానీ తెగేదాకా బిగించివో పరికరం పాడవును, గుర్తుంచుకో! ఇప్పటి స్థితిని సవరించే ఆధ్యాత్మిక ధ్యానప్రక్రియ తీగలు సవరించిన వీణ కావాలంటే, ధ్యానమును మించిన, స్పృహపరిధిని పెంచే ధ్యానము అందరిలోనూ, ప్రధానంగా ప్రపంచ విద్యార్థి, యువత వనరుల్లో ఆధ్యాత్మికత లక్ష్యం కావాలి! అంటే, నిరంతరంగా హృదయంలో ఉన్న దివ్యజ్యోతిని కాపాడుకోవాలి. ధ్యానంతో భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక స్థాయిలో ఉపయోగాలున్నాయి. ధ్యానం ప్రధాన ఉద్దేశాన్ని పరిశీలిస్తే,




స్పృహ పరిధిని మరింత పెంచుకోవడమే "మీరుశాస్త్రీయంగా పరిశీలించినా,మీ హృదయమొక ప్రయోగశాల. అంతర్గతంగా అనుభవించే సంతోషం, సంతృప్తి, నిశ్శబ్దం, ప్రశాంతతలే పశుత్వ లక్షణాల నుండి, మానవతాలక్షణాలు, అటుపైన నీధ్యాన తీవ్రత నీలో దివ్యత్వాన్ని సంతరింప జేస్తుంది అంటారు. కామం, క్రోధం,ఈర్ష్యా,ఆవేశం,ద్వేషం, జుగుప్స, అహం,స్వార్థం,ప్రలోభం, ఈ ప్రతికూల భావోద్వేగాలుకావా మనిషి పతనానికి, ప్రపంచ వైరుధ్యాలకు పరికరాలు! అనుకూల భావాలు, సద్భావాలు,తోటివారిపై, పరిస్థితులపైసదవగాహన, సాధారణ, నిజాయితీని ప్రతిపాదించే జీవనసరళికి పరిణామ హేతువు ధ్యానమే అంటే అతిశయోక్తికాదు. 1957లోనే ప్రపంచశాంతికి దోహదకారి,సత్సంగం, ధ్యానంతో, ఏకమై ప్రజలు ప్రార్థించాలి. విశ్వప్రేమ హృదయాల్లో కలిగితే అంతకన్నా అంతర్యుద్ధాలకు, ద్వేషాల కుమిన్న మందు లేదు అనిలేఖ వ్రాసి, ఆమోదం పొందిన శాంతికపోతం సహజమార్గ స్థాపకుడు పూజ్య బాబూజీ, నేటి రాజయోగ ధ్యానప్రయోగకుడు, ధ్యాన భూషణుడు,ధ్యాన పద్మభూషణ్ బిరు దాంకితుడు, నేడు ప్రపంచధ్యాన దినోత్సవానికి ఆవిష్కరణకర్తలు!మనస్సుపై విజయసాధనకు ఆధ్యాత్మిక భావనాని కంతా నిజమైన పునాదినమ్మకం. శాంతి ఆనందానికి పునాది, ధ్యానం శాంతి వర్ధిల్లడానికి మనలో ఖాళీని సృజిస్తుంది. మనోనిగ్రహం, స్థితప్రజ్ఞ,కోరికల అదుపు, మాట పొదుపు,దానం, క్షమా,ఔదార్యం, సంకల్పబలం శ్రమ దీక్ష, ఇలా మానవత్వమున్న మనుష్యులుగా పరిణతిచెంది తమకూ, పుట్టుకనిచ్చిన వారికీ, సమాజానికీ,దేశానికీ ఉపయుక్తులు కాగలరు. శారదామాత, శ్రీరామకృష్ణ, వివేకానందా, కబీరు సంత్, ఖలీల్‌జీబ్రాన్ ఇలాఎందరో మహానుభావులు ధ్యాననిరతులు. అందుకే ఈప్రపంచధ్యాన దినోత్సవ సందర్భాన అర్థమైన, అందుబాటులోకి వచ్చిన సాధన ధ్యానం. అది ఎంత చిన్నదయినా,చిటికెడు అనుకోండి, చేస్తూపొండి! ధ్యానం ఏకా గ్రతను,యోగమును, సమతౌల్యతను, సచీలాన్ని, ఆత్మ విశ్వాసం, బుద్ధికుశలాన్ని, వినమ్రతను, తపన, కృతజ్ఞత ఆనందోత్సాహాలను,జ్ఞాపకశక్తిని, ఎదుటివారికి సాయం అనే వైఖరిని పెంచిపోషిస్తుంది. ఈటానిక్‌నుసేవిస్తూ, మనస్సు నిర్మలదాయకంచేసే పరిణతి మంచి కోసమేగా! •

# గణితానికి గౌరవం.. విజ్ఞానానికి మార్గదర్శనం



మహేశ్వరం భాగ్యలక్ష్మి

ఈ విశాల విశ్వం అంతట అన్ని గణితీయంగానే సంభవిస్తాయి అని లైబినిట్జ్ అనే గణిత శాస్త్రజ్ఞుడు అంటాడు. మానవుడు పసిబిడ్డగా ఈ భూమిపైకి వచ్చిన నాటి నుండి మరణం వరకు ప్రతిక్షణంలో, ప్రతి సందర్భంలో, గణితాన్ని ఉపయోగిస్తాడు. అందువలన గణితం మానవ జీవితంతో అవినాభావ సంబంధం కలిగి ఉంది. ఆటాడుకునే పిల్లవాని నుండి అంతరిక్ష యాత్రికుని వరకుగణితాన్ని ఉపయోగించకుండా ఉండలేరు. అసలు గణితం ఉపయోగించకుండా ఒక్క క్షణం కూడా ముందుకు సాగలేమంటే అతిశయోక్తి కాదేమో. గణితం అంతగా మానవ జీవితంతో పెనవేసుకుంది. అలాగే మానవ నాగరికతతో పాటు గణితం కూడా అభివృద్ధి చెందుతూ ఉంది. అందువలనే మానవ మనుగడకు గణితం అద్దం లాంటిది అని పేర్కొనడం జరిగింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగినందు వలన గణితం ఆవశ్యకతను నేటి తరం నుండి ముందు తరాల వారికి వ్యాప్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రహించాలి. ఆ కారణంగానే భారత ప్రభుత్వం డిసెంబర్ 22నుజాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. గణితశాస్త్రం అనగానే భారతదేశంలో గుర్తుకు వచ్చే పేరు శ్రీనివాస రామానుజన్. అతని జన్మదినమైన డిసెంబర్ 22 ను, అతను గణితానికి చేసిన సేవలకు గుర్తుగా మనం జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. గణిత దినోత్సవం నేటితరం విద్యార్థులలో గణితశాస్త్రం పట్ల ఆసక్తిని, శ్రద్ధను పెంపొందించాలి. గణితానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించాలి. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రేరణ కల్పించాలి. గణిత శాస్త్రం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే రామాను జన్ జీవిత చరిత్ర, ఆయన చేసిన అపూర్వ గణిత కృషిని గుర్తుచేసుకోవడం ఈ గణితశాస్త్ర దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడులో జన్మించారు. ఇతనికి చిన్నప్పటి నుండి గణితంలో ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. తన 11వ యేటా రామానుజన్ గణిత శాస్త్రంపట్ల అద్భుత మైన దృష్టిని కనబరిచారు. సంఖ్యలపై రామానుజన్ గారికి సంపూర్ణ అవగాహన ఉంది. ఇతను ప్రధాన సంఖ్యలు, వింత చదరాలు, భిన్నాలు, వర్గమూలాలగూడు, పార్టిషన్ ఆఫ్‌నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రాల్స్‌పై పరిశోధన చేశాడు. ఆయన పేరుపై గల రామా నుజన్ సంఖ్య 1729 ఇందుకు ఒక ఉదాహరణ.



రేపు శ్రీనివాస రామానుజన్ జయంతి

ఫెలో ఆఫ్‌ది రాయల్స్ సొసైటీ, ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ గౌరవం పొందిన మొదటి భారతీయుడు రామానుజన్ గారు. గణితంపై ఇతనికి ఉన్న పరిశోధనాశక్తి మాత్రం అమో ఘం. అలాగే ఇండియన్ మేథమెటి కల్ సొసైటీ అనే పత్రికలో ఇతని వ్యాసాలు అనేకం ప్రచురితమయ్యాయి. ఇక రామానుజన్ గారి చివరి దశలో మాక్ తీట ఫంక్షన్స్‌పై చేసిన పరిశోధన ప్రసిద్ధమైంది. శ్రీనివాస రామానుజన్ చివరగా 1920 ఏప్రిల్ 26న మరణించాడు. అతని జీవితకాలం 32 సంవత్సరాల 4 నెలల 4 రోజులు మాత్రమే. రామానుజన్ గారు గణిత శాస్త్రజ్ఞుడు అనేది ప్రదానం కాదు,ఆయన మానవ మేధస్సు ఎంత చేయగలదో నిరూ పించాడు. ఓ మహానది లాంటిది రామానుజన్ జీవితం. నది ఎలాగైతే ప్రవహించినంత మేర పరిసరాలని సస్యశ్యా మలం చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణిత శాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఒక గొప్ప మేధావి. ఆయన జీవితం నేటి విద్యార్థులకు అనేక స్ఫూర్తిదాయకమైన పాఠాలను అందిస్తుంది. శ్రీనివాస రామానుజన్ లాగా ప్రస్తుత విద్యార్థి లోకం గణితంపై గాఢమైన ఆసక్తి, అభిరుచి చిన్ననాటి నుండి పెంపొందించుకోవాలి. స్వీయ అధ్యయనాన్ని అలవ రుచుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ఎదురైన కష్టాలను అధిగ మించడంలో నిబద్ధతను ప్రదర్శించాలి. శ్రీనివాస రామాను జన్ సాధారణమైన గణితానికి భిన్నమైన పద్ధతులు ఆవిష్కరించాడు. అలాగే నేటి విద్యార్థులు కూడా సృజనాత్మకత,నూతన ఆలోచనపట్ల ఎలా ఓపికతో ఉండటం, తమమీద తమకు నమ్మకం కల్గిఉండటం అనేది అలవరుచుకో వాలి. శ్రీనివాస రామానుజన్ హార్డీ వంటి గొప్ప గణిత శాస్త్రజ్ఞుని సలహా, సహకారం పొందడంద్వారా గణితంలో గొప్ప స్థాయికి ఎదిగారు. అలాగే నేటి విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని వినియోగించుకుని జీవితంలో గొప్పగా ఎదగాలి. కృత్రిమ మేధస్సు (ఎఐ)యంత్ర అధ్యయనం ఈ శతాబ్దంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలు, వీటి మూలసూత్రాలు గణిత శాస్త్రంలో దాగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు గణిత శాస్త్రానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. భవిష్యత్తులో మేధస్సు (ఎఐ), యంత్ర అధ్యయన (ఎమ్ఎల్) యుగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండాలంటే గణిత విషయాలు అయిన ప్రాబబిలిటీ స్టాటిస్టిక్స్‌లో పటిమ, రేఖాగణితం, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్‌పై అవగాహన, డేటా మోడలింగ్, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కృతిమ మేధస్సు, యంత్ర అధ్యయనం విద్యార్థుల భవిష్యత్తును అద్వితీయంగా చేస్తుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి భవిష్యత్తును అందిపుచ్చుకోవటంలో విద్యార్థులు ముందుండాలి అంటే గణితం పై మక్కువను చిన్న నాటి నుండి పెంపొందించుకోవాలి. గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపట్లభయాన్ని వీడి ఆసక్తిని పెంపొందించుకుని భవిష్యత్తులో వచ్చే సవాళ్లను అధిగమించి జీవితాన్నిసుస్థిరం చేసుకోవాలి. •

# నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో క్రిస్టమస్ ముందస్తు వేడుకలు

**మంగళగిరి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** 2024న నిర్మల కాలేజ్‌ఆఫ్ ఫార్మసీ (అటానమస్) ఆధ్వర్యంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు శుక్రవారం కాలేజ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా




రాష్ట్ర ఐటి,విద్య శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.విద్యార్థులకు ప్రేరణ కలిగించే ప్రసంగం చేశారు.శాంతి,ప్రేమ,కరుణ వంటి ధర్మ సారాంశాలను వివరిస్తూ,ఇవి వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఫాదర్ బాలా బొల్లినేని ఎస్జే (యూత్ ఎంపవరింగ్‌ఫ్ సర్వీస్,ఆంధ్ర లయోలా కాలేజ్ వ్యవస్థాపకుడు) గౌరవాతిధిగా పాల్గొని సేవా భావం,నైతిక విలువలపై తన సందేశం అందించారు.వేడుకల్లో ప్రత్యేకంగా రెవ.సిస్టర్ డాక్టర్ యు.శౌరీలు సిఎస్‌ఎ ప్రొవిన్షియల్ సుపీరియర్,గుంటూరు ప్రావిన్స్ పాల్గొని విద్యార్థులకు మానవీయ విలువలు వివరించారు. నిర్మల పాఠశాల సంస్థల కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జాన్‌పాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.నిర్మల కాలేజ్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జి.నిర్మల జ్యోతి,కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి వేడుకలను విజయవంతంగా నిర్వంచేందుకు ప్రోత్సహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఉదయం 9.30గంటలకు విద్యార్థుల రాకతో మొదలైన ఈ కార్యక్రమం స్వాగత గీతంతో ప్రారంభించి, ఆధ్యాత్మిక ప్రార్థన,స్వాగత నృత్యంతో ముగించారు.వెస్టర్న్ డ్యాన్స్, క్రిస్మస్‌నాటకం, క్రిస్మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు ,ఫోక్ డ్యాన్స్ వంటి వినోదాత్మక ప్రదర్శనలతో ముందుకు సాగింది.మంత్రి నారా లోకేష్ బహుమతులు పంపిణీ చేసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల




విభాగాధిపతులు డాక్టర్ హరేకృష్ణరాయ,డాక్టర్ పద్మావతి,డాక్టర్ షేక్ ఆశా భేగం,డాక్టర్ జి.స ్వప్న,డాక్టర్ షేక్ ఆలీ, అధ్యాపకులు ఆధ్యాపకేతర సిబ్బంది, బి.ఫార్మసీ, ఫార్మా డి,ఎం.ఫార్మసీ, డి.ఫార్మసీ విద్యార్ ్థని విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# వైకాపాకు ఎన్నికలు ఎవైన వచ్చే సీట్లు సున్నా మాత్రమే : తెదేపా ఎమ్మెల్యేలు

**నరసరావుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన భవిష్యత్‌లో



వైకాపాకు సీట్లు వచ్చేది సున్నా మాత్రమేనని పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు అన్నారు. శుక్రవారం స్దానిక జిల్లా టిడిపి కార్యాలయంలో అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర చీఫ్ విఫ్‌జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు డా.చదలవాడ అరవిందబాబు, బాష్యం ప్రవీణ్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రానికి మాజీ సియం జగన్ చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలు వారికి అందు వలనే 150సీట్ల నుండి 11కు దించారని తెలిపారు. ఇప్పటికి వారిలో ఆత్మపరిశీలన లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోఇప్పటికే రూ.33,137కోట్ల విలువైన పనులకు కేంద్ర అనుమతులు మంజూరు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామన్నారు. పోలవరంతో పాటు గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేసి పల్నాడు, ప్రకాశం, రాయలసీమకు సాగుత్రాగు నీరు అందిస్తామన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలోనే అద్బుత రాజధాని నిర్మించటం జరుగుతుందన్నారు. ఇంటర్ విద్యార్దులకు మధ్యాహ్న భోజనం కూటమి ప్రభుత్వం అందించటం హర్షనీయమన్నారు.దీని వలన రాష్ట్రంలో 1.41లక్షల మంది విద్యార్దులకు మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవెర్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రజల ఆశీస్సులతో పల్నాడు జిల్లాను సమగ్ర అభివృద్ధి చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రగ్రంధాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మక్కెన మల్లి ఖార్జునరావు, కడియాల లలిత్, నాగోతు శౌరయ్య, కపలవాయి విజయకుమార్, పులిమి రామిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొట్టా కిరణ్, వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై కార్పోరేటర్ల ఆగ్రహం

**గుంటూరు కార్పొరేషన్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** నగరంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు,చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు.నగరపాలకసంస్థ ప్రజాసమస్యలపై కౌన్సిల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ప్రతినెలా లేదా 40 రోజలకు ఒకసారి కౌన్సిల్ సమావేశం నిర్వహించాల్సి ఉండగా ఎందుకు పెట్టడం లేదంటూ





కౌన్సిల్ సమావేశంలో తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రకాశం బ్యారేజిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ నగర ప్రజలకు సరిపడా తాగునీరు అందిండచంలో విఫలమవుతున్నారన్నారు.అనధికారికంగా నీటి సరఫరా నిలిపి వేస్తూ ప్రజలను ఇబ్బ ందులకు గురిచేస్తున్నారన్నారు.విద్యుత్ అంతరాయం కారణంగా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు చెప్పడం సరైన విధానం కాదన్నారు .గోరంట్ల వాటర్ రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. రూ.140కోట్లు ఒకేసారి వెచ్చిస్తే తాగునీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు.అదేవిధంగా డయేరియా లాంటి వ్యాధులు ప్రభలకుండా పైప్‌లైన్ వ్యవస్థలను పటిష్టం చేయాలన్నారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా సాగింది.కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద ్ధపనులు,సంక్షేమ పథకాల అమలు కార్పొరేటర్లు అధికారులను సూటిగా ప్రశ్నించారు. జీఎంసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సక్రమంగా లేదని కార్పొరేటర్లు ఆరోపించారు.గత కౌన్సిల్ సమావేశంలో చేసినతీర్మానాలను ఎందుకు అమలుచేయలేదని వైసీపీ కార్పొరేటర్లు నిలదీశారు.కార్పొరేటర్ల ప్రతిపాదనలకు విలువ ఇవ్వడం లేదని నిప్పులు చెరిగారు.విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అన్నిగ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ట్రాఫిక్ సమస్య నానాటికి పెరిగిపోతుందని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.అరండల్‌పేట ఓవర్‌బ్రిడ్జితోపాటు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు,రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల కోసం విభాగాల వారీగా కమిటీలు నియమించాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి పనులపై చర్చ సందర్భంగా అధికార,ప్రతిపక్ష కార్పొరేటర్లు నడుమ కొద్దిసేపు వాదనలు చోటు చేసుకున్నాయి.

# ఘనంగా ప్రారంభమైన హిందూ ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు

**గుంటూరు విద్య,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** దేశంలో 60శాతానికి పైగా ఉన్న యువత,విద్యార్థులు అగ్రభారత,స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అకుంఠిత దీక్షతో పాలుపంచుకోవాలని అందుకు క్రీడలు,సాంస్కృతిక అంశాలు అధికశాతం దోహదం చేస్తాయని రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక విభాగాల కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని అన్నారు.హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు ఆదర్స్ 2024 స్పోర్ట్స్ ఫర్ హార్మనీ పేరుతో కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.జాతీయ ,క్రీడోత్సవ పతకాలు ఆవిష్కరించిన అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పావురాళ్ళను ఎగురవేసి క్రీడలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తేజస్విని మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ ఒలింపిక్స్ దేశంలో త్వరలో నిర్వహించబోతున్న సందర్భంగా ప్రధాని మోడీ ఆశిస్తున్నర అత్యున్నత క్రీడా ప్రమాణాలతో కూడిన క్రీడాకారులు తయారవ్వాలని కోరారు.క్రీడాకారులు, యువతనం డ్యార్ అబ్దుల్‌కలాం,సచిన్ టెండూల్కర్,పివి సింధూ,హారిక లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.తేజస్విని బాలికల కబడ్డిపోటీలను ప్రారంభించి స్వయంగా ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కళాశా ఉపాధ్యక్షులు ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌సుబ్బారావు,వైస్ ప్రిన్సిపాల్ వజ్రా నర్సిరెడ్డి,డాక్టర్ కొల్లా సుస్మితా చౌదరి,ఫిజికల్ డైరెక్టర్ కోసూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ విషయంలో మునిసిపల్ అధికారుల తీరు ఆక్షేపణీయం : ఎమ్మెల్యే మాధవి

### -ఖాళీ స్థలాల విషయంలో నిర్లక్ష్యం తగదు

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** మున్సిపల్ అధికారులు శానిటేషన్ విషయంలో విఫలం అయ్యారన్న విమర్శలు ఇప్పటికే ఉన్నాయి.అయినా దాన్ని కప్పిపుచ్చుకునేలా అధికారులు కౌన్సిల్లో మేము అడిగిన ప్రశ్నకు పొంతన లేకుండా మభ్యపెట్టే సమాధానాలు సరికాదని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము అడిగిన ప్రశ్నలకు చేస్తాం,చూస్తామన్న దోరణి బాగాలేదని ఖాళీ స్థలాల్లో అధికంగా మున్సిపాలిటికి చెందినవి కూడా ఉన్నాయన్నారు.తొలుత వీటిని శుభ్రం చేసి స్థల యాజమానులకు నోటిసులు



ఇవ్వాలన్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించటమే కాకుండా,అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిపోతున్నాయని అపార్ట్‌మెంట్ల మధ్యలో కూడా ఖాళీ స్థలాలు ఉండి ప్రజలు తీవ్ర అసౌర్యానికి గురవుతున్నారన్నారు.నగరంలో రోడ్డు పక్కన ఆక్రమణల తొలగింపు విషయంలో కమిషనర్ చాలా వేగంగా స్పందిస్తున్నారని అదే వేగంతో ఖాళీ స్థలాల విషయంలో కూడా దృష్టి పెడితే సమస ్య త్వరగా పరిష్కారం అవుతుందని,దీని మీద త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళా ్ళ మాధవి కోరారు.



## మారుతున్న వాతావరణంతో

# ఉక్కిరి బిక్కిరి అవుతున్న అన్నదాత

### -చేతికి అందివచ్చిన పంట నోటిదాక చేరేనా

### -భారీ వర్షాలు పడతాయంటున్న వాతావరణ శాఖ

యడ్లపాడు, డిసెంబర్ 20, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా మారిన వాతావరణ పరిస్తితులు, వాతావరణ శాఖ అల్పపీడనం, తుఫానులాంటి ప్రకటనలతో వ్యవసాయదారుల గుండెల్లో గుబులు మొదలు అయ్యింది. నల్లటి



మబ్బులు కమ్ముకొస్తుండటంతో రైతులు అందోళనకు గురవుతున్నారు. మండలంలో దాదాపుగా ఎక్కువ గ్రామాలలో ప్రత్తి పంట సాగుచేస్తున్న వ్యవసాయదారులు అధికంగా ఉండటం, పొలంలోని ప్రత్తి పంట చేతికందివచ్చే దశలో ఉండటంతో పైన వాతావరణ పరిస్తితుల ప్రభావం రైతన్న గుండెలలో గుబేలుమనిపిస్తుంది. చేతిదాక వచ్చిన పంట నోటిదాకా అందుతుందా లేదా అన్నఅందోళన చెందుతున్నారు. నిన్నటి వరకు గులాబి రంగు పురుగు పంటను నాశనంచేస్తే మిగిలిన కాస్తపంట వరుణుడి పాలవుతుందని అందోళన వ్యక్తంచేయటం రైతు వంతు అయ్యింది. అతివృష్టి, అనావృష్టిలతో సతమతమవుతున్న రైతుల బాధలు వర్ణనాతీతం. కొన్నిరకాల వాణిజ్యపంటలకు వర్షం అవసరమైనా ముఖ్యంగా ప్రత్తి, వరి లాంటి పంటలు కోతలకు వచ్చేదశలో ఈ అల్పపీడన ప్రభావం పంటలపై ఏమేరకు ఉంటుందోనన్న దిగులు అన్నదాతలలో చోటుచేసుకుంది. నిన్నటి వరకు గులాబి రంగు పురుగు వల్ల ఉన్న కొద్దిపాటి పూత, కాయలు దెబ్బతిని అవికాస్త గుడ్డికాయగా మారిపోవటం వల్ల దిగుబడులు పూర్తిగా తగ్గటమే కాకుండా నాణ్యతలేకపోవటం వల్ల నష్టపోయామన్నారు. అయితే ఇప్పుడే కొద్దిగ తేరుకుంటున్న తరుణంలో వాయుగుండం రూపంలో మరో ముంపు సిద్దంగా ఉందని, అయితే పొలాలలో ప్రత్తి తీత సిద్దంగా ఉందని, గ్రామాలలో కూలీల ఇబ్బందులు ఎక్కువగా ఉండటంతో సమయానికి కూలీలు దొరకకపోవటంతో అలస్యమవుతుందని, వర్షం కనుకపడితే పొలంలో ఉన్న ప్రత్తి అంతా తడిచి పాడైపోతుందని, చివరికి ఇటువంటి ప్రత్తికి ధరకూడా పలకదని, ఇదికనుక జరిగితే ఇక కోలుకోలేని విధంగా నష్టంజరుగుతుందని అంటున్నారు.



# డివైడర్‌కు ఎక్కువ..రోడ్డుకు తక్కువ..ఇక్కడి ప్రయాణం

**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** పొన్నూరు మునిసిపాలిటీ ఆవిర్భావం జరిగాక మానవ వనరులు అనుకున్న స్థాయిలో అందలేదు. ముఖ్యంగా నానాటికి జనాభా పట్టణంలో అధికంగా నివసిస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి రహదారులు అనుసంధానమయ్యాయే గానీ, తగిన ఏర్పాట్లు, రహదారుల విస్తరణ చేపట్టలేదు. ఈ పట్టణాన్ని ఇప్పటికీ ట్రాఫిక్ సమస్య పట్టిపీడిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలోని ప్రధాన రహదారిని విస్తరించేందుకు చేసిన పనులు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా ప్రజలను వేధిస్తోంది. ఆనాడు రోడ్డును విస్తరించేందుకు 60అడుగుల మేర ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలను ప్రభుత్వం వశపరచుకొంది. భవిష్యత్, వర్తమానాలను దృష్టిలో పెట్టుకొని మరో 20అడుగుల మేర రోడ్డు విస్తరణ చేయాలని పట్టణ ప్రజలు చూసించినప్పటికీ ప్రజా ప్రతినిధులు మాత్రం అరకొరగానే పనులను ముగించారు. ఆక్రమిత ప్రాంతాలను పగులకొట్టడంలో మాత్రం సాహసమేనని చెప్పాలి. ఆ తర్వాత ఏ ఒక్క పని చిత్తశుద్ధితో జరగలేదనే విమర్శలున్నాయి. నానాటికి వాహనాల సంఖ్య ఈ పట్టణం గుండా ప్రయాణించేందుకు పెరుగుతూనే ఉన్నాయి. గాంధీ బొమ్మ సెంటర్‌లో కల్వర్టు నిర్మాణం చేపట్టినప్పుడు నాలుగుదారుల కూడలిని సాంకేతికంగా అభివృద్ధి చేయలేదు. రహదారి నిర్మాణం జరుగుతుండగానే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులు ఎందరో అయినప్పటికీ ఒక వ్యక్తి దుర్మరణం పాలవడం గమనార్హం. ఆ తర్వాత తోటమ్మతల్లి గుడి మలుపు వద్ద కూడా సాంకేతికత లోపించింది. ఇక డివైడర్ల విషయంలో పద్ధతులను పాటించలేదు. శరీరానికి తలబరువు రీతిన రోడ్డు విశాలత తక్కువ, డివైడర్ల నిర్మాణం ఎక్కువ అన్నట్లు పనులను చకచకా ముగించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం చేరువలో డివైడర్ ప్రారంభమవుతుంది. పట్టణం నుంచి గుంటూరు వైపు వెళ్ళే వాహనాలు డివైడర్‌ను ఢీ కొంటున్నాయి.


డివైడర్‌ను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు (ఫైల్‌ఫోటో)

వారానికి 10ప్రమాదాలుగా నమోదు కావడం పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. ప్రమాదకరమైన మలుపుగా వాహనచోదకులకు అర్థం కాని పరిస్థితి. ఇక్కడ భావనారాయణస్వామి దేవాలయం, తహశీల్దార్ కార్యాలయం ఉండడం ఒక ఎత్తైతే, పట్టణానికి ప్రధానమైన సాయినగర్, విద్యానగర్, భావనారాయణస్వామి పేటకు సంబంధించిన అంతర్గత రహదారి ఈ కార్యాలయం మీదుగా ప్రధాన రహదారికి అనుసంధానమైంది. వందలాది వాహనాలు ఇక్కడే రహదారిపైకి వస్తుంటాయి. ఇక పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వ్యక్తులు ఇక్కడ వాహనాల ధాటికి తప్పుకోవడం కష్టమైపోతుంది. ప్రధాన రహదారిలోకి అనుసంధానంగా ఉన్న సీసీ రోడ్ల వద్ద భద్రతా సూచికలను ఏర్పాటు చేయాలి. పట్టణంలో రెండు చౌరస్తాలున్నాయి. ఒకటి ఐలాండ్ సెంటర్, ఇక్కడ ఎలాంటి సూచికలు, భద్రత లేకపోవడంతో వాహనాలు అడ్డదిడ్డంగా వెళుతున్నాయి. దీంతో భారీ వాహనాలకు అంతరాయం కలుగుతుంది. మరొకటి గాంధీ బొమ్మ సెంటర్‌లో విస్తరణ పనులు జరిగాక విశాలమైన కూడలిగా ఏర్పడింది. ఒక్కసారిగా నలువైపుల నుండి వచ్చే వాహనాలు ఏ మార్జిన్‌కు వెళ్ళాలో అర్థంకాని పరిస్థితిలో తికమక పడుతున్నారు. ఇక్కడ ముఖ్యంగా జీబ్రా సూచికలను ఏర్పాటు చేసి వాహనదారులకు భద్రతను కల్పించాలని పట్టణ వాసులు కోరుకొంటున్నారు. పట్టణంలోకి వాహనాలు ప్రవేశించి పట్టణాన్ని వీడాలంటే ఎటు చూసినా సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవున ప్రయాణించాల్సి ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదార్లు గుంతల మయమయ్యాయి. గుంతలను తప్పించే క్రమంలో కూడా డివైర్లను ఢీకొట్టుకొనే పరిస్థితులు ఎదురవుతున్నాయి. రోడ్డు మార్జిన్‌లో నిలుపుతున్న వాహనాలపై అధికారులు కన్నేసి వాహనాలకు ప్రత్యేక మార్కింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుకొంటున్నారు. తహశీల్దార్ కార్యాలయ సమీపం నుంచి ప్రారంభమయ్యే డివైడర్ వద్ద వాహనదారులకు దూరం నుంచే కనిపించే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు. జూలై 22వ తేదీన ప్రమాదం జరిగాక ఆర్‌అండ్‌బి అధికారులు సూచికను ఏర్పాటు చేశారు కానీ, అది వాహనదారులకు సక్రమంగా కనిపించడంలేదని పలువురు చెప్తున్నారు. డివైడర్ వద్ద సూచికలను ఎత్తులో కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని, ఈ మలుపు వద్ద కూడా ప్రమాదకరమైన మలుపు ఉంది అని తెలిపేవిధంగా సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. శ్రీ భావనారాయణస్వామి దేవాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు డివైర్లను ఏర్పాటు చేయలేదు. వాస్తవంగా స్వామివారి రథం ఏడాదికి ఒకసారి పట్టణంలో ఊరేగింపుగా వెళ్ళాల్సి ఉంది. ఈ అంశాల దృష్ట్యా డివైడర్‌ను ఏర్పాటు చేయలేదు. అయితే 360రోజులపాటు తాత్కాలిక డివైడర్లను ఏర్పాటు చేయవచ్చు కదా..?అని వాహనచోదకులు, పట్టణ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని కూడా తక్షణం పరిగణలోకి తీసుకొంటే ప్రమాదాలను నివారించవచ్చు.

# హోర్డింగ్స్ మంజూరు విషయంలో నిబంధనలు తప్పనిసరి : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** నగరంలో హోర్డింగ్ మంజూరు విషయంలో పాటిస్తున్న నియమ నిబంధలను ఏంటి? అని తాను ప్రశ్నిస్తే దీనికి అధికారుల ఎలాంటి సమాదానం ఇవ్వలేదని,హోర్డింగ్ మంజూరు చేయడానికి ఎంత వసూలుచేస్తున్నారన్న దానికి సమాధానం ఇవ్వలేదని,ఎన్ని ఏళ్ళకు లీజుకు తీసుకున్నారన్న దానికి సమాధానం కూడా ఇవ్వకుండా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళామాధవి ఆగ్రహం వ్యక్తంచేశారు. పారదర్శకత లేకుండా అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు.నగరంలో ఇష్టానుసారంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసు ్న కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన మున్సిపాలిటి ఆదాయం కోల్పోతున్నదన్నారు.అయితే హోర్డింగ్స్ లీజుకు ఇవ్వాలంటే యాడ్ ఏజెన్సీ సీసీ కెమెరాలు ఏర్పాటు,ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వాహణకు అంగీకరిస్తేనే ఇవ్వాలన్న నిబంధలను ఉన్నాయిఈ నిబంధనల మేరకే లీజుకు ఇచ్చారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.కెమెరాల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని,అనేక చోట్ల అలంకార ప్రాయంగా మారిపోయాయన్నారు.నగరంలో పెరిగి పోయిన వాహానాల రద్దీని దృష్టిలోపెట్టుకొని ఉన్న నిబంధలనే పక్కాగా అమలు చేసి కొత్త టెక్నాలజీతో ఏఎల్‌పిఆర్ అనే కెమెరాలు వచ్చాయని,వీటిని ఏర్పాటు చేస్తే ప్రతి వాహనం నెంబర్‌కూడా స్పష్టంగా కనిపిస్తుంది కనుక ఈ కెమెరాలే ఏర్పాటుచేసే విధంగా యాడ్ ఏజెన్సీsవారిని ఆదేశించాలని ఎమ్మెల్యే సూచించారు..



# రేషన్ షాపుల్లో మాయం అవుతున్న కందిపప్పు

### -ప్రారంభంలో ఒకటి రెండురోజులు మాత్రమే కార్డు దారులకు అందే కందిపప్పు

### -కార్డుదారులకు తప్పని తిప్పలు -చోద్యం చూస్తున్న అధికారులు

**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** నగరంలో రేషన్ మాఫియాకి హద్దు అదుపు లేకుండా పోయిందను కుంటే దానితోపాటు వచ్చే కందిపప్పు విషయంలో అయితే అసలు చెప్పనవసరం లేదు..ప్రారంభంలో ఒకటి రెండురోజులు మాత్రమే కందిపప్పు పంపిణీచేసి ఆ తర్వాత స్టాక్ అయిపోయింది అని డీలర్లు చెబుతున్నారు.కందిపప్పు కావాలంటే ఆ 2తేదీల్లో రావాలన్నారు.అయితే నిజానికి రెండు తేదీల్లో షాపుల్లో క్యూలైన్ల్ భారీగా ఉండడంతో కార్డు వినియోగదారులు రెండు రోజులు ఆగి తీసుకోవచ్చులే అని భావిస్తున్నారు.తీరా 4వ తేది వెళ్ళినా కందిపప్పు పంపిణీ చేయడం లేదు.కేవలం బియ్యం,పంచదార మాత్రమే ఇచ్చి పంపిస్తున్నారు.బహిరంగ మార్కెట్లో కందిపప్పు కేజి. రూ.180లు ధర ఉంది.ఈ నేపథ్యంలో రేషన్ షాపుల్లో సభ్యులు ప్రభుత్వం సబ్సిడీపై కుటుంబాలకు కేజి కందిపప్పు ధర రూ.50కి పంపిణీ చేస్తుంది.అయితే ఆ కందిపప్పు తెల్లకార్డు కుటుంబాలకు సక్రమంగా చేరడం లేదని బహిరంగ రహస్యమే. డీలర్లు మొదటి రెండు రోజులు పంపిణీచేసి ఆ తర్వాత ఇలా చేస్తున్నారు.వాస్తవానికి కందిపప్పు కంటే పంచదార కార్డుదారులకు లోటుండాలి.అలాంటిది రేషన్ డీలర్లు పంచదార సక్రమంగానే ఇస్తూ,కందిపప్పు ప్యాకేట్‌లు లేవని సమాధానం చెబుతున్నారు.అదే మంటే మీకు చేతనైంది చేసుకోండి మేము ఇచ్చేది ఇంతే అని తెల్చిచెబుతున్నారు.కార్డుదారులు బయట ధరకు కందిపప్పు కొనలేక రేషన్‌డీలర్లు కూడా తమకు ఇవ్వకపోవడతో ఏం చేయాలో అర్ ్ధం కాక తలపట్టుకుంటున్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి తెల్లరేషన్ కార్డు దారులందరికీ కందిపప్పు కూడా అందే విధంగా చూడాలని అధికారులను కోరుకుంటున్నారు.

# కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేత

**తిరువూరు, డిశంబరు 20, ప్రభాతవార్త :** తిరువూరు పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశాను పలు సమస్యలపై మున్సిపల్ ఛైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్మన్ వెలుగోటి విజయలక్ష్మి, కౌన్సిలర్ పరస శ్రీనివాసరావు, జి నాగేశ్వరరావు వినతిపత్రం ద్వారా తెలియచేశారు. 1, 2, 3, 13, 20 వార్డుల నివాసితులు రెండు ఎకరాలు చొప్పున స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాల్సిందిగా కోరారు. అదేవిధంగా వేసవిలో నీటి ఎద్దడి తీవ్రతకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చాలని కోరారు.

# భారీగా పట్టుబడిన వాహనాలు

**నందిగామ డిసెంబర్ 20 ప్రభాతవార్త:** తనిఖీలలో భాగంగా లైసెన్స్ మరియు హెల్మెట్ లేకుండా పెండింగ్ చలానా ఉన్న ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేసి



హలో వాహనదారులకు జరిమానాలు విధించడం జరిగినది. పట్టుబడిన వాహన దారుల కు పెండింగ్‌లో నున్న చలానాలను అక్కడికక్కడే కట్టెల సీఐ వైవి నాయుడు చర్యలను చేపట్టారు. లైసెన్సు లేకుండా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని సీఐ హెచ్చరిం చారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
1. మెస్సర్స్ సాయి శ్రీజ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ గొడుగుల వంశీ కృష్ణ వర్మ, డి.నెం. 25-13-56, 8వ లైన్, శ్రీనివాసరావుతోట, గుంటూరు.
2. శ్రీ గొడుగుల వంశీ కృష్ణ వర్మ, తండ్రి: జి. మురళీ వర్మ, ఫ్లాట్ నెం. 413, మై హోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ ప్రక్కన, గుంటూరు.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.
లోను అకౌంట్ మెస్సర్స్ సాయి శ్రీజ ట్రేడర్స్ వారిని బకాయి రూ. 3,56,61,233.00/- (మూడు కోట్ల యాభై ఆరు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, చంద్రమౌళినగర్, గుంటూరు బ్రాంచ్ అధీకృత అధికారి తేది 26.08.2016న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.12.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది. 11.12.2024న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.26.08.2016 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి 3,56,61,233.00/- (మూడు కోట్ల యాభై ఆరు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 18.12.2024, ప్రదేశం:గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# బిల్లులకు...చిల్లు

**-విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలి**
**-బిల్లులు చెల్లించేందుకు వ్యయప్రయాసలు పడుతున్న వినియోగదారులు**

**పొన్నూరు, డిసెంబర్ 19,ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లుల చెల్లింపులు ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో నడిచినంతకాలం వినియోగదారునికి వెసులుబాటు కలిగింది. ప్రస్తుతం ఆ పద్ధతికి గడువు తీరడంతో ఉన్నతాధికారులు సంస్థలకు అప్పగించే విషయంలో దృష్టి పెట్టకపోవడం వినియోగ దారులకు ఇక్కట్లు మొదలయ్యాయి. రాష్ట్రమంతటా ఇదే విధానం కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో గడువు తీరడంతో వినియోగదారులకు కంటకింపుగా మారింది. పొన్నూరు మునిసిపల్ పరిధిలో ఊరిబయట ఉన్న విద్యుత్ కార్యాల యానికి వెళ్ళి, బారులు తీరి బిల్లులు చెల్లించడంపై వినియోగదారుల్లో అసహనం వ్యక్తం అవుతుంది. పట్టణంలో ముప్పది ఒక్క వార్డులున్నాయి. సుమారు 70వేల జనాభా ఉన్నారు. 25వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. సకాలంలో బిల్లులు కట్టకపోతే విద్యుత్‌శాఖ తీసుకొనే నిర్ణయాలకు వినియోగదారులు గురికావాల్సి వస్తుంది. గతంలో



ఉన్న ప్రైవేటు యాజమాన్యము బిల్లుల చెల్లింపులో వినియోగదారునికి చేరువులో సేవలందించింది. ఒక వేళ వినియోగదారుడు బిల్లుల చెల్లింపు మరచిపోయినా ఈ ప్రైవేటు యాజమాన్యం సకాలంలో ఆయా కూడళ్ళకు వెళ్ళి వినియోగ దారుని నుంచి బిల్లులు రాబడుతున్నాయి. దీంతో విద్యుత్ శాఖకు కూడా వచ్చే రెవెన్యూ సకాలంలో అందుతుంది. ఈ యాజమాన్యానికి గడువు తీరిన పిమ్మట తిరిగి క్రమబద్ధీకరించకపోవడం వినియోగదారులకు అదనపు సమయం, ఖర్చు తలకు మించిన భారంగా మారింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న గాంధీ గుడిలో గతంలో సుమారు 15వేల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించేవారు. ఆ తర్వాత వచ్చిన వివిధ రకాల యాప్‌లు, ఆన్‌లైన్‌ల వినియోగం వల్ల ఆరువేల మందిపై చిలుకు ఈ విధానాన్ని వినియోగించుకోవడం వల్ల మిగిలినవారు అంచెలంచెలుగా విద్యుత్ కార్యాల యానికి వెళ్ళి ఇబ్బందులు పడుతున్నారు. అదే వినియోగదారుల కేంద్రం అందుబాటులో ఉంటే వృద్ధులు, మహిళలు, పిల్లలు ఈ బిల్లుల చెల్లింపుకు సమయం కేటాయించేవారు. ప్రస్తుతం పట్టణం నలుమూలల నుంచి కార్యాలయానికి వెళ్ళి బిల్లులు కట్టడం ఒక రోజు పని అన్నట్లుగా మారింది. ప్రైవేట్ సంస్థలు బిల్లులు కట్టించుకోవడం అనేది రాష్ట్రంలో 1986లో అమలులోకి వచ్చింది. అయితే మన పొన్నూరులో మాత్రం 1992సంవత్సరం నుంచి ప్రైవేట్ ఏజన్సీలకు అప్పగించడం జరిగిందని పులువురు చెప్తున్నారు. గతంలో రెన్యువల్ పద్ధతి ఉండేది కాదు. గత కొన్నేళ్ళు నుంచి ఈ రెన్యువల్ పద్ధతి అమలులో ఉంది. ఏది ఏమైనా విద్యుత్ వినియోగదారులకు సులభంగా బిల్లులు చెల్లించేందుకు గాంధీ గుడిలోని కేంద్రాన్ని మళ్ళీ పున: ప్రారంభించేవిధంగా అధికారులు శ్రద్ధచూపాలని కోరుతున్నారు. వినియోగదారులకు మేలు చేయడమే ఏపిసిపిడిసిఎల్ ధ్యేయం అంటున్న అధికారులు వినియోగదారుల సమస్యకు చెక్ పెట్టేవిధంగా చూడాలని పలువురు విశ్లేకులు కూడా చెప్తున్నారు.

## క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిపిస్తాయి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్20,ప్రభాతవార్త:** క్రీస్తు బోధనలు సర్వమానవాళిని సన్మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని పల్నాడుజిల్లా



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో మాజీమంత్రి, చిలకలూరి పేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూక్రీస్తు బోధన లను అందరూ పాటిస్తే సమాజం మంచి మార్గంలో నడిచేందుకు దోహదపడ తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద బాబు, భాష్యం ప్రవీణ్, ఎపి వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్నాడుజిల్లా టిడిపి అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలసి సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రైస్తవ సోదరులను క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లాకు చెందిన టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల స్వయం అభివృద్ధే ఇన్నర్‌వీల్ క్లబ్ లక్ష్యం : గట్టు సరోజని

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్20,ప్రభాతవార్త:** మహిళల స్వయం సమృద్దే ఇన్నర్‌వీల్ క్లబ్ లక్ష్యమని ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిన అన్నారు. నరసరావుపేట రోడ్‌లోని రోటరి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో



ఆరుగురు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతుల విజయలక్ష్మీ, పోతినేని పద్మావతి, కందిమళ్ల భారతి, మండవ పద్మావతి, డాక్టర్ వరలక్ష్మీ, నార్నె జయలక్ష్మీ తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ కు అభినందన

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఏర్పడిన నాటినుండి సంస్థ సభ్యుడిగా,సంస్థ కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖపాత్ర వహిస్తున్న అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ కు కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించడం పట్ల అవగాహన సంస్థ అభినందనలు తెలుపు తుంది. 2024 సంవత్సరానికి లక్ష్మీనారాయణ రచించిన దీపిక అనే సాహిత్య విమర్శనాసంపుటికి ఈ పురస్కారం ఇవ్వాలనే కేంద్ర సాహిత్య అకాడమీ ప్రకటించడం తెలుగు భాషకు గొప్ప గౌరవం ఇచ్చినట్లయిందని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది. అవగాహన,అరసం పరస్పర సహకారం కొనసాగాలనే పెనుగొండకు పురస్కారం రావటం సంస్థ సభ్యులందరికీ సంతోషంగా ఉందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది..

# రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

**-మాకు రావాల్సిన నష్టపరిహారాన్ని దారి మళ్ళించినవారిపై చర్యలు తీసుకోవాలి**

**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 20, ప్రభాతవార్త :** పట్టణాభివృద్దిలో భాగంగా రోడ్డు విస్తరణ చేపట్టి తమకు నష్టపరిహారం ఇప్పించటంలో అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రేపల్లె పట్టణ రోడ్డు విస్తరణ బాధితులు ఆర్‌డిఓ రామలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె ఓల్ట్ టౌన్‌లో రోడ్ విస్తరణ కోసం తమ వ్యాపార స్థలాలనుంచి కొంత స్థలాన్ని తీసుకున్నారని ఆ సమయంలో తమకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారని బాధితులు వాపోయారు. నష్టపరిహారం ఇప్పించకుండా టిడిఆర్ బాండ్లు ఇప్పించారని, కొందరికి టిడిఆర్ బాండ్లును సైతం ఇవ్వలేదన్నారు. తమలో చాలామంది వ్యాపారం చేసుకునేందుకు అవకాశంలేకుండా స్థలాన్ని తీసుకున్నారని తెలిపారు. తమ స్థలాలు తీసుకునే సమయంలో తమ స్థలానికి తగిన విలువను ఇవ్వాలని కోరామని కానీ ఇవ్వలేదన్నారు. తమకు రావాల్సిన నష్టపరిహారం విషయమై ఆర్‌అండ్‌బి డిఇను కలిశామని అప్పటి మున్సిపల్ కమీషనర్ విజయసారధికి చెక్కు పంపామని తెలిపారన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని టిపిఒను సంప్రదించగా జాబితా తయారు చేస్తున్నామని చెప్పారని, ప్రస్తుత మున్సిపల్ కమీషనర్‌ను కలవగా ఈ విషయం తనకు తెలియదని చెప్పారని వారు తెలిపారు. తమకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని వారు కోరారు. మాకు రావాల్సిన నష్టపరిహారం దారి మళ్ళించారని తెలిసిందని ఈ విషయమై విచారణ నిర్వహించి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి జితేంద్ర, కె లింగమూర్తి, బి శ్రీనివాసరావు తదితరులున్నారు.

## నేడు ఇర్లపాడులో గ్రామ రెవెన్యూ సదస్సు : తహసిల్దార్ ఎవి రమణ

**నాదెండ్ల, డిసెంబర్20,ప్రభాతవార్త:** మండలంలోని ఇర్లపాడులో నేడు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎవి రమణ తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ఇర్లపాడు గ్రామ సచివాలయంలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సదస్సులలో భూములకు సంబందించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో ఈనెల5వ తేదినుండి 31 వతేది వరకు సదస్సులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ సంబందిత అంశములైన మ్యూటేషన్, ఎల్‌ఈసి కార్డుల మంజూరు, భూతగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, మరియు సెక్షన్ 22ఎ తారుమారు వంటి అంశములపై విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇన్‌స్పెక్టర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ, ఇన్‌స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి మండలానికి డిప్యూటి కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా ఉంటారని తహసిల్దార్

## నేడు గణపవరం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**నాదెండ్ల, డిసెంబర్20,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో రాజీవ్‌గాంధి కాలనీలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, స్థంభాల మార్పిడి కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి మద్యాహ్నం 1.30 గంటలవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డిఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా ధనుర్మాసోత్సవాలు

**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సాక్షి భావనారాయణస్వామి వారి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. వేకువ జామునే భక్తులు తలంటుస్నానాలు ఆచరించి దేవాలయానికి వచ్చి విశేషార్చనలు, పూజలు నిర్వహిస్తున్నారు. తిరుప్పావై ప్రవచనం జరుగుతుంది. శ్రీ గోదాదేవి రచించిన పాశురములను పఠిస్తున్నారు. పాశురం యొక్క ప్రాముఖ్యతను అర్చకస్వాములు వివరిస్తున్నారు. అమ్మవారికి ఇష్టమైన కట్టెపొంగలి, పులిహోర, దధ్యోధనము తదితర ప్రసాదాలను అమ్మవారికి సమర్పిస్తున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద గోష్టి నిర్వహిస్తున్నారు. అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాధబాబు, పరాశం కిషోర్ బాబులు పూజాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారిని



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో పట్టణ పురవీథుల్లో ఊరేగిస్తున్నారు. అమ్మవారికి భక్తులు నారికేళాలు, వివిధ రకాల పండ్లు, ఫలాలు సమర్పించి భక్తిని చాటుకొంటున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 20, ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతుల కోసం పట్టణంలోని ఇసుకపల్లి మసీద్‌సెంటర్ నుంచి నిజాంపట్నం రోడ్ చివర వరకు విద్యుత్ సరఫరాను ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ పట్టణ ఎఇ శివనాగిరెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆర్థిక సహాయం

**నిజాంపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఆచారాల ప్రకారం పండుగలు చేసుకోవటం ఆనందదాయకమని తెలుగుయువత రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. మండలంలోని ఎస్‌టి కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకుల నిర్వహణకు కాలనీ వాసులకు రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు.



## మైనింగ్ బిల్లులు లేని లారీలకు జరిమానా

**యడ్లపాడు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో గురువారం రాత్రి మైనింగ్ పాస్‌లు లేని అరు లారీలను మరియు ఫిరంగిపురం గ్రానైట్ క్వారీ నుండి వెళుతున్న లారీని అధికారులు తనిఖీలు నిర్వహించి వాటికి జరిగిమానా విధించారు. ఈ క్రమంలో మైనింగ్ అధికారులకు లారీలకు సంబంధించి ఒనర్లకు మధ్య వాగ్వాదం చోటుచేసు కుంది. లారీలో ఉన్న సరుకుకు సంబంధించి ఎఎమ్‌అర్ ఇచ్చిన బిల్లులు ఉన్నా ఎందుకు అపుతున్నారు అని వాదనకు దిగటం జరిగింది. ఈ క్రమంలో మైనింగ్ అధికారులు స్దానిక పోలీసులకు ఫోన్ చేసి సంఘటనా స్దలంకు రప్పించటం జరిగిందని స్దానికులు తెలుపుతున్నారు. కాకపోతే మైనింగ్ అధికారులు మాత్రం సరుకుకు సంబంధించి ఎక్కడ లోడ్ చేసుకున్న క్రషర్ నుండి మైనింగ్ పాస్‌లు తప్పనిసరిగా ఉండాలని అవి లేకపోవటంతో జరిమానా విధించుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అరు లారీలలోని సరుకు అధారంగా జరిమానా విధించటం జరిగిందంటున్నారు. తదుపరి అయా క్రషర్ యజమానులు సంబంధిత లారీల జరిమానా కట్టివాటిని విడిపించుకు పోయారన్నారు. గ్రానైట్ క్వారీ నుండి వచ్చిన లారీని మాత్రం స్దానిక పోలీస్ స్టేషన్‌కు తరలించటం జరిగింది. మైనింగ్ శాఖ సాంకేతిక అధికారిణి కళ్యాణి, సిబ్బంది పాల్గొనటం జరిగింది. పూర్తిస్దాయి సమాచారం ఇవ్వటంలో మాత్రం సంబంధిత అధికారులు స్పందించక పోవటం జరిగింది.

## క్రీస్తు మార్గం అనుసరణీయం

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** క్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు



13వ వార్డులో ఏర్పాటు చేసిన ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని, పాడిపంటలు, వృత్తి, ఉపాధి, వ్యాపారాలు అభివృద్ధి చెంది ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని దైవ ప్రార్థనలు చేసిన దైవజనులకు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పరలోక ప్రభువు యేసు క్రీస్తు వారి రాకడ సమయాల్లో జరిగే ఈ పండుగ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకల వేదిక ద్వారా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 150మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, నిడుబ్రోలు టిడిపి అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్, సుఖవాసి సుధీర్‌చంద్, యన్నం నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పశుపోషకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**నిజాంపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** పశుపోషకులు తాము పెంచే పశువులు వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూచినపూడి పశు వైద్యాధికారి డాక్టర్ హేమప్రియ అన్నారు. మండలంలోని చక్కావారి పాలెంలో బాపట్ల జిల్లా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిభారాన్ని నిర్వహించారు. ఈ శిభిరానికి పాల సేకరణ కేంద్రం



ప్రతినిధులు లంకోజి రామకోటయ్య, నాళం నిరంజనరావు, శివిరిశెట్టి వెంకటసుబ్బారావు, రాగం కల్యాణ్‌లు ఆర్ధిక సహాయం చేయగా విశ్రాంత ఎడి డాక్టర్ పున్నయ్యశాస్త్రి ఉచితంగా మందులను అందించారన్నారు. అనంతరం 100 నిమ్మ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 45 మందికి లబ్ది చేకూరిందన్నారు.

## విద్యతోనే అభివృద్ధి

**దుర్గి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని కార్డ్‌సంస్థ డిప్యూటి డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాద్ అన్నారు. శుక్రవారం దుర్గిలో శుక్రవారం జరిగిన బాలబాట డెవలప్‌మెంట్ ఆర్గనైజింగ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పేద వర్గాలు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని, సామాజిక అసమానతలు రూపుమాపటానికి విద్య ఎంతో అవసరమన్నారు. దళిత



బహుజన సంక్షేమ సేవాసంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ పేదల విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బాలబాట డివోలకు దుస్తుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఫాస్టర్ కుక్కమూడి ప్రదీప్‌కుమార్, బాలబాట ఆర్‌సివో పేరుపోగు ప్రసాద్, ఎసివో కుక్కమూడి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా కూచిపూడి-గోవాడ ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణ పనులు

**అమృతలూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** చెరుకుపల్లి వెళ్లె ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణానికి అధికారులు పనులు ప్రారంభించారు. కూచిపూడి నుండి గోవాడ వరకు చెరుకుపల్లి వెళ్లె ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణానికి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి రూ.4.5కోట్లు నిధులను మంజూరు చేయించారు. దీంతో అధికారులు రోడ్డు నిర్మాణానికి కూచిపూడి నుండి పికిలింగ్ పనులను చేస్తున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా గుంతల రోడ్డుతో చాలా ఇబ్బందులు పడ్డామని ఈ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చొరవతో మోక్షం



కలిగిందని వాహనదారులు, కూచిపూడి, పెదపూడి, అమృతలూరు, గోవాడ గ్రామాల ప్రజలు అంటున్నారు. అదే విధంగా అమృతలూరు-ఇంటూరు రోడ్డు నిర్మిణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందబాబు రూ.2.9కోట్లు నిధులను మంజూరు చేయించారు. ఈ రోడ్డుల నిర్మాణ పనులు మహాశివరాత్రి లోపు పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బి అధికారులు చెబుతున్నారు.

## చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి

**చెరుకుపల్లి, డిసెంబరు 20, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అడ్డుకట్టవేసేందుకు తగిన న్యాయం పొందేందుకు ప్రభుత్వం కల్పించిన చట్టాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార రిసోర్స్ పర్సన్



సీనియర్ న్యాయవాది కె కాళిదాసు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో చట్టాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో సీనియర్‌న్యాయవాది ఎస్‌బిఎ ఝాన్సీ మాట్లాడుతూ బాల్యవివాహాలు, వరకట్న నిషేదం, హిందూ వివాహచట్టం, సమాన వేతన చట్టం, ఎక్కువ మంది మహిళలు పనిచేసే చోట సౌకర్యాలు, ఉచిత న్యాయసహాయం, మహిళలకు రక్షణ, పోక్సో యాక్టు, గృహహింస చట్టం, లైంగికవేధింపుల నిరోధక చట్టం, తదితర సమస్యలు, చట్టాలపైన ఆమె వివరించారు. రాజ్యాంగం ద్వారా భిన్న చట్టాలు రూపొందించ బడ్డాయని ఆయా చట్టాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి తనతోపాటు ఇతర మహిళలు కూడా న్యాయం జరిగే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలద్వారా మహిళలను చైతన్యపరుస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెరుకుపల్లి ఎస్ఐ అనిల్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గుళ్ళపల్లికి చెందిన వంగా మనోహరి, రాజవోలుకు చెందిన దొంతిబోయిన ఉదయ లక్ష్మీలను అవగాహన సదస్సు వాలంటీర్లుగా సీనియర్‌న్యాయవాదులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కెజిఎ శ్రీనివాసన్, సూపరింటెండెంట్ కృష్ణనాయక్, పలువురు పాల్గొన్నారు.

## మిర్చి పంటలను పరిశీలించిన ఉద్యానవన అధికారి మోహన్

**గురజాల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని పులిపాడులో రైతులు సాగు చేసిన మిర్చి పంటలను శుక్రవారం ఉద్యానవన శాఖాధికారి మోహన్ పరిశీలించారు. పంటల్లో పలు తెగుళ్లను గుర్తించి నివారణకు పలు సూచనలు చేశారు. ప్రసఉత్తం మిర్చి పూత, పింద దశల్లో ఉన్నాయన్నారు. రెండు రోజులుగా చల్లని ముసురు వాతావరణం ఉన్నందున రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుకు 58అర్జీలు


పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సుల గ్రామ సభ జరిగింది. ఈ సభలో వివిధరకాల సమస్యలకు సంబంధించి 58మంది అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జియావుల్ హక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతగానో



దోహదపడతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మ్యుటేషన్లకు సంబంధించి-28అర్జీలు, పట్టాదారుపాసుపుస్తకాలకు సంబంధించి-5, ఎఫ్ఐలన్ కోసం-18, అండంగల్, ఎఫ్ఎంసి కోసం ఒక్కో అర్జీ, డిజిటల్ సిగ్నేచర్ కోసం-5అర్జీలు అందాయన్నారు. వీటిని 30రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరులో రెవిన్యూ సదస్సుకు 13 ధరఖాస్తులు

**అమృతలూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇంటూరు గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో 13మంది వివిధ సమస్యలకు సంబంధించి ధరఖాస్తు చేసుకున్నారని తహశీల్ధార్ కె.నెహ్రుబాబు తెలిపారు. రెవిన్యూ సదస్సులో తహశీల్ధార్ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, భూ సమస్యలు, కుల, ఆదాయ ధృవీకరణ



పత్రాలకు సంబంధించిన సమస్యలు ఉన్న వారు ఆయా గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సులో ధరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని తహశీల్ధార్ నెహ్రుబాబు తెలిపారు. కార్యక్రమంలో డి.టి ఎం.శివయ్య, వేమూరు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పాములపాటి సుబ్బారావు, సాగునీటి సంఘం అధ్యక్షులు బోరుగడ్డ శామ్యూల్, కాట్రగడ్డ లక్ష్మీప్రసాద్, బోరుగడ్డ అనంద్, పంచాతీ, సచివాలయాల సిబ్బంది, విఆర్‌ఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపి లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపిన దుర్గారావు

**పిడుగురాళ్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు శుక్రవారం జిల్లా తెలుగుయువత కార్యదర్శి దేవళ్ల దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా వడ్డెరలను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చితే అభివృద్ధి చెందుతారన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి వినతిపత్రం అందించనున్నట్లు దుర్గారావు తెలిపారు.



## 22న అవగాహన లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం చెవి,ముక్కు,గొంతు వ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహిస్తుంది డిసెంబర్ 22న జరిగే ఆరోగ్యసభలో ప్రముఖ ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ భయ్యా సుధీర్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.

## బాడీ బిల్డర్ రవికుమార్‌ను సత్కరించిన చిల్లపల్లి

**తాడేపల్లి, డిసెంబర్ 20,ప్రభాతవార్త :** గత నవంబర్ నెలలో 9నుంచి 14వ తేది వరకు థాయిల్యాండ్‌లో నిర్వహించిన "వరల్డ్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్"లో గోల్డ్ మెడల్ సాధించిన గుంటూరు జిల్లా ఏటుకూరు కు చెందిన రవికుమార్‌ను జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఏపి మెడికల్ సర్వెసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్



కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, గుంటూరు జిల్లా జాయింట్ సెక్రటరీ సిరిగిరి శ్రీనివాసరావు, గుంటూరు 31వ డివిజన్ అధ్యక్షులు మధులాల్, తాడేపల్లి మండల యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో భౌతికశాస్త్రంపై అంతర్జాతీయ సదస్సు

**తాడేపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభించారు.సదస్సులో దేశ విదేశాలకు చెందిన పలువురు భౌతికశాస్త్రవేత్తలు పాల్గొని ప్రసంగించారు.కెఎల్ భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.స్వప్న చైర్మన్ కాగా,డాక్టర్ ఎస్.షణ్ముగన్ కన్వీనర్‌గా వ్యవహరించారు.ఆచార్య చాన్సలర్ ఆచార్య కె.ఎస్.జగన్నాథరావు,ఎఫ్ఈడి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, ముఖ్యఅతిథులతో కలసి జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.ముఖ్యఅతిధిగా ఇజ్రాయేలు దేశానికి చెందిన ఏరియల్ యూనివర్సిటీ పరిశోధకులు డాక్టర్ కె.చిన్నయ్య,అమెరికా నుండి ప్రసాద్ జాలాది లతోపాటు దక్షిణ కొరియా తదితర దేశాల నుంచి పరిశోధకులు భౌతికశాస్త్రంలోని నానో టెక్నాలజీ గురించి వివరించారు.సదస్సు చైర్మన్ డాక్టర్ కె.స్వప్ణ మాట్లాడుతూ విద్యుత్ నిల్వలకు నానో టెక్నాలజీ సామర్థ్యం,మెరుగుపరచడంపై పరిశోధనలు దానిపైన చర్చలను ప్రోత్సహించడం ఈ సదస్సు లక్ష్యమన్నారు.నానో టెక్నాలజీ పాత్రపై దృష్టిసారించడం ద్వారా అధునాతన సూక్ష్మ పదార్థాలను ఉపయోగించి బ్యాటరీలు,సూపర్ కెపాసిటర్లు వంటి విద్యుత్ నిల్వ వ్యవస్థల పనితీరు మరింత స్థిరమైనశక్తి నిల్వ పరిష్కారాలకు దోహదపడే ఆవిష్కరణలను నడపడం లక్ష్యమని పేర్కొన్నారు.కన్వీనర్ డాక్టర్ ఎస్.షణ్ముగన్ మాట్లాడుతూ ప్రపంచ ఇంధన సవాళ్ళను పరిష్కరించేటప్పుడు పర్యావరణంపై దుష్ఫలితాల ప్రభావాన్ని తగ్గించే స్థిరమైన సూక్ష్మ పదార్థాలను అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార ్ధసారధివర ్మ,ప్రోపెసర్ చాన ్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావు,ప్రోఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,ఎఫ్ఈడి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి,ఆర్ అండ్ డి డీన్ బిటిపి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



# సువర్ణరాజు మృతి బాధాకరం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** మండల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొందుగల సువర్ణరాజు మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన సువర్ణరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సువర్ణరాజు స్వగృహానికి వెళ్ళి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం సువర్ణరాజు పరితపించేవారని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, పొందుగల చైతన్యలను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బండ్లమూడి బాబూరావు, తోటకూర నరేష్ తదితరులున్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : అర్బన్ సిఐ కేశన రవికిరణ్

**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సిఐ కేశన రవికిరణ్




సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవికిరణ్ మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడే సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే మన ఖాతాలో ఉన్న నగదు పోయే అవకాశం ఉందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమయ్యాయన్నారు. నేరగాళ్ళు, మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లోన్ యాప్‌లు, ..మీరు ఉత్తమ వ్యక్తిగా సెలెక్ట్ అయ్యారని.. ..మీరు ప్రైజ్ గెలుపొందారని... తదితర మాటలతో మోసం చేసేందుకు నేరగాళ్ళు రంగంలోకి దిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఓటీపీ, కానీ, ఖాతా నెంబర్ కానీ ఎవరికీ చెప్పవద్దని సూచించారు. విద్యార్థులు కూడా సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. చదువుకునే విద్యార్థులకు సెల్‌ఫోన్‌తో ఏమి అవసరం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలన్నారు. నష్టం జరిగాక బాధపడడం కన్నా, నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలో పలు ప్రాంతాల వరకు సాగింది. ర్యాలీలో అర్బన్ ఎస్సైలు రాజ్‌కుమార్, వాగాల శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి సహస్రనాగవల్లీ దళార్చన

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ శృంగేరి పీఠ పాలిత శ్రీసీతారామ సంకీర్తన సంఘం,శ్రీరామనామక్షేత్రం గుంటూరు కార్యనిర్వహకులు రాగం వెంకట లీలాసుందరి,మస్తాన్‌రావు దంపతులు,పోలిశెట్టి హరిప్రసాదరావు,క్షేత్రపాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో 98వ శ్రీరామ కోటి మహోత్సవాల సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీ భజన సమాజం వారిచే సమిష్టి పారాయణం అనంతరం ఆలయ అర్చకుల బృందం నిర్వహణలో ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామికి విశేష సహస్ర నాగవల్లీ దళార్చన నిర్వహించారు.గీతా మందిరంలో రాగం వెంకట లీలాసుందరి ఆధ్వర్యంలో ఆర్.ఎం.సీ. ల ఆత్మీయ సమావేశం జరిగింది.లీలాసుందరి మాట్లాడుతూ తరతరాలుగా ఆర్.ఎం.సి. లు చేస్తున్న సేవలు చిరస్మరణీయం అన్నారు.అనేకమంది ఆర్.ఎం.సి.లను ఉత్సవాల్లో సేవలందిస్తున్న సేవకులను సత్కరించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ జరిగింది.శ్రీమాన్ కోగంటి వెంకటలక్ష్మీ అప్పలాచార్యుల శ్రీ కృష్ణలీలామృతం,తురగ శ్రీకృష్ణ చైతన్య, హైదరాబాద్ వారి భక్తిరంజని,ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి భక్త మార్కండేయ హరికథ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.బెల్లంకొండ మస్తాన్‌రావు, బసవరాజు జయశంకర్ ఆధ్వర్యంలో రామాయణ, భగవద్గీత,చిత్రలేఖన,భక్తి పాటల బహుమతి ప్రధానోత్సవం జరిగింది.సాయంత్రం శ్రీ ఆంజనేయ స్వామి తిరువీధి ఉత్సవం కోవెల మాడవీధుల్ల మేళతాళాలతో వైభవంగా జరిగింది.పాతకోటి బ్రాహ్మణయ్య నాయుడు, పబ్బిశెట్టి బాబురావు, కొత్తూరి రామ్మో హనరావు,కొప్పురావూరి సుబ్బారావు,పబ్బిశెట్టి రామకృష్ణ,డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి లు పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



**పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** యువత సేవా కార్యక్రమాల్లో, సమాజ హితానికి సబంధించిన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని తహశీల్దార్, రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక సాంబశివనగర్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు పాల్గొని రక్తాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి వివి గుప్తా, రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్‌దేవ్, కొల్లిపర ఆంజనేయులు, జిఎంఎస్ గుప్తా, ఆర్ఎస్ కిరణ్ తదితరుల పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు సర్వమానవాళికి ఆదర్శప్రాయుడు

**రెంటచింతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించడానికి భువిపై ప్రభవించిన యేసుక్రీస్తు మానవాళికి ఆదర్శప్రాయుడని రెవరెండ్ దాసరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా డీఎంహెచ్ఓ రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ హనుమానాయక్, వైద్యాధికారులు కృష్ణారెడ్డి, ప్రదీఫ్‌కుమార్‌రెడ్డి, హేమ, రమాదేవి తదితరులు సిబ్బందితో కలిసి కేకు కోసి ఉద్యోగులందరికీ అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీస్తు దీవెనలతో అందరూ ఆయురారోగ్యాలతో



సుఖంగా జీవించాలని, కులమతాలకు అతీతంగా మెలగాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ యేసుప్రభువు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించారని, క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని పేర్కొన్నారు. అందరూ క్షమాగుణం, సేవాభావం, మానవత్వం కలిగి ఉండి క్రీస్తుమార్గంలో జీవించాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో వైద్యులు గీతాంజలి, సురేఖ, మురళీకృష్ణ, రవి రత్నాకర్, స్థానిక వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రధానమంత్రి పసల్ భీమా పథకంలో రైతులను లబ్దిదారులుగా చేర్చాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** ప్రధానమంత్రి పసల్ భీమా పథకం కింద రైతులను లబ్దిదారులుగా చేర్చాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.పిఎం పసల్ భీమా పథకంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకి లబ్ది చేకూరేలా భీమా పథకాన్ని వర్తింపజేయాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు బాపట్ల జిల్లాలో 1,40లక్షల మంది ఉన్నారన్నారు.సిసి ఆర్ సికార్డులు పొందిన కౌలు రైతులు 23వేలు మంది ఉన్నారన్నారు.రైతులే ప్రీమియం చెల్లించేలా చైతన్య పరచాలన్నారు.తద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు.రైతుల కొరకు గ్రామాలలో విస్తృతంగా అవగాహన



కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.భీమా పథకాల నమోదు కొరకు జిల్లాలో 247కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు .ప్రస్తుతం హెక్టార్లకు మంది రైతులు మాత్రమే భీమా పథకం ప్రీమియం చెల్లించారన్నారు.రైతులంతా పసల్ భీమా పథకం సద్వినియోగం చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులకు ఎలాంటి పంటనష్టం జరుగకుండా ఉండాలంటే ఈ పథకం ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు పంటలకు భీమా అమలవుతుందన్నారు. ప్రకృతి విపత్తు సమయంలో పంటలు దెబ్బతిన్న వారందరికీ భీమా వర్తిస్తుందనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ,ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం,సిపిఓ శ్రీనివాస్,ఎల్‌డిఎం శివకృష్ణ,టాటా ఏఐజి ఏజెన్సీ,అనబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు తొలగించాలి : మునిసిపల్ కమిషనరు



**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు చేసిన వ్యాపారస్తులు ఆక్రమణలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమీషనర్ జి రఘునాథ్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని జిబిసి రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు ఈనెల21వ తేది ఉదయం 9గంటల లోపు తమ ఆక్రమణలు తొలగించుకోవాలని అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ప్రొజెక్షన్‌లు నిర్మంచిన వారు కూడా స్వచ్ఛందంగా వారే తొలగించుకోవాలని అన్నారు. తొలగించని యెడల ఈనెల 21వ తేది ఉదయం 10గంటల నుండి పురపాలక సంఘం సిబ్బంది ద్వారా తొలగించబడతాయని ఆయన తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల దేవుడు డాబిఆర్ అంబేద్కర్

**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల దేవుడు డా.బిఆర్ అంబేద్కర్ అని సమాజవాది పార్టీ నాయకులు మేధ శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల పార్లమెంట్‌లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు గురించి అభ్యంతరకర రీతిలో మాట్లాడటం పట్ల శుక్రవారం స్థానిక జమ్ములపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమాజవాది పార్టీ నాయకులు,అంబేద్కర్ అభిమానులు,సానుభూతి పరులు సమక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికీ దేవునితో సమానం అని వివరించారు.నేడు బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదివి పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయటం జరుగుతుంది అంటే అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన రిజర్వేషన్ తదితర హక్కులు అని గుర్తు



చేశారు.అటువంటి అంబేద్కర్‌ని దేవునితో సమానంగా కొలవడము ఏమాత్రం అతిశయోక్తి కాదు అని వివరించారు.అంబేద్కర్ నాడు రాజ్యాంగం పరిషత్ కు ఎన్నిక కావడంలో మరియు భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పదవిని చేపట్టుటలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమి లేదా అని ప్రశ్నించారు.వీపి సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు మాత్రమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు బారతరత్న అవార్డు ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.నాటి భారతీయ జనసంఘ్ ఆర్ఎస్ఎస్ లు మొదటి నుంచి భారత రాజ్యాంగం ప్రసాధించిన లౌకికవాదం సామ్యవాదం మొదలైన సూత్రాలకు వ్యతిరేకం అమిత్ షా తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనలకు సమాజవాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సారధ్యంలో చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్,ప్రిన్సిపాల్ స్థానిక విలియం బూత్ జూనియర్ కాలేజి,డాక్టర్ కాగిత వరప్రసాదరావు ప్రిన్సిపాల్ బిపిఈడికాలేజి, కాంద్రు శరత్ కుమార్ మోర్ల చెన్న వెంకటేశ్వరరావు,బోయిన సూరిబాబు,కొమ్మనబోయిన వెంకట ఫణింద్ర కుమార్ బాపట్ల భాస్కరరావు మద్దిబోయిన తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి బాటలు

## - జోరుగా సీసీ రోడ్ల నిర్మాణాలు

**రెంటచింతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** గత అయిదేళ్ల జగన్ పాలనలో గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పల్లె ప్రగతిపై నిర్లక్ష్యం వహించి పంచాయతీలకు వచ్చిన నిధుల ను గత ప్రభుత్వం దారి మళ్లించి రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో గ్రామీణ రహదారులు గుంతలతో అధ్వానంగా మారాయి. ప్రధాన రహదారులు సైతం గుంతలమయం కావడంతో కనీసం ప్రయాణం చేయడానికి వీలులేని పరిస్థితి గతంలో నెలకొంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టిసారించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం పలుమార్లు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి బాటలు వేసింది. అందులో భాగంగానే ఉపాధిహామీ నిధులతో సీసీ రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల కేంద్రమైన రెంటచింతలలోని రెండు దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా దుర్గంధమయమై జనం నడవలేని పరిస్థితి. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధిహామీ కింద రూ.10 లక్షలు నిధులు కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మండల పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు ప్రణాళిక మేరకు సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతుంది. ఉపాధిహామీ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు రానున్న సంక్రాంతి నాటికి పూర్తికానున్నాయి.

# యువతి అదృశ్యంపై కేసు నమోదు



**రెంటచింతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** యువతి అదృశ్యమైన సంఘటన రెంటచింతల పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మంచికల్లు గ్రామానికి చెందిన ఆరె పిచ్చయ్యకు తెలంగాణ రాష్ట్రం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన సునీత (19)తో గత నాలుగు నెలలక్రితం వివాహం జరిగింది. బ్యాంకు పనుల నిమిత్తం ఈ నెల 18న రెంటచింతల వెళ్లి తిరిగి వస్తానని ఇంటి వారికి చెప్పి బయల్దేరిన సునీత ఆ తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. నేటి వరకు యువతి జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. యువతి తల్లి పిల్లి నాగమణి స్థానిక పోలీసు స్టేషన్లో యువతి అదృశ్యంపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాలువలో పడి గల్లంతైన విద్యార్థి మృతి

**రెంటచింతల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఈతకి వెళ్లి కుడి కాలువలో గల్లంతైన విద్యార్థి శుక్రవారం శవమై తేలాడు. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన తాటిమళ్ల కోటేశ్వరరావు (14) రెంటచింతలలోని బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18వ తేదీన మాచర్లలో నివాసముంటున్న వాళ్ల అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. సమీపంలోని కుడికాలువ బొంబాయి కంపెనీ వంతెన వద్ద ఈతకు వెళ్లిన విద్యార్థి నీటమునిగి ప్రవాహ ఉధృతికి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు విద్యార్థి జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం బుగ్గవాగు రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యమైంది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి దుర్మరణానికి స్కూల్ యాజమాన్యం సంతాపం వ్యక్తం చేసి, సెలవు ప్రకటించారు.



కోటేశ్వరరావు (పాతచిత్రం)

# మానవ హక్కుల వేదిక కార్యాలయంలో కరపత్రాల ఆవిష్కరణ

పొన్నూరు, డిసెంబర్ 20,ప్రభాతవార్త: పార్లమెంట్ సమావేశాల సాక్షిగా అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడడం అగ్రకుల దురహంకారానికి పౌరహక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తూమాటి రాజారావు అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శుక్రవారం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిఎస్ రాయెల్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాల మనుస్మృతిని దహనం చేసి ఆయన కలలు కన్న సమసమాజ స్థాపనకు అడుగులు వేద్దామన్నారు. కార్పోరేట్ ముద్దుబిడ్డ అమిత్‌షాను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, తోడేటి శ్రీనివాస్, బొలగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీసెస్ క్రీస్తు మార్గం అనుసరణీయం

## -మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :** నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుమని ప్రభోదించిన జీసెస్ క్రీస్తు మార్గం, కుల, మతాలకు అతీతంగా అనుసరణీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సందర్భంగా అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఫాస్టర్స్ గ్రాండ్ సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఐటిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, ఫాస్టర్ మల్లవరపు విజయ్ అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్‌పి ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300మంది ఫాస్టర్లకు నూతన వస్త్రాలు అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. బ్రదర్ సాల్మన్, టిడిపి క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కారుమూరి జక్రయ్యలు పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, ఈదర పూర్ణచంద్, శాఖమూరి సురేంద్ర, దివి అనిత, కొండా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతికను అందిపుచ్చుకుని ఇస్రోతో అంతరిక్ష ప్రయోగం

**తెనాలి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :** కమ్యూనికేషన్ వ్యవస్థలో సాంకేతికతను అందిపుచ్చుకుని ఇస్రోతో కలసి అంతరిక్ష ప్రయోగంకు తెనాలికి చెందిన ఎన్ స్పేస్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిద్ధమైంది. శుక్రవారం తెనాలిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎన్ స్పేస్ టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్స్ కొత్తమాసు రఘురాం, సీఈవో కొత్త మాసు సాయి దివ్యలు సంస్థ చేపట్టనున్న సరికొత్త వినూత్న ప్రయోగం గురించి మీడియాకు వివరించారు. కమ్యూనికేషన్స్ సాంకేతికలతో అభివృద్ధి చేసేందుకు ఎన్.స్పేస్ టెక్ సంస్థ స్వేచ్ఛ శాట్ విజీరో ద్వారా ప్రదర్శించనున్నట్లు సాయి దివ్య తెలిపారు. స్వేచ్ఛ శాట్ విఒ పేరుతో ప్రయోగించనున్న పే లోడ్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇస్రో పి.ఎస్.ఎల్.వి. సి.60మిషన్ ద్వారా పేలోడ్‌ని డిసెంబర్ చివరి వారంలో లాంచ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి పరచడంపై తమకు ఉన్న అంకిత భావాన్ని స్వేచ్ఛ శాట్ విఒ ప్రతి బింభిస్తుందని పేర్కొన్నారు. 2020లో సంస్థను స్థాపించడం జరిగిందని ఫౌండర్ కొత్త మాసు రఘురాం వివరించారు. రక్షన ఏరో స్పేస్ రంగాలలో ఉపగ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థలు, స్పేస్ పరిష్కారాల్లో సంస్థ ప్రత్యేకత కలిగిందని తెలిపారు. భారతదేశం యొక్క ప్రైవేట్ స్పేస్ రంగంలో ఎన్‌స్పేస్ టెక్ సంస్థ కీలక భాగస్వామిగా అవతరించిందని పేర్కొన్నారు. సమావేశంలో కొత్తమాసు కుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




# 22న అన్నమయ్య గీతాంజలి

**తెనాలి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.పురుషోత్తమరావు ఆధ్వర్యంలో సంకీర్తన సంస్థ నేతృత్వంలో ఈనెల 22వ తేదిన అన్నమయ్య గీతాంజలి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ పురుషోత్తమరావు తెలిపారు. శుక్రవారం స్థానిక కొత్తపేటలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డాక్టర్ పురుషోత్తమరావు మాట్లాడుతూ సంకీర్తన సంస్థ నేతృత్వంలో 22వ తేది ఆదివారం సాయంత్రం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం నందు అన్నమయ్య గీతాంజలి కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందిన నిర్వహించే కార్యక్రమంలో శాస్త్రీయ సంగీతాభిమానులందరూ ఆహ్వానితులే అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ పి.సోమశేఖర్, కార్యదర్శి కె.రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామంలో వైద్యశిబిరం

**మాచర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని మారుమూల గ్రామమైన నెహ్రూనగర్‌తండాలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. మాచర్లకు చెందిన రంగమ్మ



హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మూడావత్ సౌమ్యబాయి, దశరథ్ చౌహాన్ సహకారంతో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని 500 మందికిపైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, సుమారు రూ.50 వేలు విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ డాక్టర్, రోటరీ జిల్లా 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామంలో వైద్యసేవలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన రోటరీక్లబ్ సభ్యులకు, రంగమ్మ ఆసుపత్రి వైద్యసిబ్బందికి ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, తుమ్మల రాధా, జాగృతి మహిళా మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ, దంత వైద్యులు కొండవీటి లలితకిరణ్, సిద్ధునాయక్, కుర్రి సుష్మారెడ్డి, సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు శివమెడికల్ రామ్మూర్తి, ఎల్ఐసీ బిచ్చాలునాయక్, మస్తాన్‌వలి, కూనిశెట్టి పుల్లారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాంబశివరావు, ఆలేటి కోటేశ్వరరావు, కేసీపీ వాసు, నాగార్జునరెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనరుగా పఠాన్ నాగూర్‌వలి వ్యవహరించారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసి, వైద్యసేవలు అందించిన మాచర్ల రోటరీక్లబ్, రంగమ్మ ఆసుపత్రి బృందానికి గ్రామపెద్దలు మూడావత్ తావూరియా నాయక్, రంగమ్మబాయి, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి నీటిబొట్టును రైతులు వినియోగించుకోవాలి

## -యాగంటి మల్లికార్జునరావు

**మాచర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ప్రతి నీటిబొట్టును రైతులు వినియోగించుకోవాలని తెదేపా సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. నీటి సంఘం ఎన్నికల్లో ఎన్నుకోబడిన రైతు నాయకులు నీటి వనరులు ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలో ఉన్న



చెరువు 650 ఎకరాల విస్తీర్ణంతో మాచర్ల నియోజకవర్గంలోనే పెద్దచెరువుగా పేర్కొన్నారు. దీనిపై నీటిసంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బూసాని నాగరాజును శుక్రవారం సన్మానించి, అభినందించారు. ఆత్మకూరు చెరువు పరిధిలోని గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందేలా కృషి చేయాలన్నారు. ఎండాలకాలంలో చెరువులో నీటినిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు వృథాగా పోకుండా కట్టలు పటిష్టంగా ఉండాలన్నారు. ప్రతి రైతు నీటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి మాజీ సర్పంచ్ బూసాని మల్లయ్య, వెంకటరెడ్డి, అనంతరామయ్య, తిక్కా కొండలు, బొట్టు నాగేశ్వరరావు, దుర్భాకుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పని చేయాలి

**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** రెవిన్యూ సమస్యల పరిష్కారంలో బాపట్ల జిల్లా నెంబర్ వన్‌గా నిలవాలంటే అధికారులు నిబద్ధతతో పని చేయాలని



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. రెవిన్యూ అంశాలపై ఆర్డీవోలు,అన్ని మండలాల రెవిన్యూ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లప్తంగా ఉంటే వేటు తప్పదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏళ్ల తరబి భూ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు.రెవిన్యూ సదస్సులలో నమోదైన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నారు.జనవరి మూడో తేదిన రీజనల్ స్థాయి రెవిన్యూ అధికారుల సమావేశం ఒంగోలులో జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,రెవిన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్‌పిసోడియా హాజరవుతారన్నారు. స్వామిత్వ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.నిషేధిత భూముల జాబితా పున:పరిశీలన ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలన్నారు.రెవిన్యూ సదస్సులో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ వీక్షణ సమావేశంలో ఆర్డీవోలు పి గ్లోరియా,చంద్రశేఖర్, రామలక్ష్మి,అనుబంధ శాఖల జిల్లా అధికారులు మండల తాహశీల్దార్ తదితరలు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి : పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం పట్టణంలో హెల్మెట్ ధరించటంపై డిఎస్పీ కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేకర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా నడిపేవారి పై చర్యలు తీసుకుంటామన్నారు. త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై, మైనర్లు వాహనాలు




నడిపిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువుగా తలకు గాయాలు అయి చనిపోవటం జరుగుతుందన్నారు. ఇటువంటి సమయాలలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలు భవిష్యత్‌లో పోలీస్‌శాఖ కొనసాగిస్తుందని ఎస్పీ కె శ్రీనివాసరావులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ కె నాగేశ్వరరావుతో పాటు సిఐలు విజయ్‌చరణ్,సిహెచ్ లోకనాథం, టూటౌన్, రూరల్ పోలీస్ స్టేషన్‌ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు ప్రతి ఒక్కరూ పాటించాలి : ఎమ్మెల్యే డా చదలవాడ

**నరసరావుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఇంధన పొదుపు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు



కార్యక్రమాన్ని స్థానిక జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ ప్రత్తిపాటి విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.అరవిందబాబుతో పాటు రాష్ట్ర గ్రంథలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావులు, రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుతో పాటు స్టార్ రేటింగ్ ఉన్న గృహోపకరణాలు వినియోగించలన్నారు. సోలర్‌వాడకం పెరిగి విద్యుత్ తక్కువుగా వినియోగించే అలవాటు రావాలన్నారు. ఈ నెల 14 నుండి ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు 20వరకు నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. డిఈ ప్రసాదరావు మాట్లాడుతూ సోలార్ వినియోగం పెంచే విధంగా తమ విద్యుత్‌శాఖ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈలు రాంబాబు, పి ఆనందరావు కృష్ణ, నాగ సురేంద్రబాబు, ఏఏఓటి వెంకటేశ్వరరావు. రాష్ట్ర విద్యుత్ జెఏసి నాయకులు ఆర్ బంగారయ్యలు పాల్గొన్నారు.

## చందోలు పోలీసు స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్ఐలు

**పిట్టలవానిపాలెం,డిసెంబర్20,ప్రభాతవార్త :** చందోలు పోలీస్ స్టేషన్‌లో నూతన ఏఎస్ఐలుగా బి రమాయ్య,డేవిడ్‌లు శుక్రవారం నాడు భాద్యతలు చేపట్టారు.గతంలో వీరు చందోలు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా డేవిడ్,చుండూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పి రామయ్య పని చేస్తూ పదోన్నతలు ద్వారా ఏఎస్ఐలుగా పదోన్నతలు పొంది చందోలు పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టారు.వీరికి చందోలు ఎస్ఐ ఆర్ స్వామి శ్రీనివాస్ పోలీసు సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## అర్జీలను సానుకూలంగా పరిష్కరించాలి

**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారి నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కొరకు వ్యయ,ప్రయాసలతో ఆర్థిక ఇబ్బందులతో ఎంతో దూరం నుంచి వచ్చారన్నారు.వీరి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని ఆయన అన్నారు.అర్హత ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కృషి చేయాలన్నారు.వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఫిర్యాదులు పునరావృతమైతే అధికారులను ఉపేక్షించేదిలేదన్నారు.జనవరి నెల మొదటి వారంలో లక్ష గృహప్రవేశాల కార్యక్రమం సందర్భంగా గృహాల యొక్క ప్రగతిపై మండల ప్రత్యేక అధికారులను మరియు మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆరా తీశారు.గడువులోపు పూర్తి లక్ష్యాలను సాధించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,రెవిన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమోతువారిపాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సుకు మిశ్రమ స్పందన సంతృప్తికరం

**కర్లపాలెం,డిసెంబర్20,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన రెవిన్యూ సదస్సులో తాహశీల్దార్ సుందరమ్మ మరియు మండల అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావులతో కలిసి పాల్గొన్న ఆ సెగ్మెంట్ ఎంపిటిసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు.ఈ సందర్భంగా ఎంపిటిసి తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సుకు ప్రజల నుండి మిశ్రమ



స్పందన లభించటం శుభ సూచికం అని తెలియజేశారు.పలు రకాల సమస్యల పై తాహశీల్దార్ సుందర్మ మరియు ఎంపిడివో శ్రీనివాసరావులు గ్రామ ప్రజలకు వివరణ ఇచ్చారు.కొంత మంది గ్రామస్తులు వినతి పత్రాలను సమర్పించారు.రెవిన్యూ సదస్సులో భూ సంబంధిత సమస్యలపై వచ్చిన వినతి పత్రాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తాహశీల్దార్ సుందరమ్మను ఎంపిటిసి తాంద్ర కోరారు.అంతిమంగా తాహశీల్దార్ సుందరమ్మ మరియు ఎంపిడిఓ శ్రీనివాసరావులతో పాటు గ్రామ రెవిన్యూ సదస్సుకు విచ్చేసిన ప్రతి ఉద్యోగికి ఎంపిటిసీ తాంద్ర ధన్యవాదములు తెలియజేశారు.కార్యక్రమంలో సెక్రటరీ పి వెంకటేశ్వర రావు,గ్రామ రెవినూనయ అధికారి విజయ్ కుమార్,గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టిడిపి ఇంఛార్జి మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనిసరావు,బీసాబత్తుని గోపి,సాయని రాంబాబు,సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ భార్గవి హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కర్లపాలెం,డిసెంబర్20,ప్రభాతవార్త :** క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని కర్లపాలెం శాఖ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కె రత్న జ్యోతి అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ భార్గవి హైస్కూల్ నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.సెమీ క్రిస్మస్ వేడుకలలో రెవరెండ్ పాస్టర్ మోపర్తి జాన్ చిన్నారులకు క్రీస్తు పుట్టుక ను జీవిత చరిత్రను గురించి వివరించారు.ఇండియన్ బ్యాంక్ మేనేజర్



రత్నజ్యోతి మాట్లాడుతూ ఏసుక్రీసునత చూపినప్రేమ,దయ,కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు.అనంతరం మోపర్తి జాన్ ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు.సెమీ క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్,ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రముఖ వ్యాపారవేత్త కామరాజు గడ్డ రమేష్,మందపాటి పరమానంద కుమార్,ఉపాధ్యాని ఉపాధ్యాయులు దివ్య,ప్రేమావతి,రిజ్యానా,కుమారి, లతా,సాహితీ,నవీన్, నాగమ్మ,సుందరమ్మ,బేబి తదితరులు పాల్గొన్నారు.

## ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తగిన జాగత్రలు తీసుకోవాలి

### -మండల వైద్యాధికారి అనురుధ్

కొల్లిపర,డిసెంబరు 20 ప్రభాతవార్త: ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ..షుగర్ ఉన్నవారు ఎప్పటికప్పుడు జాగత్రలు తీసుకుంటూ ఉండాలని మండల వైద్యాధికారి అనురుధ్ అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని శిరిపురంలో వైద్యాధికారులు పామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు.



.సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా అనురుధ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్యాంపులను సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ రమ్య,ఎఎన్ఎమ్ ఆషాజ్యోతి,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### -ఎంఈవో సాల్మన్‌రాజు


**కొల్లిపర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ..విద్యార్థుల యొక్క పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఎంఈవో సాల్మన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూమలూరు, కొల్లివర ప్రాధమిక పాఠశాలలను ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు..హాజరు పట్టీలు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు..సలహాలు




ఇచ్చారు.ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు.

## కెఎల్‌యులో వికసిత్ భారత్ పై శిక్షణా తరగతులు

**తాడేపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని కెఎల్ బిజినెస్‌స్కూల్ ఆధ్వర్యంలో అఖిల భారత సాంకేతిక మండలి వారి సహకారంతో కంపెనీలు, జాతీయ లక్ష్యాలు వికసిత్ భారత్ నిర్మాణంలో సామాజిక బాద్యతలు అనే అంశంపై ఆన్‌లైన్ ద్వారా శిక్షనా



తరగతులు నిర్వహించారు.ఎంహెచ్ఎన్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు.వికసిత్ భారత్ నిర్మాణంలో కంపెనీలు సామాజిక బాద్యతగా వ్యవహరించాలని కంపెనీ యాజమాన్యాలకు సూచించారు.బిబిఏ విభాగాధిపతి డాక్టర్ పి.వెంటేశ్వరరావు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు వికసిత్ భారత్ నిర్మాణంలో తమవంతు కర్తవ్యాలను నిర్వర్తించాలని ఉదో భదించారు.కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రొఫెసర్ విసి లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,ఆర్అర్‌డి డీన్‌డాక్టర్ బిటిపి సుధాకర్,ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ కె.హేమదివ్య,కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శాంతకుమారి,నైజీరియాకు చెందిన ప్రొపెసర్ అజిత్‌కుమార్ లతోపాటు పలువురు విదేశాలకు చెందిన పలు యూనివర్సిటీల ఆచార్యులు పాల్గొన్నారు.

## ఉండవల్లిలో ఉచిత వైద్యశిబరం

**తాడేపల్లి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** ఉండవల్లిలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన మాదల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్.ఉచిత వైద్యశిబిరంలోపాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత యకుమార్ యాదవ్.ఈ సందర్భంగా మంత్రి సత్యకుయార్ యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ స్పూర్తితో మెడికల్ క్యాంపు ఏరా ్పటు చేయడం జరిగిందన్నారు. అధునాతనమైన పనిముట్లతో ప్రజలకి ఉచిత వైద్యం అందిస్తున్న మాదల గోవర్ధన్‌రావు చారిటబుల్ ట్రస్ట్ కి అభినందనలు తెలిపారు.ప్రతి పేద వాడికి నాణ్యమైన వైద్యం అందించాలని చంద్రబాబు పూనుకున్నారు.ఇప్పటి



వరకు 30లక్షల మందికి పైగా క్యాన్సర్ టెస్ట్ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా గుండె జబ్బులు ఉన్నవారికి గోల్డెన్ అవర్‌లోగా రూ.45వేల విలువచేసే ఇంజక్షన్ ఉచితంగా చేస్తున్నామన్నారు.ఇప్పటివరకు వైద్యం మీద రూ.19వేల కోట్లు వెచ్చించారన్నారు.కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,కాటూరి మెడికల్ కాలేజీ డీన్ వర ప్రసాద్,జిల్లా నియోజకవర్గ మండల స్థాయి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలి

**రొంపిచర్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** దళితులకు సంవత్సరంలో అతిపెద్ద పర్వదినం క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంతక్షణమే నిత్యవసర సరుకులు క్రిస్మస్ కానుకగా అందించాలని ఎస్‌సి సంఘాల నాయకులు పంగులూరి విజయకుమార్ డిమాండ్ చేసారు.శుక్రవారం స్థానిక కార్యాలయంలో డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మార్కెటింగ్ కమిటి మెంబర్ విజయకుమార్ విలేకరులతో మాట్లాడారు.గత ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించిందన్నారు. పండుగాకు అవసరమైన పంచదార, సేమ్యా, బెల్లం, జీడిపప్పు వంటివి రేషన్‌షాపుల ద్వారా ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు స్పందించి నిత్యవసరాలను దళితులకు పండుగా జరుపుకునేసంతోషాన్ని ఇవ్వాలని నాయకులు పంగులూరి విజయకుమార్ కోరారు.

## పెద్ద తురకపాలెం గ్రామంలో ఎంవిరెడ్డి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**రొంపిచర్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని పెద్ద తురకపాలెం గ్రామంలో శుక్రవారం ఎంవి రెడ్డి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఎం వివేకానందరెడ్డి, డైరెక్టర్ సృజనాల పర్యవేక్షణలో గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణులు దిలీప్, డిఓఏ సుమంత్ వారి సిబ్బంది హాజరైన వారికి వైద్య సేవలందించారు. శిబిరంలో మొత్తం136మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 12మందికి శుక్లముల, మరో 16మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. తమ వైద్యశాలలో శస్త్ర చికిత్సలకు సంబంధించి నగదు రహిత పద్ధతిలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలు, ఆరోగ్యశ్రీలో నిర్వహిస్తామనిఛైర్మన్ డాక్టర్ ఎం వివేకానందరెడ్డి , డైరెక్టర్ సృజనాలు తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

**గుంటూరు విద్య,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** భారత రాజా ్యంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పై రాజా ్యంగ పదవులు నిర్వహిస్తున్న కొందరు సాక్షాత్తు పార ్లమెంట్‌లో నే అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని స్వరా ్ణంధ్ర ఎమ్మార్పి ్రఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు.శుక్రవారం పార్టీ నగర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏసుబాబుమాదిగ మాట్లాడారు.దళితులకు ఆరాద్య దైవం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అని అలాంటి ఎమహోన్నత వ్యక్తిపై ఏకంగా పార్లమెంట్‌లో నే రాజ్యాంగ పరమైన పదవులు అధిరోహించిన ప్రముకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబ అంటూ ప్రశ్నించారు.భారతదేశం స్వాతంత్ర్యంపొంది 75సంవత్సరాలు పూర్తయినప్పటికీ బడుగు బలహీన దళిత పిడిత జనులకు సామాజిక,సాంఘీక,ఆర్థిక రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాది అవకాశలు అంతంతమాత్రంగానే ఉన్నాయని విమరి ్శంచారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పై పార్లమెంట్‌లో కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యల వీడియో ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్దస్థాయిలో వైరల్ అయిన విషయాన్ని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.లౌకిక భారతదేశంలో అందరికి సమాన అవకాశాలు ఉన్నాయని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.

## సుమేధలో క్రిస్మస్ వేడుకలు

**గుంటూరు విద్య,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** స్ా ్థనిక ఏన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో సెమీక్రిస మ్‌స్ వేడుకలు ఘనంగా జరిగాయి.కార ్యక్రమంలో చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలో అలరించారు.ఆదరణకర్త మినిస్ట్రీస్ ఫౌండర్‌సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి క్రీస్తు జననం,క్రిస్మస్ ప్రాముఖ ్యతను వివరించి




ప్రార్ధనలుచేశారు.స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సకల జీవ మానవాళికి శాంతి సమాధానం క్షమ,ప్రేమను పంచడానికి క్రీస్తు జననం జరిగిందని వివరించారు.విద్యార్థులు క్రీస్తు జనన నృత్య రూపకాన్ని పాటలతో అలరించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నేర సమీక్ష నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ కె శ్రీనివాసరావు నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులనుద్దేశించి వారు మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలన్నారు. మహిళలు, బాలికాలు, చిన్నారుల ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు. వారికి సంబంధించిన కేసులలో తప్పనిసరిగా మహిళ పోలీస్‌లు ఉండాలన్నారు. ఫోక్సో కేసులు, మహిళలపై జరిగే నేరాలు, ప్రాపర్టీ,




మిస్సింగ్ కేసులు దర్యాప్తు త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేగ నియంత్రకాలు, సైన్ బోర్డులు, స్టాప్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగా ప్రదేశాలలో మద్యం సేవించే వారిని కట్టడి చేయాలని ఎస్‌పి కె శ్రీనివాసరావు సూచించారు.సమీక్ష కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జె.వి సంతోష్, లక్ష్మిపతి, వి.సత్తిరాజులతో పాటు డిఎస్పీలు కె నాగేశ్వరరావు, ఎం హనుమంతురావు, జగదీష్. సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి : ఎమ్మెల్యే చదలవాడ

రొంపిచర్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త : క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.శుక్రవారం పట్టణంలోని పెద్ద చెరువులో గోదా రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మితాయిలు పంచి పెట్టారు. అనంతరం క్రిస్‌మస్ శుభకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. హాజరైన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు సమాజంలో ప్రేమ, శాంతి, స్నేహం వంటి




వాటిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. సండే స్కూల్ విద్యార్దులు చేసిన నృత్యాలను వారు అభినందించారు. కార్యక్రమంలో మత పెద్దలు సైలేష్‌కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనన్య హాసిటల్ ఆధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, సురేష్, కర్నాటి కృష్ణమూర్తి, బాదుగున్నల శ్రీను, జి రవికుమార్, వంకయలపాటి రవి, సిపిఐ నాయకులు కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి స్థాయి పోటీలలో విక్టరీ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**నకరికల్లు, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పట్టణంలోని విక్టరీ కళాశాల మైదనంలో రెండు



రోజుల పాటు నిర్వహించిన ఏఎన్‌యు అంతర్ కళాశాలల మహిళల ఖో-ఖో పోటీలలో తమ విద్యార్థినులు మంచి ప్రతిభ చూపారని యాజమాన్యం తెలిపింది. శుక్రవారం కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావులు వివరాలు తెలిపారు. తమ విద్యార్దులు పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడాలకు ప్రాధ్యానత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం జట్టుకు తమ కళాశాల నుండి పి లక్ష్మితిరుపతమ్మ, పి మానస, కె మంగమ్మ, ఎంపిక కావటం జరిగిందన్నారు. ఈనెల 28 నుండి 31 వరకు కేరళలో దక్షిణ భారత విశ్వవిద్యాలయ జరిగే పోటీలలో తమ విద్యార్దినులు యూనివర్శిటి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వారు వివరించారు. అభినందన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావులతో పాటు ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పిడి ఎన్ .కృష్ణంరాజు పాల్గొన్నారు.

## కె-రిడ్జ్ పాఠశాలలో ఆస్ట్రో విజన్ స్పేస్ ప్రొగ్రామ్

**నకరికల్లు, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** స్థానిక అంతర్జాతీయ కె-రిడ్జ్ పాఠశాలలో ఆస్ట్రో విజన్ స్పేస్ ప్రొగ్రామ్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నబాస్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఆస్ట్రో విజన్ స్పేస్ ప్రొగ్రామ్‌లో చిన్నారులకు ఆకాశం,



గ్రహాలు, నక్షత్రాలుతో పాటుఅంతరిక్షం గురించి అద్భుతమైన అనుభావాన్ని అందించటం జరిగిందన్నారు. చిన్నారులకు విజ్ఞానాన్ని, ఆశక్తిని పెంపొందించామన్నారు.అదే విధంగా సుదూర గ్రహాలు, నక్షత్రాలు అంతరిక్ష ప్రయోగాలు ఆకాశంలోని ఇతర ముఖ్యమైన అంశాల గురించి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, కో-అర్డినేటర్ పి హేమంతో పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు పై ఎస్ఎస్‌అండ్ఎన్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

**రొంపిచర్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీని శుక్రవారం ఎస్ఎస్‌అండ్ఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రొగ్రామ్ ఆఫీసర్లు నిర్వహించారు. టివి శంకర్‌రెడ్డి, డా.సరళదేవి, ఆర్ వేణు మాధవ్, ఎన్.శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ర్యాలీని ప్రిన్సిపాల్ డా.సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస సాయి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలలో అనవసర విద్యుత్ వినియోగం తగ్గించాలన్నారు. డిసెంబర్14 నుండి 20వరకు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్‌ను దేశ వ్యాప్తంగా పాటిస్తారని తెలిపారు. శక్తి వృధాను తగ్గించాలని వారు సూచించారు. విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించే నినాదాలు, స్లోగన్స్ చేసారు. ప్లకార్డులను ప్రదర్శించారు.

## ఏసుక్రీస్తు యొక్క ప్రేమను,దయను అందరూ కలిగి ఉండాలి

**బాపట్ల,డిసెంబర్20,ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు యొక్క ప్రేమను,దయను అందరూ కలిగి ఉండాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ పి పద్మ అన్నారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవనంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,వెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏసుక్రీస్తు యొక్క ప్రేమను,దయను అందరూ కూడా కలిగి ఉండాలని ఒకరినొకరు ప్రేమించాలని ఆ పరిశుద్ధమైన దేవుని వైపు చూడాలని అన్నారు.ఈ కార్యక్ర మానికి దైవజనులు ఆనంద్ పాల్ క్రిస్మస్ సందేశాన్ని యేసుపుట్టుక గురించి వివరించా రు.సెమిక్రిస్మస్ సందర్భం గా కేక్ కటింగ్, వాగ్దానాలు, క్యాలెండర్



మొదలైన వాటిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిపిఎంయు సిబ్బంది,అందరూ ఏపిఎంలు అందరూ సిసిలు,అందరూ మండల సమైక్య అధ్యక్షులు,అందరూ అకౌంటెంట్లు,కాల్ సెంటర్ సిబ్బంది మొదలైనటువంటి వారందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

21-12Pg5.qxd:21-12Pg5.qxd 01/01/01 8:27 AM Page 1



# దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలు

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన



**పూణె, డిసెంబరు 20:** దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలపై రాష్ట్రీయస వ్యయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఆయోధ్య రామ్మందిరం నిర్మాణం తర్వాత కొందరు ప్రత్యేక వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా చెలామణి అవుతున్నట్లు భావిస్తున్నారని చురకలు వేసారు. ఇండియా విశ్వగురు అన్న థీమ్‌తో జరిగిన సదస్సులో కీలక ప్రసంగం చేస్తూ సమ్మిళిత సమాజంగా దేశం కొనసాగాలని, ప్రపంచం ఒక సమ్మిళిత సమాజంగాను, సామరస్య వాతావరణంలోను కొనసాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ తన ప్రసంగంలో క్రిస్మస్‌ను కూడా ప్రస్తావించారు. రామకృష్ణ మిషన్‌లో కూడా క్రిస్మస్‌ను వేడుకగా జరుపుతారని, హిందువులం కావడం వల్లనే సర్వమత సమానత్వంతో మనం ఈ పండుగలు జరుపుతామని భగవత్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా సామరస్య వాతావరణంలో మనం జీవిస్తున్నామని, ప్రపంచానికి ఇదే సందేశం మనం పంపించగలిగితే భారత్ ఒక మోడల్‌గా మారుతుందన్నారు. రామమందిరం నిర్మాణం తర్వాత కొందరు వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా మారగలమని భావిస్తున్నారని, ఇలాంటి మరికొన్ని వివాదాలనే ఇపుడు తెరపైకి తెస్తున్నారన్నారు. హిందువులకు ఉన్న ప్రగాఢ విశ్వాసం కోసం రామమందిరాలు నిర్మించామని మోహన్ భగవత్ పునరుద్ఘాటించారు. ప్రతిరోజూ ఒక కొత్త వివాదం తెరపైకి వస్తోందని, ఇలాంటివాటిని మనం ఎలా అనుమతించగలమని, ఇకపై ఎంత మాత్రం కొనసాగకూడదని, భారతప్రజానీకం సర్వమత సమానత్వంతో జీవిస్తామన్న భావన పెంపొందాలన్నారు. ఇటీవలికాలంలో అనేక చోట్లనుంచి మసీదులు సర్వేచాలయని, మసీదుల కింద దేవాలయాలున్నాయన్న వాదనలతో కోర్టులకు న్యాయం కోసం దాఖలవుతున్న పిటిషన్లను కూడా ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రస్తావించారు. బయటినుంచి వచ్చిన కొన్ని గ్రూపులు వారి పాతకాలం బూజుపట్టిన విధానాలు కొనసాగించాలని కోరుకుంటున్నాయని ఇది ఎంతమాత్రం కొనసాగకూడదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం ప్రకారం దేశం నడుస్తుందని ఈక్రమంలో ప్రజలు తమ ప్రతినిధులను ఎంపికచేసుకుంటారన్నారు. ఆధిపత్యం నియంతృత్వధోరణుల కాలం చెల్లిందని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ ఇలాంటి విధానాలతోనే వెళ్లిపోయారన్నారు. గోవధ నిషేధాన్ని ఆనాటి బహదూర్‌షా జఫర్ అమలు చేసినా ఔరంగజేబు కొనసాగించారన్నారు. మైనార్టీలు, మెజార్టీలు సమస్య కాదని అందరూ ఒకటేనని అన్నారు. ఈదేశంలో ఎవరికి నచ్చినవారు వారి దేవుళ్లను కొలుస్తారని, ఆరాధించుకోవచ్చని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కొనసాగించాలని సూచించారు.



## ప్రధాని మోడీతో మంచి స్నేహానుబంధం

### రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, డిసెంబరు 20:** భారత ప్రధాని నరేంద్ర మోడీతో తనకు మంచి అనుబంధం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ప్రపంచ నేతల్లో తనకున్న స్నేహితుల్లో ఆయనొకరని తెలిపారు. వార్షిక విలేకరుల సమావేశంలో భాగంగా అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ప్రపంచనేతలోలన ఎవరితో నాలుగు మాటలు పంచుకుంటూ కప్ టీ షేర్ చేసుకోవాలనుకుంటున్నారని పుతిన్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ తన మిత్రుల పేర్లు తెలియజేశారు. 'జర్మనీ మాజీ ఛాన్సలర్ హెల్ముట్ కోల్ , ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జాక్వెస్ చిరాక్, ఇటలీమాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీతో నాకు మంచి అనుబంధం ఉంది. అలాగే ఆసియాలో భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నాకు మిత్రులు' అని వెల్లడించారు. బ్రిక్స్ గ్రూప్ గురించి పశ్చిమదేశాలు వ్యక్తం చేస్తోన్న ఆందోళనను ఉద్దేశించి ఓ సందర్భంలో భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యను పుతిన్ ప్రస్తావించారు. 'బ్రిక్స్ పశ్చిమదేశాలను వ్యతిరేకించే గ్రూప్ కాదు. అలా అని వాళ్ల గ్రూప్ కూడా కాదు. అది మంచి వ్యాఖ్య. అది ఏ దేశానికి వ్యతిరేకంగా పనిచేయడం లేదు. సభ్యదేశాల ప్రయోజనం కోసం మాత్రమే పనిచేస్తోంది'అనిపుతిన్ అన్నారు. ఆ గ్రూప్‌లో బ్రెజిల్, చైనా, దక్షిణాఫ్రికా, రష్యా, ఇండియా సభ్యదేశాలు. పుతిన్ సందర్భం వచ్చినప్పుడల్లా ప్రధాని మోడీతో ఉన్న స్నేహం, భారత్ అనుసరిస్తోన్న విధానాలను ప్రశంసిస్తుంటారు. ఈ యేడాది రెండుసార్లు మోడీ రష్యాకు వెళ్లారు. ఈ అక్టోబరులో బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న ఆయన దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే భారత్ పంపిన ఆహ్వానం మేరకు పుతిన్ కూడా త్వరలో మన దేశంలో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి 2025 ప్రారంభంలో తేదీలు ఖరారు చేస్తామని క్రెమ్లిన్ వెల్లడించింది. ప్రతియేటా ఒకసారి సమావేశం కావాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారని, ఇందులో భాగంగా ఈసారి పుతిన్ భారత్‌కు రానున్నారని తెలిపింది.

# రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

**కీవ్, డిసెంబరు 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్షిక విలేకరుల సమావేశం ముగిసిన 24 గంటల్లోనే ఉక్రెయిన్‌పై భారీగా క్షిపణి, సైబర్ దాడులు జరిగాయి. ముఖ్యంగా కీవ్ ఆధీనంలోని ప్రభుత్వ రిజిస్ట్రీలనే హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ డిప్యూటీ ప్రధాని ఓలాహ్ స్టెఫలిష్నా వెల్లడించారు. ఈ దాడుల కారణంగా చాలా సేవలను నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. ఈ రిజిస్ట్రీల్లో ప్రజల జనన మరణాలు, పెళ్లిళ్లు, ఆస్తులకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. 'ఇటీవల కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో బయటి నుంచి సైబర్ దాడి జరిగింది. దీంతో జస్టిస్ శాఖ ఆధీనంలోని ఏకీకృత రిజిస్ట్రీలను మూసివేసి.. సేవలను సస్పెండ్ చేశాం. వీటిని పునరుద్ధరించడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఆయా కార్యాలయాల్లో మాత్రం ఈ సేవలు అందుతాయి. దేశాన్ని ఇబ్బంది పెట్టడానికే రష్యా ఇలా చేసింది' అని స్టెఫలిష్నా పేర్కొన్నారు.



**అమెరికా క్షిపణులు ప్రయోగించినందుకు ప్రతీకారం : రష్యా:** జెలెన్స్కీ సొంత ఊరు క్రైవీరిహ్‌పై మాస్కో గురిపెట్టింది. ఇక్కడి రెండంతస్తుల భవనంపై క్షిపణి దాడి చేసింది. అదే సమయంలో రాజధాని కీవ్‌పై మరోదాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ బుధవారం కీవ్ దళాలు చేసిన దాడికి ఇది ప్రతిస్పందన అని పేర్కొంది. అమెరికా తయారీ ఎటిఎసిఎం క్షిపణులు ఆరు, బ్రిటన్ తయారీ స్ట్రామ్ షాడో మిసైల్స్ నాలుగు రోస్టోవ్ ప్రాంతంపై ప్రయోగించినట్లు వెల్లడించింది. దీనికి ప్రతిగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది.

**దౌత్య ఆస్తుల వాపస్‌కు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంపన అధికారం చేపట్టగానే తమ దౌత్య భవనాలను తిరిగి ఇచ్చేలా ఒత్తిడి తెచ్చేందుకు రష్యా సిద్ధమవుతోందని ఆ దేశ డిప్యూటీ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో పలు ఆస్తులను వాషింగ్టన్ స్వాధీనం చేసుకుంది.

ముఖ్యంగా 2016 ట్రంప్ ఎన్నిక వేళ రష్యా జోక్యం ఉందన్న ఆరోపణలపై పలు భవనాలను అమెరికా స్వాధీనం చేసు కుంది. న్యూయార్క్, మేరీల్యాండ్‌లోని దౌత్య వేత్తల విడిది ఇళ్లు వంటివి వీటిల్లో ఉన్నాయి. శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్ దౌత్య భవనాలు కూడా అమెరికా స్వాధీనం చేసుకుంది.

## సంభాల్ ఎంపిపై రూ.1.91కోట్ల విద్యుత్ జరిమానా

### తండ్రి పైనా మరో కేసు నమోదు



**సంభాల్, డిసెంబరు 20:** యుపిలోని సంభాల్ విద్యుత్‌శాఖ అధికారులు లోక్‌సభ ఎంపి జియా ఉర్ రెహమాన్‌పై 1.91 కోట్ల జరిమానా విధించారు. అంతేకాకుండా ఆయన నివాసానికి విద్యుత్‌కనెక్షన్‌ను కూడా కట్‌చేసారు. అక్రమంగా చట్టవిరుద్ధంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. ముందురోజే సమాజ్‌వాది ఎంపిపై విద్యుత్‌చట్టం 135 పరిధిలో ఆయనపై కేసు నమోదుచేసారు. ఆయన తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్‌పైనా విద్యుత్ అధికారులు కేసులు నమోదు చేసారు. దీపాసారాయ్ ప్రాంతంలో ఆయన నివాసంలో విద్యుత్ అధికారులు తనిఖీలు చేస్తుండగా వారిని బెదిరించారని కేసులు నమోదయ్యాయి. సంభాల్‌లో శుక్రవారం కూడా విద్యుత్ తనిఖీలు కొనసాగాయి. ఎంపిపై ప్రత్యేకించి 1.91 కోట్లు జరిమానా విధించారు. ఆయన నివాసానికి విద్యుత్ కనెక్షన్‌ను కూడా కట్ చేసినట్లు సంభాల్ ఎస్ఇ వినోద్‌కుమార్ తెలిపారు. మీటర్‌ను బైపాస్‌చేసి విద్యుత్ వినియోగిస్తున్నారని తనిఖీల్లో ఈ విషయం బయట పడిందన్నారు. సంభాల్ మసీదు సర్వే ఉద్రిక్తతలపరంగా పోలీసులు నమోదు చేసిన కేసుల్లో జియావుర్ రహమాన్‌పైనా కూడా ఒక కేసు ఉంది. కోట్‌గర్వి ప్రాంంలో జమా మసీదును సర్వేచేస్తున్న సమయంలో చెలరేగిన హింసకు సంబంధించి ఈ కేసులు నమోదయ్యాయి. ఆనాటి ఘర్షణల్లో నలుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. సంభాల్ ఎస్పీ కృష్ణకుమార్ బిష్ణోయ్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ శాఖకు చెందిన సంతోష్ త్రిపాఠిని ఈప్రాంతంలో విద్యుత్ తనిఖీలు చేయాలని ఆదేశించారని, ఎంపి నివాసం తనిఖీ సమయంలో రెహమాన్ తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్ ఇంజనీర్లు అజయ్‌కుమార్ శర్మ, వికె గంగాల్‌లను దూషించారని, విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. ఈ సంఘటన మొత్తం విడియో రికార్డింగ్ జరిగిందని తెలిపారు. నఖాసా పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసారు. బార్క్‌తోపాటు మరో ఇద్దరు వాసిమ్, సల్మాన్‌లపై కేసులు నమోదయ్యాయి. రెండు రోజుల తర్వాత ఎంపి నివాసంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేసారు. గడచిన ఆరునెలల్లో మీటర్లు జీరో యూనిట్ వినియోగాన్ని చూపిస్తున్నట్లు అనుమానం రావడంతో వాటిపై తనిఖీలు చేసారన్నారు. 16.48 కిలోవాట్ లోడ్ ఉన్నట్లు గుర్తించారు. రెండు మీటర్లను ల్యాబ్‌కు పంపించామని, ఎంఆర్ఐ పరీక్షలో ఈ మీటర్లను ట్యాంపరింగ్ చేసారన్నారు. తనిఖీల్లో తమను ఎంపి తండ్రి బెదిరించారని అన్నారు.

# యుద్ధకాలంనాటి సమస్యలన్నీ పరిష్కరించండి



## పాక్ ప్రధాని షరీఫ్‌తో బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ యూనస్

**కైరో, డిసెంబరు 20:** పాకిస్తాన్‌తో తమ దేశానికి ఉన్న 1971నాటి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు స్పష్టం చేసారు. ఒకప్పుడు ఒకే దేశంగా ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు 1971యుద్ధంతో బంగ్లా ప్రత్యేక దేశంగా విడిపోయింది. అప్పటినుంచి భారత్‌తో సత్సంబంధాలు నెరపుతున్న బంగ్లాదేశ్ హటాత్తుగా విద్యార్థి రిజర్వేషన్ల ఉద్యమంతో ఇపుడు హసీనా ప్రభుత్వాన్ని గద్దెదించి పాకిస్తాన్‌కు చేరువ అయ్యేందుకు తహతహలాడుతోంది. ఈక్రమంలోనే పాక్ ప్రధానితో భేటీ అయిన యూనస్ ఆనాటినుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. బంగ్లాదేశ్ ఇపుడు భారత్‌తో సంబంధాలను కొనసాగించలేని స్థితిలో ఉంది. గత ఏడాది ఆగస్టులో కొనసాగిన విద్యార్థి విప్లవం హసీనాను గద్దెదించడం,ఆ పై ఎక్కడో ఆశ్రయం పొందుతున్న యూనస్‌కు బాధ్యతలు అప్పగించడం వంటివి జరిగిన సంగతి తెలిసిందే ఈజిప్టులో జరిగిన ఒక సదస్సులో పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో యూనస్ భేటీ అయ్యారు. 1971నాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈసమస్యలు పదేపదే మళ్లీ ఎదురవుతున్నాయని యూనస్ షరీఫ్‌కు చెప్పారు. మరింతముందుకు వెళ్లేందుకు వీలుగా ముందు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాక్ ప్రధాని షరీఫ్ కూడా యూనస్‌తో అత్యంత సామరస్యపూర్వకమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బహుపాక్షిక సహకారం మరింత పెంచుకోవాలన్న నిర్ణయంతో ఉన్నట్లు సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. వాణిజ్యం, క్రీడలు, సాంస్కృతిక బృందాలను పంపించుకోవడం వంటి వాటితో రెండువైపులా సంబంధాలు పెంచాలని భావిస్తున్నట్లు యూనస్ కార్యాలయం ప్రకటించింది. గత నెలలోనే మొట్టమొదటి కార్గోనౌక పాకిస్థాన్‌నుంచి బంగ్లాదేశ్‌కు విజయవంతంగా వెళ్లింది. చిట్టగాంగ్ ఓడరేవులో కంటైనర్లను అన్‌లోడ్ చేసింది. ఎనిమిదిముస్లింమెజార్టీ జనాభా ఉన్న దేశాలు డి-8 దేశాల కూటమిగా ఆవిర్భవించాయి. ఈ దేశాలమధ్య ఆర్థికపరస్పర సహకారం కోసం ఈకూటమి ప్రారంభం అయింది. సార్క్‌దేశాలతోకూడా తమ సంబంధాలను పునరుద్ధరించుకోవాలనుకుం టున్నట్లు యూనస్ తెలిపారు. పాకిస్థాన్ ఇం డియాలమధ్య పెద్ద ఎత్తున వాగ్వాదాల వల్లనే తమ సంబందాలు నిలిచిపోయాయయన్నారు. వెంటనే సార్క్ నేతలతో సమావేశం నిర్వహించాలని, కనీసం ఒక ఫోటో సెషన్‌గా జరిగినా అది శక్తివంతమైన సందేశం ప్రజల్లోకి వెళ్లినట్లవుతుందని యూనస్ అన్నారు.

# నా మనవడిని నాకు అప్పగించండి: సుప్రీంను ఆశ్రయించిన అతుల్ తల్లి





**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** తన ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ 40 పేజీల లేఖరాసి మరీ ఆత్మహత్యచేసుకున్న బెంగళూరు టెక్కీ తల్లి ఇపుడు తన మనవడికోసం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నాలుగేళ్ల తన మనవడి బాగోగులు తానే చూసుకుంటానని చెపుతూ అంజుమోడీ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేసింది. ఇప్పటికీ తన మనవడి ఆచూకీ తనకు తెలియనీయడంలేదని సుభాష్‌తో విడాకులు తీసుకున్న భార్య నికితా సింఘానియా కానీ ఆమె కుటుంబసభ్యులు కాని ఎవ్వరూ చెప్పడంలేదని ఆమె వాపోయింది. అయితే మాజీ భార్యతోపాటు అత్త బావమరిదిలను కూడా అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఫరీదాబాద్ బోర్డింగ్ స్కూలులో చేర్పించామని నికితా పోలీసులకు తెలిపింది. ఆమె మామ సుశీల్ సింఘానియావద్ద ఉన్నాడని చెప్పిన సింఘానియా వాస్తవం కాదని తేలింది. సుశీల్ ఈమె చెప్పిన వివరాలను తిరస్కరించారు. బాలుడి వివరాలు తనకు తెలియవని వివరించారు. జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ యుపి, హర్యానా, కర్ణాటక ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసి స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. వచ్చే జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. ఈకేసులో ఇప్పటికే అనేకమందిని అరెస్టు చేసారు. నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి నిషా సింఘానియా,సోదరుడు అనురాగ్ సింఘానియాలను ఈనెల 16వ తేదీ కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. స్యూసైడ్‌నోట్, విడియోలు ఆధారంగా వీరిని అరెస్టుచేసారు. వారు ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఇపుడు అతుల్ తల్లి అంజుమోడి దాఖలు చేసిన పిటిషన్ మేరకు సింఘానియా కుటుంబం బాలుడి వివరాలు తెలియకుండా చేస్తోందని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్ కూడా బాలుడు తమ కస్టడీలోనే ఉండాలని డిమాండ్ చేసారు. ఈలోపు నికిత కుటుంబం ముందస్తు బెయిల్‌కోసం చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. 69 ఏళ్ల తనకు ఆరోగ్యపరిస్థితి సక్రమంగా లేదని, తనపై ఆరోపణలు భూతద్దంలో పెద్దవిచేసి చూపిస్తున్నారని న్యాయవాది మనిష్ తివారి వాదించారు. జస్టిస్ అశుతోష్ శ్రీవాస్తవ సుశీల్ ముందస్తు బెయిల్ మంజూరుచేస్తూ కఠినమైన షరతులు విదించారు.

రూ.50 వేల పూచికత్తుతోపాటు పోలీస్ విచారణకు అందుబాటులో ఉండాలని, పాస్‌పోర్టునున అందచేయాలని ఆదేశించింది. సుభాష్ కుటుంబం తన వాదనల్లో నికితా ఆమె కుటుంబసభ్యులు తప్పుడు కేసులతో వేధించారని, సొమ్ములు దండుకున్నారని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్, సోదరుడు వికాస్ కుమార్‌లు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగేంతవరకూ తమ బిడ్డ అస్తికలను కూడా నిమజ్జనం చేయమని ప్రకటించారు. తమపై నమోదుచేసిన తప్పుడు కేసులన్నీ విత్‌డ్రా అయ్యేంతవరకూ తమకు న్యాయం జరగదని, మా పోరాటం కొనసాగుతుందని బికాస కుమార్ అన్నారు. ఇపుడు ఆబాలుడి భద్రతపై కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# రెండు ట్రక్కులు ఢీ: 11 మంది మృతి

## సుమారు 40 మందికిపైగా తీవ్ర గాయాలు

**జైపూర్, డిసెంబరు 20:** నగరంలోని ఒక పెట్రోలు పంపు బయట రెండు ట్రక్కులు ఢీకొన్న ప్రమాదంలో 11 మంది చనిపోగా మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. అజ్మీర్ రోడ్డులోని పెట్రోలు పంపువద్ద ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. సిఎన్‌జి ట్యాంకర్ పెట్రోలు పంపు వద్ద పార్క్ చేసి ఉండగా మరోట్రక్కు వచ్చిన ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఫైర్ అధికారుల వివ రాలప్రకారం 40 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారని, వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. ముందు మంటలను అదుపులోకి తెచ్చి పరిస్థితిని సాధారణ స్థితికి తెస్తున్నట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు. బాధితులందరినీ ఆసుపత్రులకు తరలించారు. 300 మీటర్ల పరిధిలో ఉన్న వాహనాలకు కూడా ఈ మంటలు వ్యాపించాయి. ఇవన్నీ కూడా పూర్తిగా కాలిపోయాయి. అనేకమంది డ్రైవర్లకు కూడా కాలిన గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో కొందరిపరిస్థితి విషమంగా ఉంది. ఎగిసిపడిన మంటలతోపాటు దట్టమైన నల్లటిపొగ ఆ ప్రాంతం మొత్తం చుట్టుముట్టింది. స్థానికుల కథనం ప్రకారం ఈ పేలుడు సుమారు పది కిలో మీటర్లవరకూ విస్తరించిందని వెనువెంటనే మరి కొన్ని పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించాయని, వీటిలో ఎక్కువ ఇంధన ట్రక్కులే ఉన్నట్లు తెలిపారు. కాగా ఢీకొన్న ట్రక్కుతోపాటు మిగిలిన ట్యాంకర్లలో కూడా రసాయనాలు నింపి ఉన్నట్లు ఎస్‌హెచ్ఒ మనిష్‌గుప్తా వెల్లడించారు. ఈ ప్రమాదంలో దగ్ధం అయిన వాహనాల సంఖ్య ఇప్పటికీ ఇదమిద్ధంగా తెలియడంలేదని భాంక్రోటా ఎస్‌హెచ్ఒ తెలిపారు. రాజస్థాన్‌ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ, ప్రధానిమోడీలు వెంటనే స్పందించారు. పిఎం తన సహాయనిధినుంచి రెండులక్షలరూపాయలు మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి 50 వేల వంతున పరిహారంప్రకటించారు. ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన ప్రధాని క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ప్రమాదంపట్ల సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఆసుపత్రుల్లోని బాధితులను పరామర్శించారు. స్థానిక యంత్రాంగం అత్యవసర సర్వీసులన్నింటినీ ఈ ప్రమాదం కోసమే వినియోగించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిస్థితిపై ఆరాతీసారు.



# అల్లుడిపై మామ యాసిడ్ దాడి



**థాణె, డిసెంబరు 20:** హనీమూన్‌కు ఎక్కడికి వెళ్లాలనే అంశంపై కొత్త అల్లుడితో గొడవ పడ్డ ఒక మామ తీవ్రస్థాయిలో స్పందించాడు. అల్లుడి ఇంటివద్ద కాపుకాచి యాసిడ్ దాడి చేసాడు. మహారాష్ట్రలోని ఠాణె జిల్లాలో జరిగిన ఈ ఘటనలో అల్లుడు ఆసుపత్రిలో చేరగా మామ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అసలేం జరిగిందంటే థాణె జిల్లా కల్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న జకీగులామ్‌ముర్తజా ఖోటాల్(65) ఇటీవల తన కుమార్తెను ఇబాద్ అతీక్ ఫాల్కే(29)కి ఇచ్చి వివాహం చేసాడు. హనీమూన్‌వెళ్లేవిషయమై మామా అల్లుళ్లమధ్య వివాదం రేగింది. కాశ్మీర్‌కు వెళతామని ఫాల్కే చెప్పగా వద్దు విదేశాల్లోని ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లాలని ఖోటాల్ సూచించాడు. ఈ విషయమై ఇద్దరిమధ్య మాటామాటా పెరిగింది. ఘర్షణ పెద్దదవుతుండటంతో ఇంట్లోవాళ్లు జోక్యం చేసుకున్నారు. దీనితో ఖోటాల్ తాత్కాలికంగా వెనక్కి తగ్గాడు. అయితే ఖోటాల్‌కు అల్లుడిపై కోపం మాత్రం తగ్గలేదు. సాయంత్రం యాసిడ్ ను సంపాదించి అల్లుడి ఇంటి దగ్గర కాపుకాచాడు. తన కారులో కూర్చుని అల్లుడు వచ్చే వరకూ ఎదురు చూసాడు. ఆఫీసునుంచి ఇంటికి చేరుకున్న ఫాల్కే రోడ్డుపక్కన తన స్కూటర్‌ను పార్క్‌చేసి ఇంట్లోకి వెళుతుండగా ఖోటాల్ సడెన్‌గా ఎదురువచ్చి యాసిడ్ చల్లిపారిపోయాడు. చుట్టు పక్కలవాళ్లు ఫాల్కేను ఆసుపత్రికి తర లించారు. ఈ ఘటనపై ఫాల్కే కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఖోటాల్ కోసం గాలిస్తున్నారు.

## క్రిప్టో కరెన్సీని దోచేస్తున్న ఉత్తర కొరియా హ్యాకర్లు

### సగానికి పైగా వీరే మాయం చేశారని వెల్లడించిన చైనాలసిస్ పరిశోధన గణాంకాలు



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 20:** ఉత్తర కొరియాకు చెందిన హ్యాకర్లు క్రిప్టో కరెన్సీని దోచేస్తున్నారు. ఈ యేడాది మొత్తం 2.2 బిలియన్ డాలర్లు క్రిప్టోలు దొంగతనానికి గురికాగా, వీటిల్లో సగానికి పైగా ఉత్తరకొరియాకు చెందినవారే మాయం చేసినట్లు చైనాలసిస్ అనే సంస్థ పరిశోధన గణాంకాలు చెబుతున్నాయి. ప్యాంగ్ యాంగ్‌కు చేరిన మొత్తం 1.3 బిలియన్ డాలర్లు ఉంటుందని ఇది పేర్కొంది. చాలామంది రిమోట్ ఐటి ఉద్యోగుల ముసుగులో క్రిప్టో, ఇతర టెక్నాలజీ సంస్థల్లోకి చొరబడుతున్నట్లు వెల్లడించింది. ఇక గతేడాదితో పోలిస్తే క్రిప్టోల చోరీ 21 శాతం వృద్ధి చెందింది. కానీ 2021,22 మధ్యకాలంలో జరిగిన చోరీలతో పోలిస్తే మాత్రం కొంత తక్కువగానే ఉంది. క్రిప్టో ప్లాట్‌ఫాంలపై వినియోగదారులు వాడే ప్రైవేటు కీలోని లోపాల కారణంగానే ఇది చోటు చేసుకుంది. ముఖ్యంగా కేంద్రీకృత ఎక్స్‌ఛేంజీలు భారీ మొత్తంలో నిధులను నిర్వహిస్తుండటంతో వీటిపై ప్రైవేట్ కీలు ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. ఈ యేడాది జపాన్‌లోని ఎక్స్‌ఛేంజీ బిఎంఎం బిట్‌కాయిన్‌లో జరిగిన 300 మిలియన్ డాలర్ల విలువైన హ్యాకింగ్ అతి తీవ్రమైంది. ఒక భారత్‌లోని మరో క్రిప్టో ఎక్స్‌ఛేంజీలో 253 మిలియన్ డాలర్ల విలువైన సొమ్మును దారి మళ్లించారు. ఉత్తరకొరియా ఈ రకమైన దొంగతనాలకు అడ్డాగా మారిందని అమెరికా ప్రభుత్వం పేర్కొంది. ఈ యేడాది అమెరికాలోని 14 మంది ఉత్తరకొరియా వాసులు అమెరికా కంపెనీల నుంచి నిధులను ప్యాంగ్ యాంగ్‌లో ఆయుధ కొనుగోళ్లకు మళ్లించినట్లు సెయింట్ లూయిస్ న్యాయ స్థానం తేల్చింది. ఈ క్రిప్టో స్కాంలకు సంబంధించి ఎవరైనా సమాచారం ఇస్తే 5 మిలియన్ డాలర్లు నజరానా ఇస్తానని అమెరికా ప్రభుత్వం ఇటీవలె ప్రకటించింది. ఓ వైపు అమెరికాలో ట్రంప్ రాకతో బిట్‌కాయిన్ ధర లక్ష డాలర్లు దాటేసిన ఈ నివేదిక ఆందోళనకరంగా మారింది. అమెరికాలో క్రిప్టో అనుకూల చట్టాలు వస్తాయని బలంగా ప్రచారం జరుగుతోంది. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజీ కమిషన్ చైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి.

## రాయ్‌గఢ్‌లో బస్సు ప్రమాదం: ఐదుగురు మృతి, 27 మందికి గాయాలు




**రాయ్‌గఢ్, డిసెంబరు 20:** మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ హైవేపై ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి బోల్తాపడటంతో ఐదుగురు స్పాట్‌లోనే చనిపోగా మరో 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటుబస్సు స్టీరింగ్ అదుపు తప్పడంతో ఒక్కసారిగా బస్సు బోల్తాపడింది. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. జాదవ్‌కుటుంబానికి చెందిన వారు పూణెలోనిలోహేగాంవ్ నుంచి మహద్‌లోని బిర్‌వాడికి పెళ్లికి వెళుతున్నారు. మృతులను సంగీతా జాదవ్, గౌరవ్ దరాడే, శిల్పా పవార్, వందనా జాదవ్, మరొక గుర్తుతెలీని పురుషుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రాయ్‌గడ్ ఎస్పీ సోమ్‌నాథ్ ఘార్గే మాట్లాడుతూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పర్పుల్‌ట్రావెల్స్ ప్రైవేటు బస్సు ఈ ప్రమాదానికి లోనయిందని, తమ్హిని ఘాట్ ప్రాంతంలో జరిగిన ఈప్రమాదంలో 27 మందికి గాయాలయ్యాయని వారిని మాన్‌గాంవ్ గ్రామీణ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసామని, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈప్రమాదంజరిగినట్లు భావిస్తున్నామని చెప్పారు.

# 1.14% మందికి ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటికి క్యాన్సర్ వ్యాధులను గుర్తించే సర్వే నిర్వహిస్తోంది. దాదాపు ప్రతి కుటుంబసభ్యుని స్క్రీనింగ్ టెస్ట్ చేస్తోంది. ఆధునీక పద్దతుల్లోను వ్యాధి నిర్ధారణ చర్యలు తీసుకుంది. ఒక వేళ వ్యాధిని గుర్తిస్తే వెంటనే చికిత్స చర్యలు చేనట్టింది. ఈ క్రమంలో క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో ఇప్పటివరకు 1.14% అనుమానిత కేసులు బయటపడ్డాయి. గత నెల 14 నుంచి ఈ నెల 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 30.27 లక్షల మందిని పరీక్షించగా వారిలో 34653 మందిలో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో 18 ఏళ్లు దాటిన వారు 4 కోట్ల మంది ఉన్నారు. వీరిలో మహిళలు 2 కోట్ల మంది. 18 ఏళ్లు దాటిన యువతులకు రొమ్ముక్యాన్సర్ స్వీయపరీక్షపై అవగాహన కల్పిస్తున్నారు. 30 ఏళ్లదాటిన మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. మలివిడత పరీక్షల్లో పీహెచ్‌సీ వైద్యులు క్యాన్సర్ కేసులను గుర్తిస్తారు. రాష్ట్రంలో ఏటా 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు, 40 వేల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇలా ఇంటింటి సర్వేతో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తున్న మొదటి రాష్ట్ర ఏపీనే కావడం గమనార్హం. జీవనశైలి వ్యాధుల సర్వే- 3 క్రింద ప్రతి ఒంటికీ ఏఎన్ఎం సీహెచ్ఓవలు వెళ్లి వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన ప్రశ్నావళి ద్వారా బీపీ, మధుమేహం, కిడ్నీ , టీబీ కుష్ఠు, ఇతర వ్యాధుల వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వేలో క్యాన్సర్ లక్షణాలు కలిగినవారిని ఇంటివద్దే పరీక్షిస్తున్నారు. అత్యధికంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వారా ఓరల్ బ్రెస్ట్ క్యాన్సర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ కేసులు ఆందోళన కలిగిస్తున్నందున 18 ఏళ్లు దాటిన మహిళల్లో ఓరల్ బ్రెస్ట్ సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఎలా గుర్తించాలన్న దానిపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. టార్చిలైట్ ద్వారా నోటి లోపల భాగాన్ని పరిశీలిస్తున్నారు. ఈ పరీక్షను పురుషులకూ చేస్తున్నారు. సేకరించిన వివరాల అధారంగా మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షను పీహెసీల్లో చేస్తున్నారు. రొమ్ము చర్మం రంగు మారిందా? రొమ్ముల పరిమాణంలో ఏవైనా తేడాలున్నాయి? కణితులు ఉన్నాయా? లేవా అని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండుసార్లుజీవనశైలి వ్యాధులపై సర్వే చేశారు. ఈసారి అదనంగా క్యాన్సర్ పరీక్షలను చేర్చారు.

వైద్యులకు విశాఖలోని హోమీబాబా క్యాన్సర్ నిపుణులు శిక్షణ ఇచ్చారు. వీరి దగ్గర శిక్షణ పొందినవారు మిగిలినవారికి శిక్షణ ఇచ్చారు. పట్టణాలు,గ్రామాల్లో కలిపి 15 వేల బృందాలు పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్నాయి. ఈ పరీక్షలు ఇంటికి వచ్చి చేస్తున్నందున ఎవ్వరు వ్యతిరేకించవద్దని స్క్రీనింగ్ చేయించుకోవాలని ప్రభుత్వం కోరుతుంది.

# జాతీయస్థాయిలో ప్రఖ్యాత శిఖర్ పురస్కార అవార్డు

## చైతన్య కార్తీక్‌కు ప్రదానం



జాతీయస్థాయిలో ప్రఖ్యాత శిఖర్ పురస్కార అవార్డును అందుకుంటున్న కార్తీక్ అమరనేని

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి::** దేశంలోనే ప్రఖ్యాత అడ్మిషన్స్ ఆరో సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి, ఎన్ఐటి సీట్ల సాధనలో ముందుండే ప్రఖ్యాత విద్యాసంస్థలకు ఇచ్చే ప్రైడ్ అవార్డుకు నందిగామ చైతన్య ఐఐటి అకాడమీ ఎంపికైంది. విజయవాడలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కార్తీక్ అమరనేని , శాంతి ప్రత్యూషలకు శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ గారి చేతుల మీదుగా అవార్డు అందుజేసారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ నందిగామ లోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనే ఎన్ఐటి ఐఐటి సీట్ల సాధనలో చైతన్య ఐఐటి అకాడమీ ముందువరుసలో ఉందని, ఎన్నో గణాంకాల ఆధారంగా చైతన్య ఐఐటి అకాడమీని ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలియజేశారు. అవార్డు గ్రహీత కార్తీక్ అమరనేని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి అయిన నందిగామలో ఐఐటి,ఎన్ఐటి,నీట్ సీట్ల సాధన కొరకు ప్రారంభించబడిన చైతన్య ఐఐటి నీట్ అకాడమీ ఈ ప్రఖ్యాత అవార్డుని గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని దీనికి ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకం వారి పూర్తి సహాయ సహకారాలే కారణమని అలాగే విద్యార్థుల కఠోర శ్రమ అధ్యాపక బృందం యొక్క సమిష్టి కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని రాబోయే రోజుల్లో ఇంతకన్నా మెరుగైన ర్యాంకులు సాధించి మన విద్యార్థులను దేశంలోనే టాప్ పొజిషన్ లో నిలబెట్టడమే ప్రధాన లక్ష్యం అని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం మరింత కావాలని కోరారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలోనే ప్రతి ఎన్ఐటీల్లో నందిగామ చైతన్య విద్యార్థులు ఉండే విధంగా చేస్తూ వచ్చామని రాబోయే రోజుల్లో ప్రతి ఐఐటీలో నందిగామ చైతన్య విద్యార్థి ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని దీనికి విద్యార్థులు తల్లిదండ్రుల సహాయ సహకారాలు కోరుతున్నామని ఆయన అన్నారు. మట్టిలో మాణిక్యాల వెలికితీస్తూ గ్రామీణ విద్యార్థులను జాతీయస్థాయిలో నిలబెట్టడమే తమ ఆకాంక్ష, ఐఐటి, ఎన్ఐటీ సీట్ల సాధనే మా ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

# సిఎం చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్రానికి పరిశ్రమలు

## - మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



కుప్పం మండలం వానగుట్టపల్లిలో మహిళలనుద్దేశించి ప్రసంగిస్తున్న భువనేశ్వరి

**కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడుపై నమ్మకం తోనే రాష్ట్రాన్ని పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం కుప్పం మండలం వానగుట్టపల్లి, గుండ్లమడుగు, అడవిబూదుగూరు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించి మహిళలు, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారన్నారు. నేడు సిఎం చంద్రబాబును చూసి ఫుడ్‌ప్రాసెసింగ్, ఇతర పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ రాక్షస పాలనలో అభివృద్ధి ముప్పై ఏళ్ల వెనక్కు వెళ్లిందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసి తమ జేబులు నింపుకుని అప్పుల ఊబిలో నెట్టేశారని పేర్కొన్నారు. కనీసం గ్రామాలకు ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రజలకు హామీ ఇస్తే వాటిని తప్పక అమలు చేసే నైజం సిఎం చంద్రబాబుది అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చంద్రబాబు కల అని ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన కోరిక అని తెలిపారు. రాష్ట్రంలో పేదల నోటినుంచి ఆకలి అనే పదం వినబడకూడదనే అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో కరువు అనే మాట ఉండరాదని విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడి చేశారన్నారు. మహిళలకు సైతం గంజాయి అలవాటు చేయించి మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన సంఘటనలు వైఎస్సార్సీ పాలనలో చోటు చేసుకున్నాయన్నారు.

రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు సిఎం చంద్రబాబు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఇందులో హోంమంత్రి అనిత, మంత్రి లోకేష్ సభ్యులుగా ఉన్నారని రాష్ట్రంలో గంజాయిని తప్పక నిర్మూలిస్తారని పేర్కొన్నారు. మహిళలు ఎవరికీ భయపడొద్దు.. ఆర్థికంగా ఎదగండి : మహిళలు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని తమ కుటుంబాల సంతోషం కోసం తమ కాళ్లపై తాము నిలబడాలని నారా భువనేశ్వరి సూచించారు. ప్రభుత్వం పది రూపాయలు ఇస్తే దాన్ని వంద రూపాయలు చేసే దిశగా ఆలోచించి పైకి రావాలని పేర్కొన్నారు.

# భవానీల దీక్ష విరమణకు ఇంద్రకీలాద్రి సిద్ధం



అశోక గజపతిరాజుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 20, ప్రభాత'వార్త' :** భవానీ మాలలు విరమణలకోసం దుర్గమ్మవారి ఆలయానికి వచ్చే భక్తజనానికి మెరుగైన సౌకర్యాల కల్పించామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శుక్రవారం భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణతో కలిసి భవానీ దీక్షలకు చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరుముడి పాయింట్లు, కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఇఒ మాట్లాడుతూ కనకదుర్గానగర్‌లోని కౌంటర్లతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో 3 షిఫ్టుల్లో ప్రసాదాల కౌంటర్లు పనిచేస్తాయని భక్తులకు కావాల్సినన్ని ప్రసాదాలు అందాబాటులో వుంచుతామని వివరించారు. అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. దర్శనాల క్యూలైన్లు, మంచినీటి పంపిణీ, మాలవిరమణలకు సంబంధించిన ఏర్పాట్లు, కేశఖండనశాలలు, చెప్పుల స్టాండ్‌లు, క్లోక్‌రూంలు, ఫస్ట్‌ఎయిడ్, రవాణా సౌకర్యాలు, ప్రసాదాల కౌంటర్లు, పూజావి ధానాలు, పార్కింగ్, అత్యవసర ఫోన్ నెంబర్లు, స్నానాల ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సమాచా రం అందించడానికి ప్రతిచోట సూచిక బోర్డులు ఏర్పాటు చేసామ న్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు, ఆలయ ఇంజనీరింగ్, వైదిక కమిటీ, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం 21వ తేదీన భక్తులను దుర్గమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఇఒ తెలిపారు. ఈనెల 21 నుండి 25 వరకు జరిగే భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లనీ పకడ్బందీగా చేస్తున్నామన్నారు. 22 వ తేదీ నుండి ఉదయం 3 గంటల నుండి రాత్రి 11గంటల వరకు దుర్గమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని క్యూలైన్లు ఉచితమేనని, టికెట్లన్నీ రద్దు చేశామన్నారు. అంతరాలయ దర్శనంతో పాటు ఆర్జిత సేవలన్నింటిని నిలిపివేస్తా మన్నారు. దుర్గమ్మ వారిని శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతిరాజు దర్శించు కున్నారు. ఆయనకు దుర్గ మ్మ ప్రసాదం, శేష వస్త్రం, జ్ఞాపికలను అందిం చారు. వేద పండితులు వేదాశీర్వ చనాలు పలికారు. దుర్గ మ్మ వారికి విజయ వాడకు చెందిన వేమూరి వేంకట విశ్వనాథ్ బృందం శుక్ర వారం భక్తిసంగీత నీరాజ నాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. వాతాపి గణపతి, కామాక్షి సరస్వతి, మరకతవల్లీ, సుందరీ నీ దివ్య రూపం, మాతంగి, మహాలక్ష్మి కరుణ వంటి భక్తి గీతాలను హృద్యంగా ఆలపించి నీరాజనాలర్పించారు.

# సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు

## - న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్, హోం మంత్రి అనిత వంగలపూడి



హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాత వార్తప్రతి నిధి:** పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిపోలీస్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులపై న్యాయశాఖ మంత్రి ఎండీ ఫరూక్, హోం మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేసారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్ష చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు ఫరూక్, అనిత మాట్లాడారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశానుసారం సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు, ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించడం జరిగింది. సమీక్ష సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, హోం శాఖ కార్యదర్శి తదితర ముఖ్యమైన అధికార బృందం పాల్గొన్నారు. విజయవాడలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. లబ్బీపేట ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**తవణంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఢీకొనడంతో మోటర్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారిలోని ముత్తరపల్లి వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలా వున్నాయి. మండలంలోని మైనగుండ్లపల్లికి చెందిన ప్రసాద్‌రెడ్డి కుమారుడు హర్ష(17), ముత్తరపల్లి అరుంధతి వాడకు చెందిన సాయితేజ(18)లు చిత్తూరు సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరు శుక్రవారం ఉదయం మోటర్ సైకిల్‌పై కళాశాలకు ఉదయం 10 గంటలకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ముత్తరపల్లి వద్ద ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను వేగంగా వెళ్ళి బలంగా ఢీకొన్నారు. దీంతో వీరిద్దరు రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు సంఘటనా స్థలంలో కన్నీరుమున్నీరుగా విలపించారు.

# పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు ప్రభుత్వానికి రెండు కళ్లు

## మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ, డిసెంబర్ 20,ప్రభాతవార్తప్ర తినిధి:** కర్మాగారాలలో భద్రతా చర్యలతో పాటు కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఫ్యాక్టరీస్ మరియు బాయిలర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రివర్యులు దిశా నిర్దేశం చేస్తూ.. సదరు శాఖల్లో ఒకే చోట ఏళ్ళ తరబడి పనిచేస్తున్న అధికారులతో పాటు అవినీతి ఆరోపణలు ఎదురుకొంటున్న అధికారులను గుర్తించి లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. వారిని వీలైనంత త్వరగా బదిలీ చేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి కర్మాగారాల యాజమాన్యాలు మరియు కార్మికులు రెండు కళ్ళు అని, ఫ్యాక్టరీలలో భద్రత సరిగ్గా అమలు అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి రివ్యూ మీటింగ్ కండక్ట్ చేస్తానని, తనిఖీలలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి సుభాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి. చంద్రశేఖర వర్మ, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్, ఉమామహేశ్వరావు మరియు జిల్లా, రీజినల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇంధన పొదుపులో రాష్ట్రానిదే ప్రథమ స్థానం



ఇంధన పరిరక్షణ అవార్డులు అందుకున్నవారు

**విజయవాడ ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన పొదుపు మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని లేకపోతే భవిష్యత్ తరాలకు అంధకారమేనని ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా విజయవాడ పట్టణంలోని ఓ హోటల్ లో శుక్రవారం రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రధానోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎనర్జీ శాఖ జాయింట్ సెక్రటరీ, ఏపీఎస్ఈసీఎం సీఈవో బి.ఏ.వి.పి. కుమార రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె. విజయానంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మన రాష్ట్రం ఇంధన పొదుపులో ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమన్నారు. వరుసగా మూడో ఏడాది కూడా మన రాష్ట్రం అవార్డు సాధించడంలో అందరి సహకారం, సమన్వయం ఎంతో ఉందన్నారు. ఇలాగే మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గతేడాది జాతీయ స్థాయిలో 83 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచామని, ఈ ఏడాది 87 పాయింట్లు సాధించి మరోసారి మొదటి స్థానం కైవసం చేసుకున్నామని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ వివరించారు. మనం ఒక యూనిట్ ఇంధనం ఆదా చేస్తే ఒక యూనిట్ ఉత్పత్తి చేసినట్టే అని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు. ఇంధన పొదుపుతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇంధన పొదుపుపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదాహరణకు ఇంటి పై భాగంగా కూల్ సర్ఫేస్ పెయింట్ వేస్తే ఇంట్లో వేడి వాతావరణం తగ్గి మార్పు కనిపిస్తుందని తెలిపారు. కర్బన ఉద్గారాల తగ్గింపులో మనందరం భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తుందని, విజన్2047 లో భాగంగా 5060 శాతం గ్రీన్ ఎనర్జీ రాష్ట్రంగా మనం ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. కరెంట్ ఆదా చేద్దాం.. భావి తరాలకు భరోసానిద్దామని స్పషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు.

# జీసస్ ప్రభోదించిన ప్రేమ, దయ అందరూ అలవర్చుకోవాలి

## - నిర్మలా కళాశాల సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్




మంత్రి లోకేష్‌కు దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

**మంగళగిరి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు ప్రభోదించిన ప్రేమ,దయ,కరుణ అందరూ అలవర్చుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కేక్ క ట్‌చేసి అందరికీ క్రిస మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతం మంత్రి మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, సిస్టర్స్ నన్ను కలసినప్పుడు నాకు చిన్నప్పటి పాఠశాల రోజులు గుర్తుకువచ్చాయన్నారు. 2019నుంచి మంగళగిరి లో నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందాను,
ఓటమి నుండే పాఠాలు నేర్చుకున్నా, వైఫల్యం విజయానికి సోపానం అందుకు నేనే ఉదాహరణ, దేవుడు ప్రతి ఒక్కరికి శక్తినిస్తాడు, మన గురించి కూడా సమాజం గురించి ఆలోచించాలన్నారు. వందేళ్ళ స్వాతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047నాటికి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం అహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. కళాశాల ఆవరణలోనికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ప్రార్ధనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల నిర్వాహకులు మంత్రి లోకేష్‌కు దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో ఫాదర్, ఆంధ్ర లయోల కాలేజి వైఈఎస్-జే ఫౌండర్ డైరెక్టర్ బాల బొల్లినేని, రెవ. సిస్టర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు. శౌరీలు, రెవ. సిస్టర్ కళాశాల కరస్పాండెంట్ జి. నిర్మలజ్యోతి, ప్రిని స్పాల్ డాక్టర్ బి. పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీకి ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామా

**విశాఖపట్నం, డిసెంబర్ 20,ప్రభాతవార్త :** వైకాపాకు ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విశాఖపట్నంకు చెందిన ఆడారి ఆనంద్ కుమార్ తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి శుక్రవారం పంపించారు.

విశాఖ డైరీ అభివృద్ధి కొరకు పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించేందుకు ఆడారి ఆనంద్ కుమార్ వైకాపాకు రాజీనామా చేసినట్లు తెలిసింది. ఇదే రీతిలో డైరెక్టర్లుగా కొనసాగుతున్న 9 మంది వైఎస్సార్ పార్టీకి రాజీనామా చేశారు. వీరిలో 1. శరగడం వరాహ వెంకట శంకర్రావు 2. పిల్లా రమా కుమారి 3. శీరంరెడ్డి సూర్యనారాయణ 4. కోళ్ల కాటమయ్య 5. దాడి పవన్ కుమార్ 6. ఆరంగి రమణబాబు 7. చిటికెల రాజకుమారి 8. రెడ్డి రామకృష్ణ 9. సుందరపు ఈశ్వర్ పరదేశి గంగాధర్ లు ఉన్నారు. వీరంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి రాజీనామా పాత్రలు పంపించారు.

# జైలు నుంచి తిరిగి వచ్చిన లగచర్ల రైతులకు బిఆర్ఎస్ నేతల పరామర్శ

## ఫోన్‌లో రైతులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

దుద్యాల, డిసెంబరు 20, ప్రభాతవార్త: భూమి కోసం.. భుక్తి కోసం.. జీవనం కోసం అడవులను నమ్ముకుని జీవనం సాగించే గిరిజనుల జోలికి వస్తే ఎంతకైన తెగిస్తామని బీఆర్ఎస్ నాయకుడు నర్సింహనాయక్, గిరిజన సంఘాల నాయకులు రాజేందర్ నాయక్, జైపాల్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రోటిబండ తండా, పులిచర్లకుంట తండా, లగచర్ల గ్రామాలకు చెందిన రైతులు లగచర్ల ఘటనలో నిందుతులుగా 37 రోజులు జైలు శిక్షను అనుభవించి బెయిల్ పై విడుదలైన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ భూముల కోసం పోరాటం చేస్తున్న రైతులను అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రికి ఓట్లు వేసినందుకు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అరెస్టు చేసిన రైతులను పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన 37 మందిలో 10 మంది వారి పొలాల్లో పనుల్లో ఉన్నారని, వారిని కూడ అరెస్టు చేయడం విడ్డురంగా ఉందన్నారు. కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సైతం రెతులను ఫోన్లో మాట్లాడి పరామర్శించారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలి



వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉపకులపతితో కలిసి ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలి: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### వర్సిటీలో ప్రారంభమైన వజ్రోత్సవాలు

### విశ్వవిద్యాలయం దేశానికి దిక్సూచిగా మారాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 20, ప్రభాతవార్త :** 2047 నాటికి వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆకాంక్షించారు. భాగస్వాముల అందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రాజేంద్రనగర్‌లో రెండు రోజులపాటు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యా లయం వజ్రోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ లోని పిజెటిఎయు క్రీడా మైదానంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనల్ని ప్రారంభించి వివిధ స్టాళ్లను పరిశీలిం చారు. తర్వాత ఆడిటోరియంలో వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పిజెటిఎయు ఉపకులపతి అల్దాస్ జానయ్యతో కలిసి ప్రారంభించారు. కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసం గిస్తూ 60 యేళ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవ సాయ అభివృద్ధికి అసమాన సేవల్ని అందించిందన్నారు. సోనా మసూరి, తెలంగాణ సోనా వంటి వంగడాలు రూపొందించిందన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సహ యంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించడం అభినంద నీయమన్నారు.

అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కిసాన్ మేళా లోను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం భవిష్య త్తులో దేశానికి దిక్సూచిగా మారాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలు, మన నేల స్వభావానికి తగ్గట్లుగా అనువైన పంటలు, అందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు అందించాలని విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి ఆయన సూచించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఉపయోగించుకుని పరిశోధన, విస్తరణ విద్యలో ముందుకెళ్లాలని రానున్న రోజుల్లో వ్యవ సాయ విశ్వవిద్యాలయం మొదటి 10 ర్యాంకుల్లో నిలచేలా శాస్త్రవేత్తలు పనిచేయాలని అన్నారు. అనంతరం ఈ కిసాన్ మేళా వేదికపై పలువురు రైతులకు అవార్డులను బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎపిసి రఘు నందన్‌రావు, కమిషనర్ బి. గోపి, విత్తనాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ బాల్ రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డి. రాజి రెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వర రావు, విశ్వవిద్యా లయం మాజీ ఉపకులపతులు రఘువర్ధన్‌రెడ్డి, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమిలి జెపిసిలో తెలంగాణ నుంచి ఎంపి లక్ష్మణ్‌కు స్థానం



**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకురావాల నుకుంటున్న వన్ నేషన్..వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంట్ కమిటీలో తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్‌కు స్థానం లభిం చింది. ఏపి నుంచి వైసిపి ఎంపి విజయ సాయిరెడ్డి అవకాశం లభించింది. లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఉంటారని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయంలో మార్పులు చేస్తూ తాజాగా విడుదల చేసిన బులెటిన్‌లో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఉంటారని ప్రకటించింది. పెరిగిన జెసిసి సభ్యుల జాబితాలో తెలంగాణ నుంచి డాక్టర్ లక్ష్మణ్‌కు స్థానం దక్కింది. లోక్ సభ నుంచి కొత్తగా బిజెపి నుంచి వైజయంత్ పండా(ఒడిశా), సంజయ్ జైశ్వాల్(బిహార్), చోటేలాల్ (యూపి ఎస్పీ), అనిల్ యశ్వంత్ దేశాయ్ (మహారాష్ట్ర, శివసేనయూబిటి), శాంభవి(ఎల్జేపి రాంవిలాస్ బిహార్), కె.రాధాకృష్ణన్ (కేరళ సిపిఎం)లు ఉన్నారు. దీంతో జెపిసిలో బిజెపి సభ్యుల సంఖ్య 12కు చేరింది. అటు రాజ్యసభ నుంచి ఘ్యాన్‌శ్యామ్ తివారీ, భూభానేశ్వర్ కలిత, కె.లక్ష్మణ్, కవిత పటిదార్, సంజయ్‌కుమార్‌జా, రణ దీప్‌సింగ్ సుర్జేవాల, ముకుల్ బాలకృష్ణ వాస్నిక్, సాకేత్ గోఖలే, పి.విల్సన్, సంజయ్‌సింగ్, మానస్ రంజన్ మంగరాజ్, వి.విజయ సాయిరెడ్డి ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థులకే టిజిసిజిటిఎ మద్దతు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే యేడాది మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ మద్ధతును పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థులకు ప్రకటించింది తెలంగాణ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం(టీజీసీజీటీఏ). మద్ధతు సంబంధించిన లేఖ టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి శుక్రవారం పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డికి అందజేశారు. మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఎమ్మెల్సీకి పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్ధతును తెలుపుతున్నట్టు సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థులుగా కొనసాగుతున్న శ్రీపాల్‌రెడ్డి, మహేదర్‌రెడ్డిలకి మద్ధతు ఇవ్వాలని సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసిందని టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శనలో పాల్గొన్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## అమిత్‌షాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు, అరెస్టులు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, పలు ప్రజా సంఘాలు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీసభ్యుడు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఆనేకమంది కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములునాయక్, ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహిన్‌రెడ్డి, జగదీష్, శ్రీకాంత్‌గౌడ్, మహేశ్వర్ రాజ్, దళిత నాయకులు రాజుఉస్తాద్, కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అరెస్టు**

ఇదిలా ఉండగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వ ర్యంలో ఆనేక మంది మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపి నాంపల్లిలోని బిజెపి కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళుతుండగా పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆనేక మంది నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాన్ని చేబూని ఆయన విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు.

**బిజెవైఎం కార్యకర్తలు నిరసన ప్రదర్శన**

ఇదిలా ఉండగా బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఆధ్వర్యంలో ఆనేక మంది కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు.

## బిల్లులపై చర్చ లేకుండానే శాసనమండలి వాయిదా

### ఇ-కార్ రేస్ అంశంపై చర్చకు పట్టుబట్టిన బిఆర్‌ఎస్

### అనుమతించని ప్రభుత్వం.. మూడుసార్లు వాయిదా వేసిన ఛైర్మన్ గుత్తా

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాసన మండలి సమావేశాల సందర్భంగా ఇప్పటికే నాలుగు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో మరో మూడు బిల్లులను శుక్రవారం సభలో ప్రవేశ పెట్టా ల్సి ఉండగా.. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసనతో బిల్లులను ఆమోదించకుండానే సభ శనివారానికి వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 10 గంట లకు సభ ప్రారంభం కాగానే.. జీహెచ్‌ఎంసీ సవరణ బిల్లు, పురపాలక సంఘాల సవరణ బిల్లుతోపాటు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. బిల్లులను ప్రవేశ పెట్టకముందే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీ రామా రావుపై ఏసీబీ నమోదు చేసిన ఇ-కార్ రేస్ కేసుపై చర్చించాలని బీఆర్‌ఎస్ సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులతో వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టారు. ఈ దశలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కలగజేసుకొని బీఏసీలో ప్రస్తావించని అంశాన్ని ఎలా చర్చిస్తారని.. ఇదే అంశాన్ని బీఏసీలో బీఆర్‌ఎస్ ఎందుకు ప్రస్తావించ లేదని.. ఇప్పుడు ఆ అంశంపై చర్చించాలని పట్టు బట్టడం సభ సమయాన్ని వృధా చేయడమేనని అన్నారు. సభలో బీఆర్‌ఎస్ సభ్యుల ఆందోళన విరమిం చకపోవడంతో సభను 15 నిమిషాలు పాటు వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ ప్రకించారు. అనంతరం సభను తిరిగి ప్రారంభించిన తరువాత కూడా బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళన కొనసా గించారు. ఈ సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కలుగజేసుకొని బిఏసిలో ప్రస్తావించని అంశంపై చర్చకు పట్టుబట్టడం సరైంది కాదన్నారు. సభను సజావుగా సాగించేందుకు బీఆర్‌ఎస్ సహకరించాలని మంత్రి పొన్నం కోరారు. అయిన ప్పటికీ బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళనను విరమించ కుండా తమ నిరసనను కొనసాగించారు. దీంతో సభను టీ విరామానికి వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ ప్రకటించారు. అనంతరం మధ్యా హ్నం మరోసారి సభను ప్రారంభించిన జీహెచ్ ఎంసీ సవరణ బిల్లును ప్రవేశ పెట్టాలని మంత్రి శ్రీధర్‌బాబును ఛైర్మన్ ఆదేశించారు. బిల్లు ప్రవేశ పెట్టకముందు మరోసారి బీఆర్‌ఎస్ సభ్యులు ప్లకార్డులతో తమ నిరసనను కొనసాగించారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.

## కెటిఆర్‌లో పరాకాష్టకు చేరిన అహంకారం

### ఇ-కార్ రేసింగ్ స్కాంలో అక్రమాలపై ఆధారాలున్నాయి

### బిఆర్‌ఎస్ నేతల దోపిడీతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నది: మహేశ్‌కుమార్‌గౌడ్




**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ లో అహంకారం పరాకాష్టకు చేరిందనీ, ఆయనపై నమోదైన కేసు సక్రమేనని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మహేష్ గౌడ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అక్రమాలు జరిగినట్టు పలు ఆధారా లున్నాయని ఆయన అ న్నారు. కడిగిన ముత్య మంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చు కోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌పై చట్టపరంగా కేసు నమోదు అయి నందున ఈవిషయంపై అసెంబ్లీలో కాక కోర్టులో తేల్చుకోవాలని బొమ్మ మహేష్‌కుమార్ సూచిం చారు. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవ మేనని..ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని? ప్రశ్నిం చారు. ఆధారాలు కనిపిస్తున్నా అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయించడం విడ్డూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరి కాంగ్రెస్ అక్రమం గా కేసులు బనాయించట్లేదని మహేష్ గౌడ్ తెలిపారు. హెచ్‌ఎమ్‌డీఏ భాగస్వామ్యం కాకున్నా, దాని ఖాతా నుండి ఆర్థిక అనుమతులు లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించేలా కేటీఆర్ ఒత్తిడి తెచ్చారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీ లకు ఫండ్స్ మంజూరు ఎలా చేస్తారని? హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో విదేశాల నిధులు బదిలీ చేయడంతో హెచ్‌ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా పన్ను చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఈ కార్ రేసింగ్ కి సంబంధించి నిబంధనలను కాదని మూడేళ్లలో రూ.600 కోట్లు చెల్లించేలా ఒప్పందం కేటీఆర్ అనుమతితోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. బిఆర్‌ఎస్ నేతల దోపిడీతో హైదరా బాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని పెంచడమని? నిలదీశారు.

## కాళేశ్వరం నుంచి అప్పులు తప్ప నీళ్లు రాలేదు

### డిజైన్ లోపాలతో కుంగిన మేడిగడ్డ

### కాళేశ్వరం విచారణ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పిసి ఘోష్ ఎదుట కోదండరామ్ హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** కాళేశ్వరం నుంచి అప్పులు తప్ప నీళ్లు రాలేదని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. శుక్రవారం కాళేశ్వరం విచారణ కమిషన్ ఛైర్మన్ పిసి ఘోష్ ఎదుట హాజరై వాదనలు వినిపించిన టిజెఎస్ అధినేత, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్, టిజెఎస్ నేతలు అనం తరం మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ అనంతరం ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ కాళేశ్వరం కమిషన్‌కు ఇప్పటికే ఒక అఫిడవిట్ దాఖలు చేసాను, అందులో లోపాలను వివరిస్తూ వాగ్మూలం ఇచ్చానని ఆయన తెలిపారు. అఫిడవిట్‌కు అనుబంధంగా మరొక లేఖను రాశాను, కాళేశ్వరం డిజైన్‌లో అనేక లోపాలు ఉన్నాయని ఆయన వివరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమం కంటే ముందే గోదావరి జలాలపై చాలా అధ్యయనం చేశాం. ప్రాణహిత చేవెళ్లను అనేకమంది ఇంజినీర్లు ఆలోచించి డిజైన్ చేసారని ఆయన తెలిపారు. తెలంగాణకు తక్కువ ఖర్చుతో నీళ్లను ఇవ్వడానికి రూపొందించింది ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు. కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజినీర్లు వ్యతిరేకించారని ఆయన గుర్తుచేశారు. తుమ్మిడిహట్టి దగ్గర నిర్మాణం చేయాలనే డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని నమ్ముతున్నాను. కాళేశ్వరం పనికిరాదని నిపుణులు కూడా చెప్తున్నారని ఆయన అన్నారు.ఫార్ములా-వన్ రేస్ అంశంలో కేటీఆర్ పై చర్యలు తీసుకోవడం తప్పేం కాదన్న కోదండరాం అన్నారు. తాను కొత్త కారు కొనడంపై వస్తున్న విమర్శలపై కోదండరామ్ స్పందించినారు.

## ఏప్రిల్ 13న మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష

### 23న నోటిఫికేషన్ జారీ, జనవరి 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు 7 నుంచి 10వ తరగత వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం నిర్వహించే మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్-2025ను ఏప్రిల్ 13న నిర్వహించనున్నారు. నోటిఫికేషన్‌ను ఈ నెల 23న జారీ చేయనున్నారు. మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ కోసం దరఖాస్తు చేసు కోవడానికి జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు అడిషనల్ డైరెక్టర్ శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 3 నుంచి 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షల నిర్వహణ కేంద్రాలను జిల్లాల్లోని మోడల్ స్కూల్స్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఓసీ అభ్య ర్థులకు ఫీజు రూ. 200 కాగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్, ఈడబ్ల్యూఎస్ వారికి రూ. 125గా నిర్ణయించినట్టు షెడ్యూల్‌లో ప్రకటించారు.

## 23న మ్యూజిక్ టీచర్ల సర్టిఫికేషన్ వెరిఫికేషన్

### అభ్యర్థుల అదనపు జాబితా విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో మ్యూజిక్ టీచర్ల నియామకం కోసం నిర్వహించిన పరీక్షల్లో భాగంగా ఈనెల 23 న మ్యూజిక్ టీచర్ల సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌ను గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు కొనసాగించనుంది. ఇందుకోసం అభ్యర్థుల అదనపు జాబితాను విడుదల చేయనున్నట్టు ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో మ్యూజిక్ టీచర్ల భర్తీ ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థుల అదనపు జాబితా విడుదల చేసి .. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈనెల 23న నిర్వహిస్తున్నామని ట్రిబ్ ఛైర్మన్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మ్యూజిక్ టీచర్ల పోస్టుల భర్తీ కోసం మాసాబ్ ట్యాంక్ లో ఉన్న డిఎస్ఎస్ భవన్‌లో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరుకావాలని ప్రకటనలో తెలిపారు.

## 'ధరణి'లో కెసిఆర్ మింగిన రూ.20 లక్షల కోట్లు ఎందుకు కక్కించరు?

### సిబిఐతో విచారణకు కాంగ్రెస్ వెనుకంజకు కారణమేమి?

### లక్కీభాస్కర్ స్టోరీతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ను కడిగేసిన బిజెపిఎల్‌పి లీడర్ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ధరణిలో కెసిఆర్ అక్రమంగా మింగిన రూ.20 లక్షల కోట్లు కక్కించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాహుల్‌గాంధీ వరంగల్, ఖమ్మం బహిరంగసభల వేదికలపై ప్రకటిచారని అధికారంలో ఉండి ఇప్పుడు ఎందుకు కక్కించడంలేదని బిజెపి ఎల్పి లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నిలదీశారు. ఇటీవల తాను చూసిన లక్కీభాస్కర్ సినిమాలోని 'చాక్లెట్' సన్ని వేశం అందులో హీరో వైఖరిని మార్చినట్లు మీలో ఏదైనా స్వార్థప్రయోజనం గూడుకట్టుకొందా అని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో ధరణి కుంభకోణం అంటు న్నారు ఇంకా ఎన్నో స్కామ్‌లు జరి గాయని భట్టి విక్ర మార్క అంటు న్నారు, మరి వాటిని సిబిఐతో విచారణకు ఎందుకు ఆదేశించడంలేదంటూ మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. ధరణి పోర్టల్ వల్లే బీఆర్‌ఎస్ ఓడిపోయిందని పార్ట్- బిలో ఉన్న 18లక్షల 40వేల ఎకాలు పరి ష్కారం జరుగాలంటే లాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆచర ణలో పెట్టాలని ఆయన అన్నారు. ధరణి అతిపెద్ద కుంభకోణమని దానివెనుక ఎవరు ఉన్నా వదిలి పెట్టమని రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి అంటు న్నారేకానీ ఎందుకు చర్యలు తీసు కోవడం లేదు దీని వెనుక ఏమైన బ్లాక్‌మెయిల్ దందా ఉందా అని ఆయన ప్రశ్నిం చారు. అసైన్ భూములు లాక్కొన్న గులాబి లీడర్లు ఎవరో కాంగ్రెస్ఇప్పటికి వరకు చెప్పలేదు. కెసిఆర్ పేదల భూములు లాక్కొన్నారని అసైన్డ్ భూములు కొల్లగొట్టారని ఆరోపించారు వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. ల్యాండ్ ట్రిబ్యునల్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ఆయన అడిగారు. సిట్ ఏమైన వేస్తారా అన్యాయానికి గురైన రైతుల వివరాలు ఎందుకు బయటపెట్టడంలేదని ప్రశ్నించారు. ఇందులో ఎంత మందికి న్యాయం చేశారని మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని అడిగారు. ఆయన మాట్లాడుతుంటూ బిఆర్‌ఎస్‌సభ్యులు పదేపదే అడ్డుపడుతుండటంతో ఏలేటి ఆగ్రహం వ్యక్తంచేశారు చోటాభాయ్ భడేభాయ్ అంటూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేయడంతో సభను ఆర్డర్ పెట్టాలని కోరారు. బిఆర్‌ఎస్ నినాదాలు ఎంతకు ఆపకపోవడంతో సభను పదినిమిషాలు సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ వాయిదా వేశారు.



ఆటో డ్రైవర్లను అరెస్టు చేస్తున్న పోలీసులు

## చలో అసెంబ్లీ ప్రదర్శన నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్ల అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం 'చలో అసెంబ్లీ' ప్రదర్శనకు బయలుదేరిన వందలాది మంది ఆటో డ్రైవర్లను శుక్రవారం హిమాయత్‌నగర్‌లో పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఎఐటియుసి భవన్ నుంచి చలో అసెంబ్లీ ప్రదర్శనకు వెళుతుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భగా పోలీసులు, ఆటో డ్రైవర్ల మధ్య వాగ్వివాదం తొక్కిసలాట జరిగింది. కొంత మంది డ్రైవర్లు రోడ్డు పైన పడుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు బి.వెంకటేశం, నజీర్, వి.మారయ్య, రాంకిషన్, ఎ.సత్తిరెడ్డి, వి.ప్రవీణ్, బిక్షపతియాదవ్, ఎస్.అశోక్, జంగయ్య తదితరులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లుకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# భూభారతి కాదు.. భూహారతి

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఆమోదించిన చట్టం భూ భారతి కాదు భూ హారతి అని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల భూ కబ్జాలకు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు మంగళ హారతి పట్టనుందని విమర్శిం చారు. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత మీడియా పాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. రైతు, కౌలు రైతు కొట్లాడాలి. కొత్త దుకాణాలు మొదలై భూ భారతితో అవినీతి విచ్చలవిడి అవుతుంది.. కేసీఆర్ తెచ్చిన బ్రహ్మాం డమైన చట్టాన్ని నీరు గార్చారు. భూభారతితో రైతుల గుండె దడ మొదలైంది.ఈ చట్టాన్ని బీఆర్‌ఎస్ తిరస్కరిస్తోంది. రైతులతో కలిసి భూ భారతిపై పోరాటం చేస్తామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.

**హామీలు మరిపించడానికి కెటిఆర్‌పై తప్పుడు కేసు : ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి**

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత జగ దీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదని విమర్శిం చారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టారని, తప్పు చేసినట్లయితే శాసన సభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈమేరకు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. కాం గ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిల దీస్తామనిజగదీష్ రెడ్డి అన్నారు.మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయలేక తమ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కుటుంబం చేస్తున్న అవినీతి బయటపడకుండా ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు.

**మా శాసన సభ్యులకు చెప్పులు చూపించారు : మాజీమంత్రి తలసాని**

సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

### అసెంబ్లీ మీడియా పాయింట్



ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలి అని కోరాం. మా సీనియర్ నాయ కుడు కేటీఆర్‌పై కేసు పెట్టారు. ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని అన్నాం. మా దళిత శాసనసభ సభ్యులకు చెప్పులు చూపిం చారు. సభ రికార్డులు బయట పెట్టాలన్నారు.

**స్పీకర్ పట్ల వీధిరౌడీల్లా వ్యవహరిస్తున్నారు : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**

తెలంగాణ శాసన సభలో దళితుడైన స్పీకర్ పట్ల బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఏదో విధంగా సభ నుండి బయటకి రావాలని చూస్తున్నారన్నారు.

**శాసనసభ చరిత్రలో చీకటిరోజు : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

బీఆర్‌ఎస్ నేతలు దళిత స్పీకర్ పట్ల అవమానంగా ప్రవర్తించారని ఈరోజు శాసనసభ చరిత్రలో చీకటి రోజు అని నరేకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బిఆర్‌ఎస్ నేతల వికృతి చేష్టలు చూస్తుంటే తాగి వచ్చారా అని అనిపి స్తుందన్నారు. కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి దళిత వర్గాలపై అహంకారపూరితంగా ఉన్నాయి. మరో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హరీష్ రావు అందరినీ ఉసిగొల్పి దళితుడైన స్పీకర్ పట్ల చులకన భావంతో ప్రవర్తించారు.రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ని , దళిత స్పీకర్ పట్ల తప్పుగా ప్రవరించినందుకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అద్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రైతుల నుంచి దోచుకున్న లెక్కలు బయట పడతాయని సభలో ఈరకంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు.

**కెటిఆర్ అరెస్టయితే విధ్వంసం సృష్టించే కుట్ర : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్**

కేటీఆర్ అరెస్ట్ అయితే ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలని,దాడులకు పాల్పడాలని పథకం



రచిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. కేటీఆర్ ఆత్మ, బినామీ అయిన తేలుకుంట్ల శ్రీధర్ ఈకుట్రలు చేస్తున్నారని నియోజకవర్గానికి కోటి రూపాయలు పంపించి దాడులు చేయించాలని చూస్తున్నారని వీరిపట్ల కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# టెస్ట్ క్రికెట్‌లో వికెట్ల స్పెషలిస్టులు



గస్ అట్కిన్సన్ | షోయబ్ బషీర్ | మ్యాట్ హెన్రీ | ప్రభాత్ జయసూర్య | రవిచంద్రన్ అశ్విన్ | రవీంద్ర జడేజా | అసిత ఫెర్నాండో | విలియం పీటర్ | జోష్ హేజిల్‌వుడ్

## టాప్ 10లో బుమ్రా, అశ్విన్, జడేజా

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది మరో పది రోజుల్లో ముగియనుంది. క్రికెట్ ఫ్యాన్స్‌కి ఈ సంవత్సరం అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందించింది. ముఖ్యంగా ఏడాది చివరలో జరుగుతున్న కొన్ని సిరీస్‌లు అభిమానులకు అసలైన టెస్ట్ మ్యాచ్‌ల మజాను పరిచయం చేస్తున్నాయి. కొందరు బౌలర్లు టెస్ట్ మ్యాచుల్లో సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇలాగే టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్ బౌలర్ ఆఫ్ ది ఇయర్‌గా అవతరించాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. 2024లో టెస్ట్ క్రికెట్‌లో ఆధిపత్యం చెలాయించిన టాప్ 10 బౌలర్ల గురించి తెలుసుకుంటే ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. భారత స్టార్ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆడిన 12 మ్యాచుల్లో 58 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా మొత్తం 294.4 ఓవర్లు బౌల్ చేశాడు, అత్యుత్తమ గణాంకాలు 6/45గా ఉన్నాయి. తర్వాతి స్థానంలో ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ ఈ ఏడాదిలో 52 వికెట్లతో జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అట్కిన్సన్ అత్యుత్తమ గణాంకాలు 7/45. ఇక ఇంగ్లండ్‌కు చెందిన యంగ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ కూడా ఈ ఏడాది సంచలన ప్రదర్శనలు చేశాడు. 15 మ్యాచుల్లో 49 వికెట్లు పడగొట్టి మూడో స్థానంలో నిలిచాడు.



న్యూజిలాండ్ రైట్ ఆర్మ్ పేసర్ మ్యాట్ హెన్రీ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ ఏడాది మొత్తం 48 వికెట్లు తీశాడు. శ్రీలంకకు చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఈ సంవత్సరంలో 48 వికెట్లు సాధించాడు. ఈ లిస్టులో ఐదో స్థానం దక్కించుకున్నాడు. అతడు ఈ ఏడాది ఏకంగా 477 ఓవర్లు బౌలింగ్ వేయడం గమనార్హం. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అశ్విన్ ఈ లిస్టులో ఆరో స్థానంలో నిలిచాడు. 11 మ్యాచుల్లో 47 వికెట్లు పడగొట్టాడు. అతడి అత్యుత్తమ గణాంకాలు 6/88గా ఉన్నాయి. మరో భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా 11 మ్యాచుల్లో 44 వికెట్లు పడగొట్టాడు. జాబితాలో ఏడో బౌలర్‌గా నిలిచాడు. ఇక శ్రీలంక ఫాస్ట్ బౌలర్ అసిత ఫెర్నాండో కేవలం 9 మ్యాచుల్లోనే 37 వికెట్లు తీశాడు. ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. అతడి అత్యుత్తమ గణాంకాలు 5/102గా ఉన్నాయి. న్యూజిలాండ్‌కు చెందిన రైట్ ఆర్మ్ పేసర్ విలియం పీటర్ ఓ రూర్క్ 10 మ్యాచుల్లో 24.80 యావరేజ్‌తో 36 వికెట్లు సాధించాడు. జాబితాలో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. టాప్ 10లో చివరగా ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ పదో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది గాయాలతో ఇబ్బంది పడిన అతడు, కేవలం 7 మ్యాచుల్లో 13.60 యావరేజ్‌తో 35 వికెట్లు పడగొట్టాడు.





# మూడో టి20లో.. భారత్ అమ్మాయిల విజయం

## వెస్టిండీస్‌పై 2-1తో సిరీస్ సొంతం

**న్యూఢిల్లీ:** మహిళల మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ప్రతిష్ఠాత్మక చివరి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించింది. 60 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా 21 తేడాతో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. భారత క్రికెటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ టి20 క్రికెట్లో వేగవంతమైన అర్ధ శతకం నమోదు చేసింది. తద్వారా ప్రపం ప్రపంచ రికార్డును రిచా సమం చేసింది. కాగా మూడు టి20, మూడు వన్డేల సిరీస్లు ఆడేందుకు వెస్టిండీస్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నవీ ముంబై వేదికగా టి20 సిరీస్ మొదలు కాగా, తొలి మ్యాచ్‌లో భారత్, రెండో టి20లో వెస్టిండీస్ జట్లు గెలిచాయి. దీంతో సిరీస్ 1-1తో సమం కాగా, తాజాగా జరిగిన మూడో టి20 నిర్ణయాత్మకంగా మరింది. ఈ కీలక మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శతో అదరగొట్టింది. ఇక టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే నష్టపోయి రికార్డు స్థాయిలో 217 పరుగులు చేసింది. ఓపెనర్ కెప్టెన్ స్మృతి మంధాన 47 బంతుల్లో 77 పరుగులు, 13 ఫోర్లు, 1 సిక్స్, రిచా ఘోష్ 21 బంతుల్లో 54 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అలాగే జెమీమా రోడ్రిగ్స్ 39 పరుగులు రాఘువి బిస్త్ 31 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి ఫర్వాలేదనిపించారు. అయితే ఐదో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రీచా ఘోష్ రాగానే, ఒక్కసారిగా స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. కేవలం 18 బంతుల్లో 50 పరగుల మార్క్ అందుకున్న రీచా మహిళల టీ20 క్రికెట్‌లో ఉన్న ఫాస్టెస్ట్ ఫిఫ్టీ వరల్డ్ రికార్డును సమం చేసింది. అంతకు ముందు సోఫీ డివైన్, లిచ్‌ఫీల్డ్ ఈ ఘనత సాధించగా, రీచా వారి వరల్డ్ రికార్డును సమం చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో హెన్రీ, డాటిన్, ఫ్లెచర్, అలెయ్‌నే తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్‌కు భారత్ బౌలర్లు చుక్కలు చూపించారు. దీంతో 218 పరుగుల లక్ష ్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసింది. హెన్రీ (43) టాప్ స్కోరర్‌గా నిలిచింది. డాటిన్ (25), హెలీ మ్యాథ్యూస్ (22) పర్వాలేదనిపించారు. జోసెఫ్ (11), క్యాంప్ బెల్లి (17) పరుగులు చేశారు. భారత్ బౌర్లలో రాధా యాదవ్ 4 వికెట్లతో చెలరేగగా, రేణుకా సింగ్, టిటస్ సాధు, దీప్తి శర్మ, సజీవన్ సజన ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

# ప్రొ కబడ్డీలో.. యుపి యోధాస్ ఏకపక్ష విజయం

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్)-2024లో యూపీ యోధాస్ జోరు కొనసాగుతోంది. యుపి జోరుకు గుజరాత్ జెయింట్స్ చేతులెత్తేసింది. దీంతో యుపి యోధాస్ 59-23 స్కోరుతో ఏకపక్ష విజయం సాధించింది. రెయిడర్లు గగన్ గౌడ 19 పాయింట్లు, భవాని రాజ్పుత్ 11 పాయింట్లు అదరగొట్టగా, డిఫెండర్లు సుమిత్ 5 పాయింట్లు, అశు సింగ్ 4 పాయింట్లు, మహేందర్ సింగ్ 4 పాయింట్లతో రాణించారు. 18 సార్లు కూతకెళ్లిన గగన్ గౌడ 13 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. తొలి అర్ధభాగం మొదలైన 8 నిముషాలకే యోధాస్ ఆటగాళ్లు గుజరాత్‌ను ఆలౌట్ చేశారు. 12-7తో క్కడ మొదలైన ఆధిపత్యం ఆఖరి వరకూ కొనసాగింది. ఈ అర్ధభాగం ముగిసేలోపే మళ్లీ 18వ నిమిషంలో జెయంట్స్ ఆలౌట్ అయింది. గుజరాత్ ఆటగాళ్లలో రెయిడర్ గుమన్ సింగ్ 7 పాయింట్లు, ఆలౌండర్ జితేందర్ యాదవ్ 6 పాయింట్లు, రెయిడర్ రాకేశ్ 5 పాయింట్లతో రాణించారు. ఇదివరకే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన యూపీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఇక మరో మ్యాచ్‌లో యు ముంబా 43-37తో పట్నా పైరేట్స్‌పై గెలిచింది. ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ 15 పాయింట్లను పదే పదే తెచ్చిపెట్టగా, డిఫెండర్లు సునీల్ కుమార్ 5 పాయింట్లు, పర్వేశ్ 4 పాయింట్లు, మన్జీత్ 4 పాయింట్లు, ఆల్ రౌండర్ రోహిత్ రాఘవ్ 4 పాయింట్లతో సమష్టిగా రాణించారు.

# దుమ్ము లేపిన బంగ్లాదేశ్

## వెస్టిండీస్ క్లీన్‌స్వీప్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ గడ్డపై బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు దుమ్ము లేపింది. టి20 ఫార్మాట్లో తొలిసారి విండీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. తద్వారావన్డే సిరీస్‌లో ఎదురైన వైట్వాష్ పరాభవానికి ప్రతీప్రకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో కెప్టెన్ లిటన్ దాస్ విఫలం కాగా.. పర్వేజ్ హుసేన్ ఇమాన్ (39) మెరుగ్గా ఆడాడు. మిగతా వాళ్లలో మెహదీహసన్ మిరాజ్ 29 రన్స్ చేయగా, జాకెర్ అలీ ధనాధన్ బ్యాటింగ్స్‌తో దంచికొట్టాడు. జాకెర్ అలీ మొత్తంగా 41 బంతులు ఎదుర్కొని మూడు ఫోర్లు, ఆరు సిక్సర్ల సాయంతో 72 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి బంగ్లాదేశ్ 189 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ రెండు, అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్, గుడకేశ్ మోటీ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష ్య ఛేదనలో వెస్టిం డీస్ బ్యాటర్లు చేతులెత్తేశారు. రొమారియో షెఫర్డ్ 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 23 పరుగులు, వికెట్ కీపర్ నికోలస్ పూరన్ 15 రన్స్ చేశాడు. మిగతావాళ్లంతా పూర్తిగా విఫలం కావడంతో 16.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే విండీస్ ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో రిషాద్ హుసేన్ మూడు వికెట్లతో చెలరేగగా, టస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాంజిమ్ హసన్ సకీబ్, హసన్ మహమూద్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

# ఆసియా కప్ అండర్-19 మహిళా టి20లో..

## ఫైనల్‌కు భారత్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ అండర్-19 మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో శుక్రవారం శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 14.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 24 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు, కమలిని 26 బంతుల్లో 28 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, మిథిల 12 బంతుల్లో 17 పరుగులు, 4 ఫోర్లు చేసి రాణించారు. ఈశ్వరి ఒక్క పరుగు కూడా నమోదు చేయకుండా ఔటయింది. అలాగే సానికా చాల్కే కేవలం 4 పరుగులే చేసి సింగిల్ డిజిట్‌తో విఫలం కావడంతో భారత్ 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. తర్వాత త్రిష, కమిలిని నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. కెప్టెన్ నిక్కీ ప్రసాద్ 3 పరుగులు చేసిన కాసేపటికే వెనుదిరిగింది. ఈ దశలో భవికా 7పరుగుల అండతో మిథిల జట్టును విజయవం తంగా నడిపించింది. ఇక శ్రీలంక బ్యాటర్లలో కెప్టెన్ మనుడి నానయక్కర 30 బంతుల్లో 33 పరుగులు, ఒక ఫోర్, 2 సిక్స్‌లు, సుముదు నసంసాల 21 పరులుతో మాత్రమే రెండు అంకెల స్కోర్ చేశారు. భారత్ బౌలర్లలో అయూషి శుక్లా 4/10తో మరోసారి మెరిసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 8వికెట్ల తేడాతో గెలిచింది. 81 పరుగుల లక్ష ్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 86 పరుగులు సాధించి నెగ్గింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 46 బంతుల్లో 58 పరుగులు చేసింది. కెపటన్ నిక్కీ ప్రసాద్ 14 బంతుల్లో 22 పరులతో నాటౌట్‌గాను, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో కలిసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ త్రిష టీమిండియాను విజయతీరాలకు చేర్చింది.

# వాణిజ్యం

# రూ.9 లక్షల కోట్లు హుష్ కాకి

**ముంబై, డిసెంబరు 20:** దలాల్ స్ట్రీట్‌లో నష్టాల పరంపర కొనసాగుతోంది. వడ్డీరేట్ల కోత విషయంలో ఫెడ్ వైఖరి కారణంగా గురువారం భారీ నష్టాలు చవిచూసిన మన మార్కెట్ సూచీలు, శుక్రవారం కూడా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో వరుసగా ఐదో రోజూ నష్టాలు చవి చూశాయి. నిఫ్టీ ఐటీ, రియాల్టీ సూచీలు భారీగా పతనమయ్యాయి. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల మేర కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజే దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై.. రూ.441 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ చివరికి 1176.46 పాయింట్లు నష్టంతో 78041.59 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 375.05పాయింట్ల నష్టంతో 28,578 65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయిమారకం విలువ కాస్త రికవరీ అయ్యి 85.03 వద్ద ముగిసింది. నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. వచ్చే యేడాది వడ్డీ రేట్లలో మూణ్ణాలుగు కోతలు ఉండొచ్చని మార్కెట్ అంచనా. రెండుసార్లు మాత్రమే రేట్ల కోత ఫెడ్ చేయడంతో వరుసగా రెండో రోజూ ప్రపంచ మార్కెట్లపై ప్రభావం



పడింది. అమెరికాలో డాలర్ విలువ, బాండ్ల రాబడులు పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గడిచిన 4సెషన్లలోనే రూ.12వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించడం. ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.6 శాతం మేర నష్టపోయింది. వాస్తవానికి వాలెట్ అంచనాలను మించి యాక్సెంచర్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు, భవిష్యత్ అంచనాలనువెలువరించడంతో శుక్రవారం లాభాల్లో కదలాడిన దేశీయ ఐటీస్టాక్స్ తర్వాత ఆరంభ లాభాలు కోల్పోయి నష్టాల్లోకి జారుకున్నాయి.

# కరోరా ఇండియా ఐపిఒ షురూ

**ముంబై, డిసెంబరు 20:** కరారో ఇండియా ఐపిఒ ప్రారంభమైంది. కంపెనీ ఐపీఓ సైజ్ రూ.1250 కోట్లు. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఆధారంగా ఉంటుంది. ఐపీఓ ద్వారా కంపెనీ 1.78 కోట్ల షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ దారుడు కనీసం రూ.14,784 బెట్ వేయాలి. ఇది ప్రైమరీ బోర్డు ఐపిఒ. దీని కారణంగా కంపెనీ లిస్టింగ్ ఎన్ఎస్ఇ అండ్ బిఎస్ఇలో ప్రతిపాదించింది. ఐపిఒలో గరిష్టంగా 50 శాతం అర్హత ఉన్న సంస్థాగత కొనుగోలు దారుల కోసం రిజర్వ్ చేసారు. అలాగే రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కనీసం 35 శాతం షేర్ రిజర్వ్ చేయగా ఇంకా నాన్ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ ఐపిఒలో కనీసం 15 శాతం వాటా పొందుతారు. గత కొన్నేళ్లుగా కరారోఇండియా పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 4.44 శాతం పెరిగి రూ.1770.45కోట్లకు చేరుకుంది. 2023ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.1695.12 కోట్లుగా ఉంది. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, కారోరా ఇండియా కోసం లీడ్ మేనేజర్లుగా నియమితులయ్యారు. కాగా, లింక్ ఇన్‌టైమ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. అయితే పబ్లిక్ మార్కెట్ నుండి రూ.1,200 కోట్లను సమీకరించడానికి కారోరా ఇండియా ప్రారంభ పబ్లిక్ ఆఫర్ శుక్రవారం ప్రారంభించనుంది. ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 48.46 కోట్ల నుండి 202324 ఆర్థిక సంవత్సరంలో రూ. 62.56 కోట్లకు పెరిగింది. 2023 24ఆర్థిక సంవత్సరం మధ్య కరారోఇండియా ఆదాయం 4 శాతం పెరిగగా, ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 29 శాతం పెరిగింది. 2024-25 మొదటి రెండు త్రైమాసికాలలో సంస్థ ఆదాయం రూ.922.74కోట్లు, పిఎటి 49.73 కోట్లుగా ఉంది.

డిసెంబర్ 20న మొదలైంది. కంపెనీ ఐపిఒ డిసెంబర్ 24 వరకు తెరిచిఉంటుంది. ఇంకా కంపెనీ ప్రైస్ బ్యాండ్‌ని కూడా ప్రకటించింది.





కరారోఇండియా ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.668 నుండి రూ.704గా నిర్ణయించింది. కంపెనీ ఒక లాట్ 21 షేర్లను చేసింది. దీని కారణంగా ఏదైనా రిటైల్ పెట్టుబడి

# హోండా కార్ల ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హోండా ఇండియా కార్లధరల్ని పెంచడం శుక్రవారం ప్రకటించింది. కొత్త ఏడాది నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయని. అన్ని మోడళ్లపై 2 శాతం పెంపు కనిపిస్తుందని. ఉత్పత్తివ్యయం పెరిగిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో ఉంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో వాహన ధరల పెంపు తప్పలేదు, కొంత వ్యయభారాన్ని బదిలీ చేయడానికి నిర్ణయించినట్లు హోండా కార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహ్‌లో ఉంది. దేశీయంగా హోండా అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి మోడల్‌లను విక్రయిస్తోంది. వచ్చేయేడాది నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే అనేక సంస్థలు ప్రకటించాయి, మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, ఎంజీ మోటార్, టాటా మోటార్స్‌తో సహా పలు సంస్థలు 2025 జనవరినుంచి ధరల పెంపునకు గురవుతున్నాయి. తాజాగా హోండా కూడా ఈజాబితాలో చేరింది.





# మారుతి సుజుకి ఫస్ట్ 'ఇవి' ఎస్‌యువి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ ఎలక్ట్రిక్ వాహనానికి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ రంగంలో ఎంట్రీ ఇవ్వని ఈ సంస్థ తన పాపులర్ ఎస్యూవీలో ఎలక్ట్రిక్ వెర్షన్‌ను తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఈవెంట్‌లో కొత్త ఇవి మోడల్‌ను ప్రదర్శిస్తుంది. ఈ మేరకు ఫస్ట్ ఇవికి సంబంధించిన లుక్‌ను టీజ్ చేసింది. మారుతీ సుజుకీకి చెందిన విటారాకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంది. దీనితో ఈ మోడల్ ఎలక్ట్రిక్ వెర్షన్ తీసుకురావాలని కంపెనీ నిర్ణయించింది. ఈ విటారా భారత్‌తో పాటు గ్లోబల్ లాంచ్ చేయనున్నారు. వీటి తయారీ భారత్‌లోనే జరగనుంది. దశాబ్దాల ఆటోమోటివ్ నైపుణ్యం, అధునాతన ఎలక్ట్రిక్ టెక్నాలజీతో ఎలక్ట్రిక్ కారును ఉత్పత్తి చేసిన కంపెనీ మార్కెటింగ్ అండ్ సేల్స్ ఈఓ పార్థో బెనర్జీ అందించబడింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 జనవరి 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో మారుతీ కొత్త కారును ఆవిష్కరించారు. ఈవీలను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా మెరుగైన కస్టమర్ సేవలను అందించడమే తమ లక్ష ్యమని రివీల్ సందర్భంగా జెనర్జీ అన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఛార్జింగ్ స్టేషన్ల సమస్య గురించి ప్రస్తావించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు వినియోగించుకోవ దానికి ఛార్జింగ్ సదుపాయం అందుబాటులో లేకపోవడం అడ్డంకిగా మారుతో ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇంట్లోనే ఛార్జింగ్ సదుపాయం కల్పించాల నుకుంటున్నట్లు ఆయన





తెలిపారు. దీంతోపాటు మారుతీసుజుకీ డీలర్‌షిప్ లు, సర్వీస్ టెడ్ పాయింట్ల వద్ద ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కల్పిస్తాం.

# దేశమంతటా ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలో ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లను ఏర్పాటు చేసేందుకు డీహెచ్‌ఎల్, లెక్స్‌షిప్ సహా కొత్తగా అయిదు సంస్థలకు దరఖాస్తు చేసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయిదింటిలో మూడు దరఖాస్తులను షార్‌లిస్ట్ చేసినట్లు, వీటిపై త్వరలో నిర్ణయం తీసుకునే అవ కాశం ఉందని పేర్కొ న్నారు. రెండు హబ్‌లు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో రాగలవని, వచ్చే యేడాది ఫిబ్రవరిలో కార్యకలా పాలు ప్రారంభం కాగలవని వివరించారు. కస్టమ్స్, సెక్యూరిటీ క్లియరెన్స్ మొదలైనవి వేగవంతం చేయడానికి ఇందులో సౌకర్యాలు ఉంటాయి. అలాగే నాణ్యం, సర్టిఫైయింగ్ ఏజన్సీలు కూడా ఉంటాయి. హబ్లను నెలకొల్పిన సంస్థల స్పందనను బట్టి దేశవ్యాప్తం గా ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేయడంపై సవివరంగా మార్గ దర్శకాలను రూపొందించినట్లు అధికారి పేర్కొన్నా రు. లాజిస్టిక్ అగ్రిగేటర్ సంస్థ షిప్రామార్కెట్, ఎయిర్‌కర్‌లో హ్యాండ్లింగ్ కంపెనీ కార్గో సర్వీస్ సెంటర్లను (సీఎస్సీ) ఇప్పటికి పైలట్ ప్రాతిపదికన ప్రభుత్వం ఎంపిక చేసింది. 2030 నాటికి ఈ కామర్స్ ఎగుమతులు 100 బిలియన్ డాలర్లకు చేరాయి, రాబోయే రోజుల్లో 200250 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 800 బిలియన్ డాలర్లుగా ఉన్న అంతర్జా తీయ ఇ-కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్లకు చేరిన నివేదికలు చెబుతున్నాయి. ఇ-కామర్స్ ఎగుమతుల్లో అగ్రగామిగాఉన్న చైనాలో ఎక్స్‌పోర్ట్ హబ్ ఉన్నాయి.

# 23% ప్రీమియంతో జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 20:** ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ షేర్లు శుక్రవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎన్ఎస్ఈలో రూ.510 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. ఇష్యూ ధరతో తాజా 22 శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. ఇక బీఎస్ఈలో 21.06 శాతం లాభంతో రూ.504,85 వద్ద షేర్ల లిస్ట్ అయ్యాయి. ప్రముఖ డైమెండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇని ఆగస్టు రూ.4,225 కోట్లు సమీకరణే లక్ష ్యంగా పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణిని రూ.397417గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందన సొంతం చేసు కుంది. చివరిరోజున 34 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఈ ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.1475 కోట్ల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సెల్ రూపంలో 6.50 కోట్ల షేర్లను జారీ చేయాలని నిర్ణయించు కుంది. మెరుగైన లిస్టింగ్ నమోదు కావడంతో కంపెనీ మార్కెట్ విలువ 22, 040.14 కోట్ల రూపాయలకు చేరింది.



MindLeaders India
PEOPLE · PERFORMANCE · PROGRESS

**Recruitment of Vocational Trainers (Contractual basis)**

Mind Leaders Learning India Private Limited, an NSDC empaneled Training Partner invites application from Domicile of Andhra Pradesh for Vocational Trainers (VTs) for the Electronics trade/sector & Healthcare trade/sector under NSQF Program in 44 Govt. Secondary & Higher Secondary Schools of following districts of Andhra Pradesh & Vocational Coordinator in Andhra Pradesh.

**Required Qualifications for Both Posts: http://surl.li/smkomr**

**Vocational Trainer:**

Electronics- Vacancies (40), Districts- Bapatla (10), East Godavari (8) Eluru (5), Tirupati (8), & West Godavari (9)

Healthcare- Vacancies (4), Districts- East Godavari (1), Eluru (1), Manyam (1), Visakhapatnam (1)

How to Apply for the Post of Vocational Trainer: Eligible candidates must fill the details by scanning the QR Code. Age Limit: Upper age Limit of 37 Years, (as of 3rd December 2024) Examination Date:31/12/2024, Hall Tickets Issue Dates: 25/12/2024 To 27/12/2024 Examination Method: Computer- Based Test (CBT), Syllabus-Trade / Sector related. Age Limit: Upper age Limit of 37 Years, as of 3rd December 2024)

**Vacancies for the Post of Vocational Coordinator in Andhra Pradesh**

How to Apply for the Post of Vocational Coordinator: Eligible Candidates must fill the details by scanning the QR Code Vocational coordinator: Age Limit: Upper age Limit of 37 Years (as of 3rd December 2024), Examination Date-To be intimated to the candidates, Examination Method: Management-related psychometric assessment, communication skills, and drafting skills. Last Date to submit applications 24/12/2024 till 5.00 PM. Only shortlisted candidates will be called for the written test. For any Query email on :hr2@mindleadersindia.com, Website-www.mindleadersindia.com

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14